WWW.SAKSHYAM.COM

సత్యం, సమర్థత, విశ్వసనీయత

# సాక్ష్యం

తెలుగు దినపత్రిక

Telangana

హైదరాబాద్
శుక్రవారం 11 జూలై 2025
Published from Hyderabad, Karim nagar & Nalgonda, Vijayawada.

సంపుటి: 16 | సంచిక: 193
పేజీలు: 08 | వెల: రూ.2:00



## ఢిల్లీకి చేరిన కర్నాటకం

### తానే ఐదేళ్లు సిఎంగా ఉంటానని సిద్దూ ప్రకటన

న్యూఢిల్లీ,జూలై10(సాక్ష్యం): కర్నాటకం ఢిల్లీకి చేరింది. ఢిల్లీలో సిఎం మార్పుపై ఊహాగానాలు చెలరేగాయి. ఈ క్రమంలో సీఎంగా ఐదేళ్ల పాటు- తానే కొనసాగుతానని ముఖ్యమంత్రి సిద్ధరామయ్య తేల్చి చెప్పారు. కర్నాటకలో నాయకత్వ మార్పుపై వస్తున్న ఊహాగాహానాలను కొట్టిపారేశారు.

మిగతా 2 లో..



## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో సత్తా చాటుదాం

### పార్టీ మైనార్టీ సెల్ సమావేశంలో హరీష్‌రావు

హైదరాబాద్,జూలై10(సాక్ష్యం): హైదరాబాద్ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో సత్తా చాటుదామని బీఆర్ఎస్ శ్రేణులకు ఎమ్మెల్యే హరీశ్‌రావు పిలుపునిచ్చారు. మాజీ మంత్రులు మహమూద్ అలీ, తలసాని శ్రీనివాస్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ హైదరాబాద్ మైనార్టీ

మిగతా 2 లో..




కేబినెట్‌లో పలు ముఖ్యమైన అంశాలకు సంబంధించి చర్చ జరిగిందని పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి వెల్లడించారు. ఇప్పటికి 19 కేబినెట్ సమావేశాలు నిర్వహించామన్నారు. ఇప్పటివరకు 321 అంశాలను కేబినెట్ ఆమోదించింది. గత కేబినెట్‌లో తీసుకున్న నిర్ణయాలపై ప్రతి 3 నెలలకు ఒకసారి రివ్యూ చేస్తామని పొంగులేటి తెలిపారు. గత కేబినెట్‌లో తీసుకున్న నిర్ణయాలపై ప్రతి 3 నెలలకు ఒకసారి రివ్యూ చేస్తామని చెప్పారు. రాష్ట్రంలో కులగణనను విజయవంతంగా పూర్తి చేశాం. దేశానికే ఆదర్శంగా కులగణనను పూర్తి చేశామని పొంగులేటి వివరించారు. మీడియా సమావేశంలో ఆయనతో పాటు మంత్రులు జూపల్లి కృష్ణారావు, పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరిలు పాల్గొన్నారు.

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు

### ఆర్డినెన్స్ జారీకి మంత్రివర్గం ఆమోదం

- స్థానిక సంస్థల్లో 42 శాతం అమలు
- రిజర్వేషన్లు అమలు చేశాకే స్థానికం
- అమిటీ, సెంటినరీకి యూనివర్సిటీ హెూదా
- 17 వేల ఉద్యోగాలకు జాబ్ క్యాలెండర్
- మార్చి లోపు మరో లక్ష ఉద్యోగాల భర్తీ
- రాష్ట్రంలో గోశాలలకు నూతన పాలసీ
- చేప పిల్లల పెంపకానికి 120 కోట్లు
- తెలంగాణ కేబినెట్ కీలకనిర్ణయం
- వివరాలు వెల్లడించిన మంత్రులు
- మళ్లీ జులై 25న కేబినెట్ సమావేశం



హైదరాబాద్,జూలై10(సాక్ష్యం): తెలంగాణలో బీసీ రిజర్వేషన్ల అమలుకు ఆర్డినెన్స్ ఇచ్చేందుకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది. వీటి ఆధారంగానే స్థానిక ఎన్నికలు నిర్వహించాలని నిర్ణయించారు. కేబినేట్ విశేషాలలను మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి మీడియాకు వివరించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేశాకే స్థానిక ఎన్నికలకు వెళ్తామన్నారు. రిజర్వేషన్ల అమలుకు 2018లో తెచ్చిన చట్టాన్ని సవరించాలని నిర్ణయించినట్లు తెలిపారు. క్యాబినెట్ భేటీ ముగిసిన అనంతరం సహచర మంత్రులు పొన్నం ప్రభాకర్, జూపల్లి కృష్ణారావు,వాకిటి శ్రీహరితో కలిసి పొంగులేటి మీడియాతో మాట్లాడారు.బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇస్తామని మాట ఇచ్చామని.. ఈ బిల్లును అసెంబ్లీలో ఆమోదించి కేంద్రానికి పంపామన్నారు. ఈ బిల్లుకు అనేక కొర్రీలు పెట్టారని గుర్తు చేశారు. ఈ నేపథ్యంలో లీగల్ సమస్యలు రాకుండా అడ్వకేట్ జనరల్‌తో మాట్లాడామన్నారు. 42 శాతం రిజర్వేషన్లతో ఎన్నికలకు వెళ్లాలని కేబినెట్ నిర్ణయం తీసుకుందని తెలిపారు. డెడికేషన్ కమిషన్ ద్వారా రిజర్వేషన్ ప్రాసెస్ పూర్తి చేస్తుందని వివరించారు. 2018లో ఉన్న చట్టాన్ని ఆర్డినెన్సు ద్వారా సవరించాలని కూడా కేబినెట్ నిర్ణయం తీసుకుందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కొలువు తీరినప్పటి నుంచి మొత్తం 19 కేబినెట్ సమావేశాలు జరిగాయని గుర్తు చేశారు. నేటి వరకు 23 శాఖలకు

మిగతా 2 లో..

## రైల్వేలపై కేంద్రం కీలక నిర్ణయం

- 2027నాటికి దేశంలో బుల్లెట్ రైలు ప్రారంభం
- వచ్చే ఐదేళ్లలో పట్టాలకెక్కనున్న వెయ్యి కొత్త రైళ్ళు
- కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ వెల్లడి

రైల్వేలపై కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. వచ్చే ఐదేళ్లలో కొత్తగా వెయ్యి రైళ్లను పట్టాలు ఎక్కించాలని భారతీయ రైల్వే నిర్ణయించింది. ఈ మేరకు కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ గురువారం న్యూఢిల్లీలో వెల్లడించారు. రానున్న ఐదేళ్లలో ఈ కొత్త రైల్వే సర్వీసులు ప్రారంభిస్తామని అన్నారు. 2027 నాటికి దేశంలో బుల్లెట్ రైలు ప్రారంభించడమే భారతీయ రైల్వే లక్ష్యంగా పెట్టుకుందని వివరించారు. రైల్వే ఎగుమతులు ద్వారా ప్రపంచంలోనే భారత్ కీలక పాత్ర పోషించనుందని విశ్వాసం వ్యక్తం చేశారు.



న్యూఢిల్లీ,జూలై10(సాక్ష్యం): రైల్వే ద్వారా సరుకు రవాణాలో ఇది దేశానికే వెన్నుముకగా నిలవనుందన్నారు. గత 11 ఏళ్లలో దేశవ్యాప్తంగా 35 వేల కిలోమీటర్ల మేర కొత్త రైల్వే ట్రాక్‌ను నిర్మించామని వివరించారు. ఇది జర్మనీ దేశంలోని మొత్తం రైల్వే ట్రాక్‌తో సమానమని సోదాహరణగా చెప్పారు. ఒక్క ఏడాదిలోనే 5,300 కిలోమీటర్ల మేర ట్రాక్‌ను భారతీయ రైల్వే నిర్మించిందని చెప్పారు. ఏడాదిలో 30 వేల వ్యాగిన్లు, 15వందల లోకోమోటివ్ లను భారతీయ రైల్వే తయారు చేస్తుందని పేర్కొన్నారు. ఇది ఉత్తర అమెరికా, యూరప్ తయారు చేస్తున్న

మిగతా 3 లో..

## గురుగ్రామ్‌లో కుంభవృష్టి

- రహదారులు జలమయం..
- ఇంటికే పరిమితమైన జనం

న్యూఢిల్లీ,జూలై10(సాక్ష్యం): భారీ వర్షాలతో గురుగ్రామ్ జలమయం అయింది. పలు ప్రాంతాలలో మోకాలి లోతు నీళ్లు నిలిచాయి. దీనితో వేలాది మంది ఇళ్లకు పరిమితం కావల్సి వచ్చింది.

మిగతా 2 లో..



## ఢిల్లీ సహా ఉత్తరాదిలో స్వల్ప భూ ప్రకంపనలు

- హర్యానాలోని జజ్జర్ కేంద్రంగా భూకంపం
- రిక్టర్ స్కేలుపై తీవ్రత 4.4గా ఉన్నట్లు గుర్తింపు

న్యూఢిల్లీ,జూలై10(సాక్ష్యం): దేశ రాజధాని ఢిల్లీతో పాటు ఉత్తరాదిలో పలు ప్రాంతాల్లో స్వల్ప భూకంపం వచ్చింది. గురువారం ఉదయం 9.04 గంటలకు ఢిల్లీ-ఎన్‌సీఆర్‌తోపాటు దాని సరిహద్దుల్లో ఉన్న రాష్ట్రాల్లో భూమి కంపించింది. దీని తీవ్రత 4.4 గా ఉన్నదని నేషనల్ సెంటర్ ఫర్ సీస్మోలజీ వెల్లడించింది.

మిగతా 2 లో..

## సిట్ విచారణకు సహకరించని ప్రభాకర్ రావు

### సుప్రీంలో పిటిషన్ వేయనున్న సిట్ అధికారులు



హైదరాబాద్,జూలై10(సాక్ష్యం): ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసుకు సంబంధించి సిట్ అధికారులు ఢిల్లీకి వెళ్లారు. వెస్ట్ జోన్ డీసీపీ విజయ్ కుమార్, సిట్ అధికారి ఏసీపీ వెంకటగిరి ఢిల్లీకి చేరుకున్నారు. ఇప్పటివరకూ ఫోన్ ట్యాపింగ్ కేసులో ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావును సిట్ అధికారులు ఐదుసార్లు విచారించారు. ఐదుసార్లు సుమారు నలభై గంటలపాటు ప్రభాకర్‌రావును సిట్ విచారించింది. అయితే విచారణలో సమాధానాలు చెప్పకుండా ఎస్ఐబీ మాజీ చీఫ్ అధికారుల సహనాన్ని పరీక్షించారు. ఈ క్రమంలో ప్రభాకర్ రావు విచారణకు సహకరించకపోవడంతో అధికారులు

మిగతా 3 లో..

## హెచ్‌సీఏలో రెండేళ్లలో 170 కోట్ల గోల్‌మాల్

- సిఐడి విచారణలో వెలుగుచూసిన అవినీతి
- జగన్మోహన్ రావు, తదితరులకు రిమాండ్
- చర్లపల్లి జైలకు తరలించిన పోలీసులు




హైదరాబాద్,జూలై10(సాక్ష్యం): హెచ్‌సీఏలో రెండేళ్లలో 170 కోట్ల రూపాయలు గోల్‌మాల్ జరిగినట్లు సీఐడీ గుర్తించింది. ప్లేయర్స్ ఎంపికలో అవినీతి చేసినట్లు సీఐడీ విచారణలో వెల్లడైంది. హెచ్‌సీఏ సభ్యులు ప్లేయర్స్ తల్లిదండ్రులు నుంచి భారీ మొత్తంలో డబ్బులు వసూలు చేశారు. హెచ్‌సీఏలో చెక్ పవర్‌ను దుర్వినియోగం చేసినట్లు- తేలింది. బీసీసీఐ ద్వారా వచ్చిన నిధుల్లో గోల్‌మాల్ జరిగిందని సీఐడీ పేర్కొంది.హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ హెచ్‌సీఏ అధ్యక్షుడు జగన్‌మోహన్‌రావును తెలంగాణ సీఐడీ పోలీసులు బుధవారం అరెస్ట్ చేసిన విషయం

మిగతా 2 లో..

## అసెంబ్లీ సమావేశాల్లో మీడియాదే కీలకపాత్ర

- ఉభయ సభలు సజావుగా సాగడానికి సహకరించాలి
- మీడియా సలహా కమిటీ తొలి భేటీలో స్పీకర్

హైదరాబాద్,జూలై10(సాక్ష్యం): తెలంగాణ ఉభయ సభలు సజావుగా జరగడానికి అందరూ సహకరించాలని, ముఖ్యంగా మీడియా ప్రతినిధులు ఇందులో కీలక పాత్ర పోషించాలని అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. తెలంగాణ లేజిస్లేటివ్ మీడియా అడ్వైజరీ నూతన కమిటీ-మొదటి సమావేశం గురువారం శాసనసభ భవనంలోని కమిటీ హాల్ లో జరిగింది.

మిగతా 2 లో..



# సంపాదకీయం

## జనాభా నియంత్రణ తక్షణావశ్యకత !

ప్రతి ఏటా జూలై 11వ తేదీన 'ప్రపంచ జనాభా దినోత్సవాన్ని' నిర్వహిస్తున్నారు. ప్రపంచ జనాభా ఇప్పటికే 800 కోట్లు దాటింది. భారతదేశ జనాభా అధికారికంగా 140కోట్లకు చేరుకుంది. ఇందులో పెరుగుదలే తప్ప తక్కు ఉండదని చెప్పొచ్చు. జనాభా పెరుగుదలతో పాటు కనీస వసతులు, వనరులు లేకపోవడంతో భారతదేశం ఇంకా పేదరికంలోనే మగ్గుతోంది. ఇకపోతే ప్రపంచవ్యాప్తంగా జనాభా పెరుగుదలకు, తరుగు దలకు సంబంధించిన విషయాల గురించి ప్రజలలో చైతన్యం తెచ్చేందుకుగాను ఐక్యరాజ్యసమితి 1989వ సంవత్సరంలో ప్రపంచ జనాభా దినోత్సవాన్ని ప్రారంభించింది. జనాభా నియంత్రణ అన్నది ఎవరికి వారు నిర్దేశించుకోవాల్సిన అవసరం ఉంది. ఆయా దేశాలు తమ దేశాల వనరుల ఆధారంగా నియంత్రణ చర్యలు పాటించాలి.నియంత్రణ లేకపోవడంతో ప్రపంచ జనాభా విపరీతంగా పెరిగి పోతున్నది. పెరిగిన జనాభా వలన పలు ప్రపంచ దేశాలు తీవ్రమైన సమస్యలు ఎదుర్కొంటున్నాయి. ప్రజలకు కనీస మౌలిక సదుపా యాలు కల్పించ లేక సతమతమ వుతున్నాయి. విద్య,వైద్యం,ఆరోగ్యం, త్రాగునీరు, పారిశు ధ్యం వంటి అనేక అంశాల్లో ప్రభుత్వాలు ప్రజలకు న్యాయం చేయలేక పోతున్నాయి. పెరుగుతున్న జనాభా కారణంగా కనీస వసతుల కల్పన ఏ ప్రభుత్వాని కైనా తలకుమించిన భారంగా మారుతోంది. గృహకల్పన, అక్షరాస్యత, నిరుద్యోగం, పౌష్టికాహారం, ఉద్యోగ కల్పన వంటి అంశాలు విషమ సమస్యలుగా మారాయి. ప్రకృతి వైపరీత్యాలతో అనేక దేశాలు సతమతమవు తున్నాయి. చాలా దేశాల్లో ఈనాటికీ కనీస విద్య గగకుసుమంలా మారింది. ఆహార సమస్యతో అనేక దేశాలు అలమటిస్తున్నాయి. మనదేశంలో త్వరలోనే జగనగణన జరుగనుంది. ఈ క్రమంలో ఈ వానాకాల పార్లమెంట్ సమావేశంలో మన ప్రతినిధులు దీనిపై చర్చించాలి. ఇప్పటికే 140 కోట్లకు జనాభా చేరుకున్న క్రమంలో జనాభా నియంత్రణపై దృష్టి సారించాలి. లేకుంటే భారతదేశ వనరులు బతకడానికి సరిపోవు. జనభా నియంత్రణపై ప్రభుత్వం కఠిన నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంది. చైనాలాగా జనాభా నియంత్రించకపోతే రానున్నరోజుల్లో బతకడం దుర్లభంగా మారనుంది. చాలా దేశాలు దీన్ని పట్టించుకోక పోవడం వల్ల అనేకానేక సమస్యలు ఎదుర్కొంటున్నాయి. జన విస్ఫోటనంతో ఎన్ని రకాల విపరీత పరిణామాలు జరగాలో అన్నీ జరుగుతన్నాయి. పర్యావరణ విపరీత పరిస్థితుల కారణంగా అధిక వర్షాలు లేదా, అస్సలు వర్షాలు పడక పోవడం, వనరులన్నీ తగ్గిపోవడం వంటి విపరీత పరిణామాలు చూస్తున్నాం. ఆహారధాన్యాల కొరత ఏర్పడనుంది. ప్రకృతి విధ్వంసం జరిగింది. ఆరోగ్యాలు దెబ్బతింటున్నాయి. ఇలా ఎన్నో విపరీత పరిణామాలు చూస్తున్నాం. అవన్నీ అనుభవంలోకి స్తున్నాయి. ఎన్ని దుష్ప్రభావాలు కలగాలో కలుగుతున్నాయి. ఉన్న వనరుల విధ్వంసం జరిగింది. జనాలకు సరిపడా ఆహారధాన్యాలు అందడం లేదు. పంటలు తక్కువ....తినేవారు ఎక్కువయ్యారు. నిరుద్యోగం తాండవిస్తోంది. నానాటికి ప్రపంచంలో జనాభా పెరుగుతోంది. నానాటికి పెరుగుతున్న జనాభా..తద్వారా తలెత్తే దుష్పరి ణామాలను ప్రజలకు వివరించేందుకు, వారికి ఆయా సమస్యలపై అవగాహన కలిగించేందుకు పూనుకోవాలి. పల్లెలు, పట్టణాలు, నగరాలు జనంతో కిటకిటలాడుతున్నాయి. హోటళ్ళు, సినిమా హాళ్ళు, షాపింగ్ మాల్స్, కూరగాయల మార్కెట్లు, హాస్పటల్స్.. ఇలా ఒకటేమిటి బ్యాంకుల నుండి బట్టల దుకాణాల వరకు ఎక్కడ చూసినా జనం. ఇసుక వేస్తే రాలనంత మంది జనంతో ప్రతీ ప్రాంతం కిటకిట లాడుతున్నది. దీంతో నివాస స్థలాలు కూడా భారంగా మారయి. ఇల్లు అందరికీ హక్కు అన్నది పోయి అదో కలగా మిగిలింది. అగ్ర రాజ్యాలు సైతం ఆర్థికంగా అనేక సమస్యలు ఎదుర్కొంటున్నాయి... అన్నింటికి మించి ఆరోగ్య రంగంలో ముఖ్యంగా ప్రాథమిక ఆరోగ్య సంరక్షణ విషయంలో ప్రపంచంలోని అనేక దేశాలు వెనుకబడి ఉన్నాము. ప్రపంచ ఆరోగ్య సంస్థ నిర్దేశించిన సహస్రాబ్ది లక్ష్యాలను కూడా చేరుకోలేదు. అందరికీ ఆరోగ్యం అన్న లక్ష్యానికి ఇంకా దూరంగా వుండడానికి అధిక జనాభాయే కారణం. అయితే కొన్ని అంశాలలో అంతర్జాతీయ స్థాయి వైద్యం అందిస్తున్నామని చెప్పుకుంటున్నా...నేటికీ సామాన్యులకు అది కలగానే మిగిలింది. ఫార్మా, వ్యాక్సిన్ల రంగాల్లో ముందంజ వేస్తున్నా..జనాభాకు సరిపడా అందించలేని దుస్థితిలో ప్రపంచం ఉంది. మొత్తం మీద అధికా జనాభా ప్రధానంగా ఆరోగ్యరంగం అసమానతలకు కారణంగా మారింది. ఆధునిక జీవన శైలి, వివిధ రకాల ఆహారపు అలవాట్లతో మూడు ప్రధాన సమస్యలు మానవాళిని వెంటాడుతున్నాయి. ప్రస్తుతం రక్తపోటు, షుగర్ అనేవి చాలా సాధారణంగా మారిపోయాయి. కేవలం నగరాలు, పట్టణాలు కాకుండా పల్లెల్లోనూ ఈ సమస్యలు వెంటాడుతున్నాయి. కేవలం పని ఒత్తిడి కారణంగా ఈ జబ్బులు వస్తున్నాయన్నది సుస్పష్టం. సరైన ఆహారం తీసుకోకపోవడం, చిన్నారులు ఎక్కువగా ఎలక్ట్రానిక్ పరికరాలకు అలవాటు పడడం కారణాలుగా ఉన్నాయి. భారతదేశంలో ఊబకాయం కేసులు వేగంగా పెరుగుతున్నాయి. దీని కారణంగా ప్రజలు తీవ్రమైన వ్యాధుల బారిన పడుతున్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ కూడా ఊబకాయం అనేది చిన్న సమస్య కాదని, ఇది ఒక వ్యాధిగా వృద్ధి చెందుతుందని చెప్పింది. స్థూలకాయం అంటే శరీరంలో కొవ్వు ఎక్కువగా ఉండట మని నిర్వచించారు. ఆకలిని అధిగమించేందుకు అడ్డమైన గడ్డి తినడం వల్ల కూడా ఆరోగ్య సమస్యలు వస్తున్నాయి. ఇలాంటి వారికి సకాలంలో వైద్యం అందించాలన్నా ఖరీదుగా మారింది. ప్రపంచంలో జనాభా పెరుగుదలను కట్టడి చేయాలన్న ఆలోచనలో ప్రభుత్వాలు లేకపోవడం ఈ దారుణానికి కారణంగా చూడాలి. ముఖ్యంగా భారత్, పాకిస్థాన్, బంగ్లాదేశ్ లాంటి దేశాలు జనాభా నియంత్రణపై దృష్టి పెట్టడం లేదు. దీంతో పెరుగుతున్న జనాభాతో వనరులపై తీవ్ర ప్రభావం పడుతోంది. ఇది సకాలంలో చర్చించాల్సిన అతిపెద్ద సమస్యగా చూడాలి. జనాభా పెరుగుతున్న కొద్దీ సమస్యలు కూడా వాటంతట అవే పెరుగుతాయని గుర్తించాలి. ప్రతి కుటుంబం తమకు తాముగా జనాభా నియంత్రణకు కట్టుబడాలి. ప్రభుత్వాలు జనాభా నియంత్రణకు కఠిన చట్టాలు అమలు చేయాలి. లేకుంటే మరో పదేళ్లలో ఈ సమస్యను పరిష్కరిచలేని దశకు చేరుకోగలం.

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు

మొదటిపేజీ తరువాయి..

సంబంధించి 327అంశాలపై ఈ కేబినెట్లలలో చర్చ జరిగిందని వివరించారు. 321 అంశాలను కేబినెట్ ఆమోదించింద న్నారు. కేబినెట్ ఆమోదించిన అన్ని అంశాల అమలుపై ఈ రోజు సమావేశంలో చర్చించామని తెలిపారు. కేబినెట్ ఆమోదించిన 96 శాతం అంశాలు అమలులోకి బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని కేబినెట్ నిర్ణయించిందని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. ఈ అంశంలో న్యాయ సమస్యలపై చర్చించేందుకు రాష్ట్ర అడ్వకేట్ జనరల్‌ను ఈ కేబినెట్ సమావేశానికి ఆహ్వానించామన్నారు. ఆయనతో ఈ అంశంపై ఇచ్చామని అన్నారు. మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ.. గోశాల పాలసీపై చర్చ చేశామని చెప్పారు. ఎంకేపల్లి, యాదగిరిగుట్ట, వేములవాడలలో అత్యాధునిక గోశాలలు నిర్మించాలని నిర్ణయించామన్నారు. 82 కోట్ల చేప పిల్లలను ఈసారి చెరువుల్లో పెంచడానికి రూ. 120 కోట్లు- విడుదల త్వరలో జారీ చేయాలని యోచిస్తోంది. ఇదే కారణంగా రాష్ట్ర అసెంబ్లీని ప్రోరోగ్ చేసినట్లు సమాచారం. అలాగే ప్రత్యేక అసెంబ్లీ సమావేశాన్ని నిర్వహించే దిశగా ప్రభుత్వం ఆలోచనలో ఉంది. ఇకపై హైకోర్టు ఆదేశాల ప్రకారం, సెప్టెంబర్ 30లోగా స్థానిక సంస్థల ఎన్నికలు పూర్తిచేయాల్సి ఉంది. ఈ నేపథ్యంలో



వచ్చాయని వివరించారు. మళ్లీ జులై 25న కేబినెట్ సమావేశం నిర్వహిస్తామని స్పష్టం చేశారు. ప్రతి మూడు నెలకొకసారి కేబినెట్ నిర్ణయాలపై చర్చిస్తామ న్నారు. ఇక అమిత్, సెయింట్ మేరీ విద్యా సంస్థలను యూనివర్సిటీలుగా గుర్తిస్తూ కేబినెట్ ఆమోదం తెలిపిందని చెప్పారు. రాష్ట్రంలో గోశాలలకు కొత్త పాలసీ తీసుకు వస్తున్నట్లు- వివరించారు. అసంపూర్తిగా ఉన్న ప్రాజెక్టుల భూ సేకరణ పూర్తి చేయాలని కూడా నిర్ణయించామన్నారు. కామారెడ్డి డిక్లరేషన్ మేరకు చర్చించామని వివరించారు. ఈ ఆర్థిక సంవత్సరం.. మార్చిలోపు మరో లక్ష ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్లు జారీ చేయ్యాలని నిర్ణయించామని చెప్పారు. దేశానికే ఆదర్శంగా రాష్ట్రంలో కులగణనను విజయవంతంగా పూర్తిచేశాం అని పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ 17వేలకు పైగా ఉద్యోగాలు ఇచ్చేందుకు జాబ్ క్యాలెండర్ సిద్ధంగా ఉందన్నారు. మార్చిలోపు లక్ష ఉద్యోగాలు ఇచ్చేందుకు మంత్రివర్గంలో నిర్ణయించామని తెలిపారు. ఇప్పటికే 60వేల ఉద్యోగాలు చేశామని తెలిపారు. ఇంకా ఈ సమావేశంలో అసెంబ్లీ ప్రత్యేక సమావేశాలు నిర్వహించాలని నిర్ణయించారు. గతంలో పదేళ్లపాటు- రిజర్వేషన్లు అమలయ్యేలా చేసిన చట్టానికి సవరణ చేయాలని కూడా ఈ కేబినెట్‌లో నిర్ణయించారు. ముఖ్యంగా పంచాయతీరాజ్ చట్టంలో సవరణలకు కేబినెట్ ఆమోదం తెలిపింది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను స్థానిక సంస్థల ఎన్నికల్లో అమలు చేసేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోంది. దీనికి సంబంధించిన ఆర్డినెన్స్‌ను కేబినెట్‌లో ఈ అంశంపై కూడా కీలక చర్చ జరిగినట్టు తెలుస్తోంది. వర్షాకాలం ప్రారంభమై ఉన్న నేపథ్యంలో, భారీ వర్షాలు, వరదల పరిస్థితులను ఎదుర్కొనడంలో అవసరమైన ముందస్తు చర్యలు, సహాయ చర్యల అమలుపై కూడా ఈ సమావేశంలో సమగ్రంగా చర్చించారు. గత కేబినెట్ సమావేశంలో తీసుకున్న నిర్ణయాల అమలుపై సమీక్షించడంతో పాటు-, ఇప్పటికే చేపట్టిన కార్యక్రమాల పురోగతిపై కూడా మంత్రివర్గం సమీక్షించింది.

# హెచ్‌సీఏలో రెండేళ్లలో 170 కోట్ల గోల్‌మాల్

మొదటిపేజీ తరువాయి..

తెలిసిందే. ఐపీఎల్ 2025 సమయంలో సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో టికెట్ల వివాదం నేపథ్యంలో చేపట్టిన దర్యాప్తులో ఆర్థిక అక్రమాలు వెలుగుచూడటంతో.. జగన్‌మోహన్‌ని సీఐడీ అదుపులోకి తీసుకుంది. జగన్‌మోహన్‌తోపాటు- హెచ్‌సీఏ కోశాధికారి శ్రీనివాస్ రావు, సీఈవో సునీల్, ప్రధాన కార్యదర్శి రాజేందర్ యాదవ్, ఆయన భార్య కవితలను సీఐడీ అరెస్ట్ చేసి విచారించింది. ఈ కేసులో సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఎస్ఆర్‌హెచ్ నుంచి కాంప్లిమెంట్రీ- పాస్‌లను సైతం బ్లాక్‌లో అమ్ముకొని నిందితులు సొమ్ము చేసుకున్నారు. క్రీడాకారుల కోసం ఉ పయోగించాల్సిన కాంప్లిమెంటరీ పాస్‌లలో పెద్ద ఎత్తున అవినీతి జరిగిందని తేలింది. ఎస్ఆర్‌హెచ్‌పై జగన్మోహన్ రావు వేధింపుల వ్యవహారంలో యాజమాన్యం స్టేట్‌మెంట్‌ను సీఐడీ రికార్డ్ చేసింది. ఐపీఎల్ 2025 టికెట్ల కోసం జగన్‌మోహన్ రావు బ్లాక్‌మెయిల్‌కు పాల్పడినట్లు- ఎస్ఆర్‌హెచ్ యాజమాన్యం తీవ్ర ఆరోపణలు చేసిన విషయం తెలిసిందే. ఎస్ఆర్‌హెచ్,హెచ్‌సీఏ మధ్య టికెట్ల వివాదం నెలకొనడంతో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం విచారణ జరిపి ప్రభుత్వానికి నివేదిక ఇచ్చింది. ఆ నివేదిక ఆధారంగా దర్యాప్తు చేయాలని సీఐడీని ప్రభుత్వం ఆదేశించింది. ఎస్ఆర్‌హెచ్, టీ-సీఏ ఇచ్చిన ఫిర్యాదుల ఆధారంగా సీఐడీ ఎఫ్ఐఆర్‌లు నమోదు చేసింది. ఆర్థిక అక్రమాలు, పత్రాల ఫోర్జరీ, బ్లాక్‌మెయిలింగ్, బెదిరింపులు, నిధుల మళ్లింపు విడుదల వంటి ప్రాథమిక ఆధారాలు సీఐడీ సేకరించింది. నివేదిక ఆధారంగా సీఐడీ కేసు నమోదు చేసి జగన్‌మోహన్ రావును అరెస్ట్ చేసింది. జగన్మోహన్‌రావుతో పాటు మరో నలుగురికి మల్కాజ్‌గిరి కోర్టు జ్యుడిషియల్ రిమాండ్ విధించింది. వారిని అరెస్టు చేసినట్లు సీఐడీ గురువారం ఉ దయం ప్రకటన విడుదల చేసిన సంగతి తెలిసిందే. జగన్మోహన్‌రావు, శ్రీనివాస్‌రావు, సునీల్, రాజేందర్ యాదవ్, కవితకు వైద్య పరీక్షల అనంతరం కోర్టులో హాజరుపరచగా న్యాయస్థానం రిమాండ్ విధించింది. శ్రీచక్ర క్రికెట్ క్లబ్ పేరుతో జగన్మోహన్‌రావు నకిలీ పత్రాలు సృష్టించినట్లు సీఐడీ ఆరోపిస్తోంది. గౌలిపురా క్రికెట్ క్లబ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి సి.కృష్ణయాదవ్ సంతకాన్ని శ్రీచక్ర క్లబ్ ప్రెసిడెంట్ కవిత ఫోర్జరీ చేసి ఆ పత్రాలను జగన్మోహన్‌కు అందించారు. ఆ పత్రాలను ఉపయోగించి జగన్మోహన్‌రావు హెచ్‌సీఏ అధ్యక్షుడైనట్లు సీఐడీ చెబుతోంది. అలాగే అవినీతి కూడా జరిగినట్లు తేల్చింది. ఈ క్రమంలో వీరికి కోర్టు రిమాండ్ విధించింది. నలుగురిని చర్లపల్లి జైలుకు తరలించగా, కవితను చంచల్‌గూడా మహిళా జైలుకు తరలించారు.

## అసెంబ్లీ సమావేశాల్లో మీడియాదే కీలకపాత్ర

మొదటిపేజీ తరువాయి..

ఈ సమావేశంలో శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్, శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, లేజిస్లేటివ్ సెక్రటరీ డా. వి. నరసింహా చార్యులు, కమిటీ చైర్మన్ ఐరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, కో చైర్మన్ పరిపూర్ణాచారి,కమిటీ సభ్యులు పాల్గొన్నారు. ముందుగా కమిటీ- చైర్మన్, కో చైర్మన్ కమిటీ సభ్యులకు స్పీకర్, చైర్మన్, మంత్రి, సెక్రటరీలు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా స్పీకర్ ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ... తెలంగాణ లేజిస్లేటివ్ మీడియా అడ్వైజరీ నూతన కమిటీ- చైర్మన్ ఐరెడ్డి శ్రీనివాస రెడ్డి , కో చైర్మన్ పరిపూర్ణాచారి మరియు సభ్యులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజాస్వామ్యంలో కీలకమైన శాసనసభ, మండలి గౌరవం, ప్రాధాన్యతలను కాపాడుతూ మీడియా సలహా మండలి ద్వారా మీ వంతుగా సేవలను అందించడం మంచి అవకాశం అని చెప్పారు. సీనియర్ జర్నలిస్టులుగా మీరు ఎంతో అనుభవం ఉన్నవారని, ఉభయ సభలు సజావుగా జరగడానికి తమ వంతు సహకారాన్ని ఎల్లప్పుడూ అందించాలని కోరారు. మనందరం కలిసి శాసనసభ, శాసనమండలి సమావేశాలు సజావుగా జరిగి, అర్థవంతమైన చర్చల జరిగే విదంగా చేయడం ద్వారా రాష్ట్ర ప్రజలకు మంచి జరగాలని అందరి ఉద్యేశం అని వ్యాఖ్యానించారు. శాసనసభ సమావేశాల సమయంలోనే కాదు, ఇతర సమయాలలో కూడా శాసనసభ కు సంబంధించిన వార్తలకు తగు ప్రాధాన్యత ఇవ్వాలని మీడియాకు విజ్ఞప్తి చేశారు. శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి మాట్లాడుతూ.. శాసనసభ ,శాసనమండలి సమావేశాలు సజావుగా నడవాలి అంటే మీడియా పాత్రనే కీలకమని తెలిపారు. నూతనంగా ఎన్నికైన కమిటీ- సభను హుందాగా నడవడానికి అన్ని విధాలుగా సహకారం అందించాలని, రానున్న రోజుల్లో శాసన సభ,శాసన మండలి ఒకే భవనంలోకి రాబోతున్నాయి కావున కొన్ని చేంజెస్ కూడా చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. మీడియా కమిటీ- సభ్యులకు ఎలాంటి సహాయం కావాలన్న అన్ని వేళలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ... శాసనసభ, శాసన మండలి వ్యవహారాలలో మీడియాకు బాధ్యతను కల్పించడానికి, మరింత పాత్రను పోషించడానికే మీడియా అడ్వైజరీ కమిటీని నియమించినట్లు తెలిపారు. ఉభయ సభల నిర్వాహణలో అందరి సహకారాన్ని కోరారు. సమావేశాల సందర్భంగా మీడియా ప్రతినిధులకు అవసరమైన సౌకర్యాలు, వసతులపై ప్రభుత్వం నుంచి అవసరమైన సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ముఖ్యంగా సమావేశాల సందర్భంగా జారీ చేసే పాస్ ల విషయంలో కమిటీ సలహాలు, సూచనలను పరిగణనలోకి తీసుకోవడం జరుగుతుందని, మంచి వాతావరణంలో సమావేశాలు జరిగే విధంగా అందరం కలిసి పనిచేయాలని విజ్ఞప్తి చేశారు.

## గురుగ్రామ్‌లో కుంభవృష్టి

మొదటిపేజీ తరువాయి..

గురువారం గురుగ్రామ్‌లో అధికారులు జాగ్రత్త చర్యలకు సూచనలు వెలువరించారు. కార్పొరేట్ ఆఫీసులు, ప్రైవేటు- సంస్థల ఉద్యోగులు ఇంటి నుంచే పనికి దిగారు. ఈ ఆకాశహర్మాల నగరంలో అనేక చోట్ల నీరు నిలిచిపోయింది. ట్రాఫిక్ ఆగింది. నగరపు దక్షిణ ప్రాంతపు



రహదారిపై బీరు సీసాలతో వెళుతున్న ట్రక్కు గుంతలు పడ్డ రోడ్డులో కూరుకుపోయింది. దీనితో బీరు బాటిల్స్‌ను రక్షించుకునేందుకు డ్రైవర్ ప్రయత్నించాల్సి వచ్చింది. ఘటనలో ఎవరూ గాయపడలేదు. ప్రాంతానికి చేరుకున్న క్రేన్ సాయంతో అతి కష్టం మీద ట్రక్కును పైకి లాగారు. పలు స్కూళ్లకు సెలవులు ప్రకటించారు. కొన్ని ప్రైవేటు- విద్యాసంస్థలు ఆన్‌లైన్ క్లాసులు నిర్వహించాయి. బుధవారం రాత్రి ఏడు గంటల ప్రాంతంలో వర్షం ఆరంభం అయింది. రాత్రింతా పడుతూనే ఉంది. 12 గంటల వ్యవధిలో నగరంలో 133 మిమిల వర్షపాతం రికార్డు అయిందని వాతావరణ శాఖ తెలిపింది. ఈ ప్రాంతానికి ఐఎండి ఆరంజ్ అలర్ట్ వెలువరించింది. ఇక్కడి జాతీయ రహదారులలో ఆరు ఏడు కిలోమీటర్ల మేర ట్రాఫిక్ జాం అయింది. మున్సిపల్ కార్పొరేషన్ సిబ్బంది సరిగ్గా పనిచేయడం లేదని, అందుకే పల్లపు ప్రాంతాలు జలమయం అయ్యాయని నగర ప్రజలు సామాజిక మాధ్యమాల ద్వారా ఆగ్రహం వ్యక్తం చేశారు. దుస్థితిని తెలిపే ఫోటోలను పెట్టారు. హర్యానాలోని ఇతర ప్రాంతాలు అంబాలా, హిసార్, కర్నాల్ , రొహతక్ , భివానీలలో కూడా భారీ వర్షాలు పడ్డాయని అధికారులు తెలిపారు.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో సత్తా చాటుదాం

మొదటిపేజీ తరువాయి..

విభాగం సమావేశాన్ని తెలంగాణ భవన్‌లో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ తమది సెక్యులర్ ప్రభుత్వమని చెప్పకొనే కాంగ్రెస్.. 20 నెలలు గడుస్తున్నా ఒక్క మైనార్టీనేతను మంత్రిగా చేయలేదన్నారు. హైడ్రా, మూసీ పేర్లతో రేవంత్ సర్కార్ ముస్లింల ఇళ్లను కూల్చి వారికి గూడులేకుండా చేసిందన్నారు. మైనార్టీల కోసం ఎన్నికల ప్పుడు హామీలు గుప్పించిన కాంగ్రెస్.. అధికారంలోకి వచ్చాక వాటి అమలును పట్టించుకోవడంలేదని విమర్శించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ కు బుద్ధిచెప్పాలని మహమూద్‌అలీ, తలసాని, ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ మైనార్టీలను కోరారు.

## ఢిల్లీకి చేరిన కర్నాటకం

మొదటిపేజీ తరువాయి..

ప్రస్తుతానికి కర్నాటక సీఎం కుర్చీ ఖాళీ లేదన్నారు. డీకే శివకుమార్‌ను ముఖ్యమంత్రిని చేయడం కోసం తనను కాంగ్రెస్ హైకమాండ్ రాజీనామా చేయమన్నట్లు- జరుగుతున్న ప్రచారం పూర్తిగా అవాస్తవమని చెప్పారు. నాయకత్వం రొటేషన్‌పై పార్టీ హైకమాండ్ టైంలైన్ లేదా సూచనలు ఏవీ చేయలేదని సిద్ధరామయ్య వెల్లడించారు. తాను రాహుల్‌గాంధీ అపాయింట్‌మెంట్ కోరారని, అయితే ఇప్పటివరకూ దానిపై ఎలాంటి కన్వర్జేషన్ లేదని ఆయన తెలిపారు.

## ఢిల్లీ సహా ఉత్తరాదిలో స్వల్ప భూ ప్రకంపనలు

మొదటిపేజీ తరువాయి..

భూకంప కేంద్రం హర్యానాలోని జజ్జర్‌లో ఉన్నదని తెలిపింది. భూమి అంతర్భాగంలో 10 కిలోమీటర్లలోతులో ప్రకంపనలు సంభవించాయని పేర్కొంది. భూకంపంతో భయందోళనలకు గురైన ప్రజలు రోడ్లపైకి పరుగులు తీశారు. ఢిల్లీ రాజధాని పరిధిలోని నోయిడా, గజియాబాద్‌తోపాటు- హార్యానా, రాజస్థాన్, ఉత్తరప్రదేశ్‌లో కూడా భూమి కంపించిందని అధికారులు వెల్లడించారు. ఇలా ఉత్తర భారత వాసులను భూకంపం వణికించింది. దేశ రాజధాని దిల్లీ, ఎన్‌సీఆర్ సహా పలు ప్రాంతాల్లో గురువారం ఉదయం భూప్రకంపనలు సంభవించాయి. కొన్ని సెకన్ల పాటు భూమి కంపించడంతో ప్రజలు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. హరియాణాలోని ఝజ్జర్‌కు ఈశాన్యాన 3 కిలోమీటర్ల దూరంలో 10 కిలోమీటర్ల లోతున భూకంప కేంద్రం ఉన్నట్లు- జాతీయ భూకంప కేంద్రం వెల్లడించింది. ఈ ప్రాంతం పశ్చిమ దిల్లీకి కేవలం 51 కిలోమీటర్ల దూరంలోనే ఉంటుంది. దీంతో దేశ రాజధానిలో ప్రకంపనలు భారీగానే చోటుచేసుకున్నాయి. రాజస్థాన్, ఉత్తర్‌ప్రదేశ్ సహా పలు రాష్ట్రాల్లోనూ భూమి కంపించింది. గతంతో పోలిస్తే ఈసారి ప్రకంపనల తీవ్రత కాస్త ఎక్కువగానే ఉన్నట్లు- తెలుస్తోంది. భూమి కంపించడంతో అనేక చోట్ల



ప్రజలు, కార్యాలయాల్లో పని చేసే ఉద్యోగులు బయటకు పరుగులు తీశారు. ఇప్పటివరకు ఎలాంటి ఆస్తి, ప్రాణ నష్టం సంభవించ లేదని అధికారులు తెలిపారు. మరోవైపు, దిల్లీలో బుధవారం నుంచి భారీ వర్షాలు కురుస్తున్నాయి. దీనికి తోడు ఇప్పుడు ప్రకంపనలు చోటు చేసుకోవడంతో స్థానికులు ఆందోళన చెందుతున్నారు. అటు ఎన్డీఆర్ఎఫ్ దీనిపై అడ్వైజరీ జారీ చేసింది. ప్రజలు ఆందోళనకు గురికావొద్దని, ఇలాంటి సమయాల్లో లిఫ్ట్‌కు బదులుగా మెట్లు దిగి కిందకు రావాలని సూచించింది.

## రైల్వేలపై కేంద్రం
# కీలక నిర్ణయం

మొదటిపేజీ తరువాయి..

రైల్వే వ్యాగిన్ల కంటే అధికమన్నారు. మరోవైపు భారతీయ రైల్వేల్లో పెట్టుబడులు రూ. 2 వేల కోట్ల నుంచి రూ. 2.25 లక్షల కోట్లకు ఏగబాకాయని చెప్పారు. అందులో రూ. 20 వేల కోట్లు.. పీపీపీ ద్వారా అదనంగా వచ్చాయని ఆయన వివరించారు. జపాన్ సహకారంతో బుల్లెట్ రైలు తయారు చేస్తున్నామన్నారు. ఇది 2026 నాటికి పూర్తవుతుందని భావిస్తున్నామని తెలిపారు. 2027లో దీనిని ప్రారంభిస్తామన్నారు. ఇక ఏదైనలో రైళ్ల పట్టాలు తప్పిన ఘటనలు 170 నుంచి 30కి తగ్గాయన్నారు. మొత్తంగా పరిశీలిస్తే.. రైలు ప్రమాదాలు 80 శాతం మేర తగ్గాయని వివరించారు. ట్రాకులు అప్ గ్రేడ్ చేయడం.. పాయింట్స్, సిగ్నలింగ్ వ్యవస్థలను ప్రతి రోజూ సమీక్షించడం ద్వారా ఈ ప్రమాదాలు నివారించడం సాధ్యమైందని కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ వివరించారు.



## సిట్ విచారణకు సహకరించని
# ప్రభాకర్ రావు

మొదటిపేజీ తరువాయి..

కీలక నిర్ణయం తీసుకున్నారు. సుప్రీంకోర్టులో ప్రభాకర్ రావుకు ఉన్న రిలీఫ్ రద్దు చేయాలంటూ పిటిషన్ దాఖలు చేయాలని సిట్ అధికారులు నిర్ణయించారు. ఇందులో భాగంగానే డీసీపీ విజయ్ కుమార్, ఏసీపీ వెంకటగిరి ఢిల్లీకి వెళ్లారు. గురువారం సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేయనున్నారు. పిటిషన్‌లో ప్రభాకర్ రావు మినహాయింపులు రద్దు చేయాలని కోరనున్నారు. ప్రభాకర్ రావును కస్టోడియల్ విచారణ చేస్తే కీలకమైన విషయాలు వెలుగు చూస్తాయని సిట్ అధికారులు భావిస్తున్నారు. మరోవైపు ప్రభాకర్ రావును ఆగస్టు ఐదు వరకు అరెస్టు చేయవద్దంటూ సుప్రీంకోర్టు ఇదివరకే ఆదేశాలు జారీ చేసింది. ఈ నేపథ్యంలో సిట్ అధికారులు ఢిల్లీకి వెళ్లి సుప్రీంకోర్టులో పిటిషన్ వేయాలని నిర్ణయం తీసుకున్నారు. అయితే, ఇప్పటివరకూ సిట్ అధికారులను ప్రభాకర్ రావు తప్పుదోవ పట్టించే విధంగానే సమాధానాలు చెబుతూ వచ్చారు. తనకేమీ సంబంధం లేదని, తన పైస్థాయి అధికారులు ఇచ్చిన ఆదేశాలనే అమలు చేశానని, వ్యక్తిగతంగా ఫోన్ ట్యాపింగ్ చేయమంటూ ఎవరికీ ఉత్తర్వులు ఇవ్వలేదంటూ చెప్పుకొచ్చారు. కానీ ఈ కేసులో అరెస్ట్ అయిన ఐదుగురు నిందితులు ఇచ్చిన స్టేట్‌మెంట్ ప్రకారం.. ప్రభాకర్ రావు ఆదేశాల మేరకే తాము ఇదంతా చేశామని చెప్పుకొచ్చారు. ఈ క్రమంలో ఆగస్టు 5 వరకు ప్రభాకర్ రావును అరెస్ట్ చేయొద్దంటూ సుప్రీంకోర్టు ఆదేశాలు ఇవ్వడంతో..సిట్ అధికారులకు ఆయన డిఫెన్సివ్ మోడ్‌లోనే సమాధానాలు చెబుతూ వస్తున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో సుప్రీం ఇచ్చిన మినహాయింపులను రద్దు చేస్తే ఎస్ఐబీ మాజీ చీఫ్‌ను కస్టోడియల్ విచారణకు తీసుకునే అవకాశం ఉంటు-ంది. ఈ మేరకు ప్రభాకర్ రావుకు ఇచ్చిన మినహాయింపులు రద్దు చేయాలని సుప్రీంకోర్టులో పిటిషన్ వేయాలని సిట్ అధికారులు నిర్ణయించారు.

## ఆపరేషన్ కగార్‌పై మాట్లాడితే అర్బన్ నక్సల్ అన్నారు

హైదరాబాద్,జూలై10(సాక్ష్యం): ఆపరేషన్ కగార్‌పై రౌండ్ టేబుల్ సమావేశంలో మాట్లాడిన వెంటనే తనపై అర్బన్ నక్సలైట్, దేశద్రోహి ముద్ర వేశారని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేశ్ కుమార్ గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం సీపీఐ మఖ్దూమ్ కార్యాలయ పునఃప్రారంభ కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా మహేశ్ గౌడ్ మాట్లాడుతూ, మఖ్దూమ్ తెలుగు నేలపై జన్మించిన గొప్ప కమ్యూనిస్టు నేత అని కొనియాడారు. సింగరేణి కార్మిక ఉద్యమంతో ఆయనకు ఆత్మీయ సంబంధం ఉందని తెలిపారు. 1974 ఫిబ్రవరి 17న జరిగిన ఈ కార్యాలయ పునాది కార్యక్రమానికి అప్పటి కాంగ్రెస్ మంత్రులు హాజరయ్యారని గుర్తు చేశారు. కాంగ్రెస్-కమ్యూనిస్టుల అనుబంధం విడదీయరానిదని స్పష్టంచేశారు. నేను ఎప్పటినుంచో కమ్యూనిస్టు భావజాలానికి మద్దతుగా ఉన్నాను. ఈ దేశంలో లౌకికవాదం, ప్రజాస్వామ్యం నిలదొక్కుకోవాలంటే లెఫ్ట్ శక్తులు బలపడాలి. అసెంబ్లీ ఎన్నికల్లో కూడా కాంగ్రెస్‌తో పాటు- కమ్యూనిస్టులతో కలిసి విజయాన్ని సాధించాం అని తెలిపారు. కేంద్ర ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శించిన ఆయన, ఆపరేషన్ కగార్ పేరుతో ఆదివాసీ భూసంపదను కార్పొరేట్ కంపెనీలకు దక్కించేందుకు ప్రయత్నం జరుగుతోందని ఆరోపించారు. మావోయిస్టులు చర్చలకు సిద్ధమని ప్రకటించినా, కేంద్రం మానవతా దృక్పథంతో కాకుండా మారణయత్నాలతో ముందుకు వెళుతోంది. ఇది బాధాకరం అని అన్నారు. ఇక ఎలక్షన్ కమిషన్ వ్యవహారాలపై కూడా ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు.

# పురోగతిలో అమెరికాతో వాణిజ్య చర్చలు

న్యూఢిల్లీ,జూలై10(సాక్ష్యం): అమెరికాతో వాణిజ్య చర్చలు నడుస్తున్నాయని వాణిజ్య శాఖ ప్రత్యేక కార్యదర్శి రాజేష్ అగర్వాల్ గురువారం తెలిపారు. భారతదేశం-అమెరికా ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందంలో అగర్వాల్ ముఖ్య సంధానకర్తగా ఉన్నారు. ఇప్పటికే పలుమార్లు అమెరికాతో వాణిజ్య చర్చలు జరిపారు. త్వరలోనే ఒక కొలిక్కి అవకాశం ఉన్నట్లు- కనిపిస్తోంది. వాస్తవానికి ట్రంప్ విధించిన డెడ్‌లైన్ గడువు జూలై 9తో ముగిసిపోయింది. అయితే కొన్ని దేశాలకు ఆగస్టు 1 వరకు గడువు పొడిగించారు. అయితే అమెరికా.. భారత్‌లో వ్యవసాయం, పాడి పరిశ్రమపై మినహాయింపులు కోరుతోంది. ఈ రెండు కూడా భారతదేశంలో చాలా సెంటిమెంట్. ఈ నేపథ్యంలోనే ఇరు దేశాల మధ్య వాణిజ్య చర్చలు సందిగ్ధంలో పడ్డాయి.తాజాగా ఇదే అంశంపై గురువారం రాజేష్ అగర్వాల్ స్పందించారు. ఎగుమతి లాజిస్టిక్స్‌పై జరిగిన కార్యక్రమంలో అగర్వాల్ వాణిజ్య ఒప్పందాలపై మాట్లాడారు. అమెరికా-భారత్ మధ్య వాణిజ్య ఒప్పందాన్ని ఖరారు చేయడానికి భారతదేశం ప్రయత్నిస్తోందని చెప్పారు. ఈ ఒప్పందం యొక్క మొదటి దశను సెప్టెంబర్-అక్టోబర్ నాటికి ముగించడానికి లక్ష్యంగా పెట్టు-కున్నట్లు- చెప్పారు. భారతదేశం ఇప్పటి వరకు 26 దేశాలతో 14కి పైగా స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలు అమలు చేసిందని అగర్వాల్ అన్నారు. ప్రస్తుతం ప్రధాన మార్కెట్లతో అనుసంధానం అవుతున్నామని.. ఇప్పటికే యూకేతో ఒక ఒప్పందాన్ని ముగించినట్లు- పేర్కొన్నారు. యూరోపియన్ యూనియన్‌తో కూడా చర్చల దశలో ఉన్నట్లు- తెలిపారు. ఇక భారతదేశం.. చిలీ, పెరూ వంటి లాటిన్ అమెరికన్ దేశాలతో కూడా వాణిజ్య ఒప్పందాలపై చర్చలు జరుపుతున్నట్లు- చెప్పుకొచ్చారు. ఆస్ట్రేలియా, యూఏఈలతో వాణిజ్య ఒప్పందాలు ఉన్నాయని.. న్యూజిలాండ్‌తో కూడా చర్చలు జరుపుతున్నట్లు- వెల్లడించారు. ప్రధాన ఆర్థిక వ్యవస్థలతో పెద్ద ఎత్తున ఒప్పందాలు చేసుకోబోతున్నట్లు- ఆయన చెప్పుకొచ్చారు. ప్రిల 2న ట్రంప్.. ఆయా దేశాలపై సుంకాలు విధించారు. అయితే ఆయా దేశాల నుంచి వ్యతిరేకత వ్యక్తమవ్వడంతో ఈ నిర్ణయాన్ని మూడు నెలల పాటు-తాత్కాలికంగా వాయిదా వేశారు. అయితే ఆ డెడ్‌లైన్ మొన్న జూలై 9తో ముగిసింది. ఈ మేరకు ఆయా దేశాలను హెచ్చరిస్తూ లేఖలు కూడా రాశారు. ఇక రెండు మిత్ర దేశాలకు ఇప్పటికే సుంకాలు విధించారు. మిగతా దేశాలకు ఆగస్టు 1 వరకు గడువు విధించారు. ఈలోపు అమెరికాతో ఒప్పందాలు చేసుకోవాలని సూచించారు. ప్రస్తుతం అమెరితో యూకే, వియత్నాం మాత్రమే ఒప్పందాలు చేసుకున్నాయి. చైనా మాత్రం పరస్పరం తాత్కాలింగా తగ్గించుకోవాలని నిర్ణయం తీసుకున్నాయి.

## ఓకే సినిమాగా బాహుబలి విడుదల

### అక్టోబర్ 31న విడుదలకు నిర్ణయం
### పదేళ్ల జ్ఞాపకాలపై రాజమౌళి సంచలన ప్రకటన

హైదరాబాద్,జూలై10(సాక్ష్యం): బాహుబలి సినిమాతో తెలుగు ఇండస్ట్రీని హాలీవుడ్ రేంజ్ కు తీసుకెళ్లిన దర్శకధీరుడు ఎస్.ఎస్. రాజమౌళి.. ఈ మూవీ అభిమానులకు సర్ ప్రైజ్ ప్రకటించారు. అద్భుతమైన విజువల్స్, పోరాట సన్నివేశాలు, భావోద్వేగాలతో సరికొత్త ప్రపంచాన్ని సృష్టించిన 'బాహుబలి' విడుదలై 10 సంవత్సరాలు పూర్తి చేసుకుంది. ఈ సందర్భంగా రాజమౌళి సోషల్ మీడియా వేదికగా ఈ మూవీ జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ.. రెండు భాగాలను కలిపి ఒకే మూవీగా తీసుకురాబోతున్నట్లు వెల్లడించారు. 'బాహుబలి: ది ఎపిక్' -టైటిల్ తో ఈ మూవీని అక్టోబర్ 31న తెలుగు, తమిళ్, హిందీ, కన్నడ, మలయాళం భాషల్లో ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయనున్నట్లు- ప్రకటించారు. యంగ్ రెబల్ స్టార్ ప్రభాస్ హీరోగా, దగ్గుబాటి రానా,. అనుష్క శెట్టి, తమన్నా హీరోయిన్లుగా.. రమ్య కృష్ణ, నాజర్, సత్యరాజ్ తదితరులు ప్రధాన పాత్రల్లో నటించిన ఈమూవీ తొలి భాగం 'బాహుబలి: ది బిగినింగ్' జూలై 10, 2015న విడుదలైంది. రెండో భాగం 'బాహుబలి 2: ది కన్‌క్లూజన్' 2017లో విడుదలైంది. భారతీయ సినీ చరిత్రలోనే తొలిసారి రూ.వెయ్యి కోట్లు వసూల్ చేసిన చిత్రంగా ఈ మూవీ చరిత్ర సృష్టించిన సంగతి తెలిసిందే. ఇప్పుడు రెండు భాగాలు.. ఒకే సినిమాగా వస్తున్న 'బాహుబలి: ది ఎపిక్'ను చూసేందుకు ఎదురుచూస్తున్నట్లు- మూవీ లవర్స్, అభిమానులు సోషల్ మీడియాలో కామెంట్స్ చేస్తున్నారు.

## శ్రీశైలం జలాశయానికి భారీగా వరద

శ్రీశైలం,జూలై10(సాక్ష్యం): కృష్ణ బేసిన్‌కు వరద ప్రవాహం యధావిధిగా కొనసాగుతుంది. శ్రీశైలం జలాశయానికి 1,62 వేల క్యూసెక్కుల ఇన్ ఫ్లో కొనసాగుతుండగా శ్రీశైలం ప్రాజెక్టు ఎగువన ఉన్న జూరాల12 సుంకేసుల ప్రాజెక్టు 13 గేట్లను ఎత్తి దిగువ శ్రీశైలంకు నీటిని వదులుతున్నారు. శ్రీశైలం జలాశయంనకు లక్ష అరవై వేల క్యూసెక్కుల ఇన్ ఎ÷-లో కొనసాగుతుండడంతో ప్రాజెక్ట్ మూడు గేట్లను ఎత్తి దిగువ నాగార్జునసాగర్ ప్రాజెక్టు వైపుకు 81 వేల క్యూసెక్కులు కుడి ఎడమ గట్టు జల విద్యుత్ ఉత్పత్తి ద్వారా మరో 67 వేల క్యూసెక్కుల నీటిని వదులుతుండడంతో నాగార్జునసాగర్ కు మొత్తం 1లక్ష 48 వేల క్యూసెక్కుల నీటిని వదులు తున్నారు. ఎగువ కర్ణాటక మహారాష్ట్ర ను కురుస్తున్న వర్షాలకు జూరాల ఎగువన ఉన్న అలమట్టి నారాయణపూర్ ప్రాజెక్టులకు ఇన్ ఎ÷-లో సాగుతుంది. నారాయణపురం డ్యాం నుంచి జూరాల ప్రాజెక్టుకు ఒక లక్ష పదివేల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో కొనసాగుతున్నడంతో 12 గేట్ల ఎత్తి శ్రీశైలం వైపుకు వెళు తున్నారు. జూరాలలో ఎగువ దిగువ విద్యుత్ కేంద్రాల ద్వారా ఉత్పత్తి అనంతరం మరో 29వేల కేశకులను వదులుతున్నారు. సుంకేసుల బ్యారేజ్ కి ఎక్కువ తుంగభద్ర నది నుంచి 55 వేల క్యూసెక్కుల ఇన్ ఎ÷-లో వస్తుంది. దీంతో ప్రాజెక్ట్ అధికారులు 13 గేట్లను ఎత్తి దిగువ శ్రీశైలం వైపుకు 52 వేల క్యూసెక్కుల నీటిని వదులుతున్నారు. శ్రీశైలం ప్రాజెక్టుపై ఆధారపడిన కల్వకుర్తి ఎత్తిపోతల పథకం ద్వారా 1600 కి శక్తుల నీరు ఎత్తిపోస్తుండగా... రాయలసీమకు పోతిరెడ్డిపాడు ద్వారా 20వేల క్యూసెక్కుల నీటిని వదులుతున్నారు.


**యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా - సిద్దిపేట్ మెయిన్ (05241)**
Union Bank of India
మెదక్ రోడ్, సిద్దిపేట్ జిల్లా-502103, తెలంగాణ
Email: ubin0805246@unionbankofindia.bank

**[రూల్ - 8 (1)] స్వాధీనతా ప్రకటన**
(స్థిరాస్తి కోసం)

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, సిద్దిపేట ప్రధాన శాఖ యొక్క దిగువ సంతకందారు, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ యాక్ట్, 2002 కింద మరియు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని సెక్షన్ 13(2) మరియు రూల్ 3తో చదవబడిన అధికారాలను వినియోగించుకుంటూ, **24-04-2025న** ఒక డిమాండ్ నోటీసును జారీ చేశారు:

**రుణగ్రహీత: శ్రీ ప్రసాద్ నందల S/o బాలచంద్రం,** చిరునామా: డి నం. 10-1-280, మంగమ్మ తోట, సిద్దిపేట ౦ 502103. మొబైల్ నంబర్: 9866114594. **కో-ఆబ్లిగెంట్(లు): శ్రీమతి నందల కళ్యాణి ప్రసాద్,** చిరునామా: డి నం. 10-1-280, మంగమ్మ తోట, సిద్దిపేటు 502103.

నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని **రూ. 18,90,146.68/- (పద్దెనిమిది లక్షల తొంభై వేల నూట నలభై ఆరు రూపాయలు మరియు అరవై ఎనిమిది మాత్రమే పైసలు)** + వడ్డీ + ఏవైనా ఇతర ఛార్జీలు నోటీసు అందిన తేదీ నుండి 60 రోజుల్లోపు చెల్లించాలి.
రుణగ్రహీతలు మరియు హామీదారులు మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున, దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్ 2002లోని చట్టంలోని సెక్షన్ 13(4) కింద రూల్ 8తో చదవబడిన అధికారాలను ఉపయోగించి క్రింద వివరించిన ఆస్తిని స్వాధీనం చేసుకున్నారని రుణగ్రహీతలు/హామీదారు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలంగా నోటీసు ఇవ్వబడింది.
ముఖ్యంగా రుణగ్రహీత మరియు సాధారణంగా ప్రజలు ఆస్తితో వ్యవహరించవద్దని ఇందుమూలంగా హెచ్చరిస్తున్నారు మరియు ఆస్తితో ఏవైనా లావాదేవీలు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, సిద్దిపేట ప్రధాన శాఖకు **రూ. 18,90,146.68/- (పద్దెనిమిది లక్షల తొంభై వేల నూట నలభై ఆరు రూపాయలు మరియు అరవై ఎనిమిది పైసలు మాత్రమే)** + వడ్డీ + ఏవైనా ఇతర ఛార్జీలు నోటీసుకు లోబడి ఉంటాయి.
సెక్యూర్డ్ ఆస్తులను తిరిగి పొందేందుకు రుణగ్రహీతకు అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి, చట్టంలోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (8)లోని నిబంధనలను రుణగ్రహీత దృష్టి సారించాల్సిందిగా కోరడమైనది.

**సెక్యూర్డ్ ఆస్తుల వివరణ:**
సెక్యూర్డ్ ఆస్తుల వివరణ: సిద్దిపేట, పాత జి.పి. ప్రశాంతినగర్‌లో సర్వే నెం: 1346, ప్లాట్ నెం. 1,2,57 మరియు 58లోని స్థిరాస్తి మొత్తం విస్తీర్ణం 746.84 చదరపు గజాలు 624.43 చదరపు మీటర్లు VLR హైట్స్, అపార్ట్‌మెంట్ మొదటి అంతస్తు ఫ్లాట్ నెం. 102 డబుల్ బెడ్‌రూమ్ ఇంటి నం. కొత్తది (కేటాయించబడలేదు), విభజించబడని వాటా విస్తరణ 46 చదరపు గజాలు 38.46 చదరపు మీటర్లు, RCC ప్లింత్ ఏరియా 1035 చదరపు అడుగుల మొత్తం భాగం **ఫ్లాట్ సరిహద్దులు:** తూర్పు: కారిడార్ 6 అడుగుల 6 అంగుళాలు, పడమర: ఓపెన్ టు స్కై, ఉత్తరం: లిఫ్ట్ & డక్ట్ 6 అడుగుల 6 అంగుళాలు & ఫ్లాట్ నెం. 101, దక్షిణం: మెట్లు & డక్ట్ 6 అడుగుల 6 అంగుళాలు & ఫ్లాట్ నం 103. **అపార్ట్‌మెంట్ సరిహద్దులు:** తూర్పు: ఇతరుల బహిరంగ స్థలం, పడమర: ప్లాట్ నం 2 (పశ్చిమ వైపు) & ప్లాట్ నం 56 (తూర్పు వైపు), ఉత్తరం: 30 అడుగుల రోడ్డు, దక్షిణం: 30 అడుగుల రోడ్డు.

**తేది: 05.07.2025** | **అధీకృత అధికారి**
**ప్రదేశం: సిద్దిపేట్ మెయిన్ బ్రాంచ్** | **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**



NEOGROWTH
Lending simplified. Growth amplified.
**మెస్సర్స్ నియోగ్రోత్ క్రెడిట్ ప్రైవేట్ లిమిటెడ్**
రిజిస్టర్డ్ ఆఫీస్: టైమ్స్ స్క్వేర్, టవర్ E, 9వ అంతస్తు, అంధేరి కుర్లా రోడ్, మరోల్, అంధేరి ఈస్ట్ 400059

**డిమాండ్ నోటీసు**

ఇక్కడ పేర్కొన్న రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలు మెస్సర్స్ **నియోగ్రోత్ క్రెడిట్ ప్రైవేట్ లిమిటెడ్** నుండి ఆర్థిక సహాయం పొందినప్పటికీ, రుణగ్రహీతలు/తనఖాదారులు గడువు తేదీల ప్రకారం వడ్డీ మరియు అసలు మొత్తాలను తిరిగి చెల్లించడంలో వివిధ డిఫాల్ట్‌లకు పాల్పడ్డారని మేము తెలియజేస్తున్నాము. ఈ ఖాతా క్రింద పేర్కొన్న తేదీలలో నిరర్థక ఆస్తిగా వర్గీకరించబడింది, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మార్గదర్శకాల ప్రకారం, అధీకృత అధికారి సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002 (SARFAESI చట్టం) కింద మరియు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని సెక్షన్ 13(12)తో పాటు రూల్ 3తో చదవబడిన అధికారాలను వినియోగించుకుని, క్రింద పేర్కొన్న తేదీలలో డిమాండ్ నోటీసులు జారీ చేశారు, ఈ క్రింది రుణగ్రహీతలు/తనఖాదారులు నోటీసులలో పేర్కొన్న మొత్తాన్ని నోటీసులలో పేర్కొన్న మొత్తంపై ఒప్పంద రేటు ప్రకారం మరియు యాదృచ్ఛిక ఖర్చులు, వ్యయాలు, ఛార్జీలు మొదలైన మున్ముందు వడ్డీతో పాటు నోటీసు తేదీ నుండి 60 రోజులలోపు చెల్లింపు తేదీ వరకు తిరిగి చెల్లించాలని కోరుతున్నారు.
**వారి చివరిగా తెలిసిన చిరునామాలలో వారికి జారీ చేయబడిన నోటీసులు అందించబడకుండా తిరిగి రావడం జరిగింది అందువల్ల వారికి ఈ పబ్లిక్ నోటీసు ద్వారా తెలియజేయబడుతుంది.**

| | |
|---|---|
| రుణగ్రహీత పేరు / చిరునామా & ట్రస్ట్ పేరు | **1. మారుతీ ఎంటర్‌ప్రైజెస్ (మర్చంట్), (ప్రొప్రైటర్స్/ఆథరైజ్డ్ సిగ్నేటరీ ద్వారా ప్రొప్రైటర్‌షిప్ ఫర్మ్)** షాప్ నంబర్ 2 రిసాలా బజార్ మచ్చ బొల్లారం మేడ్చల్ మల్కాజ్‌గిరి, హైదరాబాద్ - 500010 తెలంగాణ, మొ. నం.:- +91-9912065778/Venugopalravula05@gmail.com<br>**2. వేణుగోపాల్ రెడ్డి రావుల (రుణగ్రహీత/ యజమాని/ఆథరైజ్డ్ సిగ్నేటరీ ) తండ్రి రావుల తిమ్మారెడ్డి, R/o H.**నం 2-2-1123/176/44, మచ్చ బొల్లారం అల్వాల్ హైదరాబాద్ - 500010 తెలంగాణ, అలాగే ఇక్కడ:-H.No. 2-9-36/12/12 అల్వాల్, హైదరాబాద్ - 500010 తెలంగాణ.<br>**ఇద్దరు కూడా ఇక్కడ:-** ఇంటి నెం. 2-123/176, ప్లాట్ నెం. 44 పార్ట్, సర్వే నెం.155 మరియు 156/1, శ్రీ సాయి రెడ్డి నగర్, మచ్చ బోలారం గ్రామం, అల్వాల్ సర్కిల్, మల్కాజిగిరి మండలం, రంగారెడ్డి జిల్లా, అల్వాల్ మండల్, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా, తెలంగాణ-500010. |
| నోటీసు తేదీ & ఎన్‌పిఏ | **నోటీసు తేది:** 13.06.2025 మరియు **ఎన్‌పిఏ తేదీ:** 31.05.2025 |
| నోటీసు అమౌంట్ | **రూ. 32,98,608.69/-** (రూపాయలు ముప్పై రెండు లక్షల తొంభై ఎనిమిది వేల ఆరు వందల ఎనిమిది మరియు అరవై తొమ్మిది పైసలు మాత్రమే) |

**సెక్యూర్డ్ అసెట్స్ వివరణ: లోన్ అకౌంట్/ అగ్రిమెంట్ నం. 1271638 - 1289933**
షెడ్యూల్ II రంగారెడ్డి జిల్లా, మల్కాజ్‌గిరి మండలం, గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్, అల్వాల్ సర్కిల్, శ్రీ సాయి రెడ్డి నగర్, మచ్చ బోలారం గ్రామం ఇప్పుడు కొత్తగా అల్వాల్ మండలం, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, తెలంగాణ రాష్ట్రం, తెలంగాణ-500010గా ఏర్పడింది. నివాస గృహం యొక్క కూల్చివేసిన భాగం బేరింగ్ నెం. 2- 123/176, ప్లాట్ నెం. 44 పార్ట్, సర్వే నెం.155 మరియు 156/1లో, 40.00 చదరపు గజాలు లేదా 33.44 చదరపు మీటర్ల విస్తీర్ణంలో మొత్తం భూభాగం మరియు దీని సరిహద్దు:- తూర్పు:-రోడ్డు, పడమర:- అల్వాల్ గ్రామ సరిహద్దు, ఉత్తరం:- ప్లాట్ నెం. 168 పార్ట్, దక్షిణం:- ప్లాట్ నెం.44 పార్ట్‌లో ఇంటి నం. 1-123/176 యొక్క పోర్షన్.

పైన పేర్కొన్న విధంగా, ఈ నోటీసు ప్రచురించబడిన తేదీ నుండి 60 రోజులలోపు భవిష్యత్తులో వడ్డీ మరియు వర్తించే ఛార్జీలతో పాటు పైన పేర్కొన్న విధంగా బకాయిలను చెల్లించమని రుణగ్రహీతలకు, సహ-రుణగ్రహీతలకు ఇందుమూలంగా నోటీసు ఇవ్వబడింది. లేని పక్షంలో ఈ నోటీసు గడువు ముగిసిన 60 రోజుల తర్వాత SARFAESI చట్టంలోని సెక్షన్ 13(4) మరియు దాని కింద వర్తించే నియమాల ప్రకారం రుణగ్రహీతలు మరియు తనఖాదారుల యొక్క సెక్యూర్డ్ ఆస్తులను స్వాధీనం చేసుకోవడంతో సహా సెక్యూర్డ్ ఆస్తులపై తదుపరి చర్యలు తీసుకోబడతాయి. SARFAESI చట్టంలోని సెక్షన్ 13 (13) ప్రకారం, సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క ముందస్తు వ్రాతపూర్వక అనుమతి లేకుండా, నోటీసులో సూచించబడిన తన సెక్యూర్డ్ ఆస్తులను అమ్మకం, లీజు లేదా ఇతరత్రా బదిలీ చేయరాదని దయచేసి గమనించండి.

సం/-
**తేదీ: 11.07.2025** | **అధీకృత అధికారి**
ప్రదేశం: **మల్కాజ్‌గిరి, తెలంగాణ** | **మెస్సర్స్ నియోగ్రోత్ క్రెడిట్ ప్రైవేట్ లిమిటెడ్**



Canara Bank
A Government of India Undertaking
Syndicate
**స్పెషలైజ్డ్ స్ట్రెస్డ్ అస్సెట్ మేనేజ్‌మెంట్ బ్రాంచ్**
స్పెషలైజ్డ్ స్ట్రెస్డ్ అస్సెట్ మేనేజ్‌మెంట్ బ్రాంచ్, సికింద్రాబాద్,
టిఎస్‌ఆర్ కాంప్లెక్స్, 2వ అంతస్తు, 1-7-1, ఎస్‌పి రోడ్, సికింద్రాబాద్-500003.
ఇ-మెయిల్: cb7619@canarabank.com

Ref: 7619-Transstroy-REDEMPTION NOTICE-2025 | తేది: 10.07.2025

**విడిపించుకొనుటకు నోటీసు**

**మెస్సర్స్ ట్రాన్స్‌స్ట్రాయ్ ఇండియాలిమిటెడ్ (రుణగ్రహీత-లిక్విడేషన్ క్రింద** 8-3-833-104, మెయిన్ రోడ్, కమలాపురి కాలనీ, హైదరాబాద్-500073. రిజిస్టర్డ్ ఆఫీస్: ఇం.నెం. 5-91-25, 4వ లేన్, లక్ష్మీపురం, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522007, ప్లాట్ నెం. 201, 202ఎ & 202బి, గుట్టల బేగంపేట్, కావూరిహిల్స్, హైదరాబాద్-500081, **ప్రధాన కార్యాలయం:** 8-2-293/82/ఎ/61/1, పి.నెం. 60 & 61, ఎ.ఆర్. నెం. 1 & 5, జూబ్లీహిల్స్, కోఆపరేటివ్ హౌస్ బిల్డింగ్ సొసైటీ లిమిటెడ్, హైదరాబాద్-500033, **శ్రీ శ్రీధర్ చెరుకూరి (పూర్వపు ఛైర్మన్ & ట్రాన్స్‌స్ట్రాయ్ ఇండియా లిమిటెడ్ యొక్క ఎండి & హామీదారు) తండ్రి శ్రీ చెరుకూరి జగన్నాథ రావు,** నివాసం: ఫ్లాట్ నెం. 202, శారద రెసిడెన్సీ, రోడ్ నెం. 12, బంజారాహిల్స్, హైదరాబాద్-500034. **శ్రీమతి ఆర్ లీలా కుమారి మరణించినందున (పూర్వపు డైరెక్టర్/హామీదారు)** ప్రతినిధులుగా ఎల్‌ఆర్‌లు: **శ్రీ ఆర్. సాంబశివరావు (ఎల్‌ఆర్ గా భర్త)** ఇం.నెం. 5-91-25, 4వ లేన్, లక్ష్మీపురం, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522007. **శ్రీమతి మార్ని దేవికా రాణి (ఎల్‌ఆర్‌గా కుమార్తె) భర్త శ్రీ నారాయణ చౌదరి,** ఇం.నెం. 5-91-125, 4వ లేన్, లక్ష్మీపురం, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522007. **శ్రీమతి ముత్తవరపు లక్ష్మీ (ఎల్‌ఆర్‌గా కుమార్తె) భర్త శ్రీనివాస బాబు,** ఇం.నెం. 5-91-125, 4వ లేన్, లక్ష్మీపురం, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522007, **శ్రీ రాయపాటి రంగారావు (ఎల్‌ఆర్‌గా కుమారుడు) తండ్రి శ్రీ ఆర్. సాంబశివ రావు,** ఇం.నెం. 5-91-25, 4వ లేన్, లక్ష్మీపురం, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522007. **శ్రీ రాయపాటి రంగారావు (తనఖాదారు) తండ్రి శ్రీ ఆర్. సాంబశివ రావు,** ఇం.నెం. 5-91-25, 4వ లేన్, లక్ష్మీపురం, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522007.
విషయం: **SARFAESI యాక్ట్, 2002లోని సెక్షన్ 13(8)** ప్రకారం విడిపించుకొను హక్కు వినియోగించుకొనుట కొరకు నోటీసు.
తెలంగాణ రాష్ట్రం మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రముల కొరకు హైదరాబాద్‌లోని గౌరవనీయ హై కోర్టు ఆఫ్ జ్యూడికేచర్ నిర్దేశించిన విధి విధానాలకు అనుగుణంగా సెక్యూర్డ్ అస్తులను విడిపించుకొనుటకు తనఖాదారుకు అమ్మకము నోటీసు ప్రచురణకు ముందుగా 30 రోజుల గడువిస్తూ ఈ నోటీసు జారీ చేయడమైనది.
కెనరా బ్యాంక్, లార్జ్ కార్పొరేట్ బ్రాంచ్, సికింద్రాబాద్ యొక్క అధీకృత అధికారి జారీ చేసిన డిమాండ్ నోటీస్ తేదీ: 23.01.2019 ప్రకారం రూ. 936,07,46,480/- (రూపాయలు తొమ్మిది వందల ముప్పై ఆరు కోట్ల ఏడు లక్షల నలభై ఆరు వేల నాలుగు వందల ఎనభై మాత్రమే) దానిపై పూర్తిగా చెల్లింపు తేది వరకు వడ్డీ మరియు వగైరాలతో చెల్లించమని మిమ్మల్ని కోరుతూ జారీ చేసిన విషయము మీకు విదితమే.
కాని సదరు డిమాండ్ నోటీసులో పైన తెలిపిన బకాయి మొత్తము చెల్లించుటలో మీరు విఫలమైనందున, కెనరా బ్యాంక్, లార్జ్ కార్పొరేట్ బ్రాంచ్, సికింద్రాబాద్ యొక్క అధీకృత అధికారి తేది: 30.10.2019న గుంటూరు ఆస్తులకు మరియు 31.10.2019న హైదరాబాద్ ఆస్తులకు లాంఛనప్రాయముగా స్వాధీనతా చేసుకొని మరియు 01.11.2019న ఈ క్రింది వార్తాపత్రికలలో ప్రచురించడం జరిగింది.
కావున ఈ నోటీసు తేది నుండి 30 రోజులలోగా బకాయి మొత్తం తేది: 23.01.2019 నుండి పూర్తిగా విడిపించుకునే తేది వరకు వడ్డీ, వ్యయాలు మరియు ఖర్చులు వగైరాతో పూర్తిగా చెల్లించవలసిందిగా కోరుతూ, ఇదియే అఖరి మరియు తుది అవకాశముగా భావించమని మరియు బ్యాంక్ ద్వారా స్వాధీనము చేసుకున్న అస్తులను విడిపించుకోవలసిందిగా మిమ్ములను కోరడమైనది, విఫలమైనచో క్రింద తెలిపిన ఏదైన ఒక విధానములో దినపత్రికలలో అమ్మకపు నోటీసును ప్రచురించబడును.
ఎ) సెక్యూర్డ్ ఆస్తులతో వ్యవహరించు వ్యక్తుల నుండి కొటేషన్లు కోరుట ద్వారా లేదా ఆసక్తిగల వారి నుండి ఆస్తులను కొనుగోలు చేయుట ద్వారా లేదా బి) ప్రజానీకము నుండి టెండర్లు కోరుట ద్వారా లేదా సి) ఇ-వేలము విధానము ద్వారా బహిరంగ వేలము నిర్వహించుట ద్వారా లేదా డి) ప్రైవేట్ ఒప్పందం ద్వారా
SARFAESI యాక్ట్‌లోని సెక్షన్ 13(8) ప్రకారం దినపత్రికలలో అమ్మకపు నోటీసు ప్రచురణకు పూర్వమే ఏ సమయములోనైనా మీ సెక్యూర్డ్ అస్తులను విడిపించుకొను హక్కు కలదు. విఫలమైనచో సెక్షన్ 13(8) ప్రకారం మీ సెక్యూర్డ్ అస్తులను విడిపించుకొను హక్కులు నిలిపివేయబడును. ఎసదరు చట్టము క్రింద లేదా ఏదైనా ఇతర అమలులో గల చట్టం క్రింద బ్యాంక్‌కు లభించు ఇతర హక్కులతో జారీ చేయుటయే తప్ప మరే దురుద్దేశ్యము లేదని పరిగణించగలరు.

**స్థిరాస్తుల పూర్తి వివరణ మరియు వివరములు**

లాట్ నెం. 1. డాక్యుమెంట్ నెం. 1736/02 ప్రకారం శ్రీమతి ఆర్. లీలాకుమారి పేరున ఉండి తెలంగాణ రాష్ట్రం, హైదరాబాద్, పంజాగుట్ట, దుర్గానగర్ కాలనీ వద్ద గల మున్సిపల్ నెం. 6-3-900/6 నుండి 9 వరకు గల ఆవరణలో 1050 చ॥గ॥లలో 40 చ॥గ॥ల భూమి అవిభాజ్యవాటాతో పాటు 100 చ॥అ॥ల విస్తీర్ణము గల సెల్లార్‌లో ఒక కార్ పార్కింగ్‌తో పాటు 1400 చ॥అ॥ల విస్తీర్ణము గల వీరు కాజిల్‌లోని 2వ అంతస్తులోని ఫ్లాట్ నెం. 203 యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: కాళీ, దక్షిణం: ఫ్లాట్ నెం. 204, తూర్పు: ఖాళీ, పడమర: ఫ్లాట్ నెం. 201 మరియు 202 కారిడార్.
2) డాక్యుమెంట్ నెం. 1735/02 ప్రకారం శ్రీమతి ఆర్. లీలాకుమారి పేరున ఉండి హైదరాబాద్, పంజాగుట్ట, దుర్గానగర్ కాలనీ వద్ద గల మున్సిపల్ నెం. 6-3-900/6 నుండి 9 వరకు గల ఆవరణలో 1050 చ॥గ॥లలో 40 చ॥గ॥ల భూమి అవిభాజ్యవాటాతో పాటు 100 చ॥అ॥ల విస్తీర్ణము గల సెల్లార్‌లో ఒక కార్ పార్కింగ్‌తో పాటు 1400 చ॥అ॥ల విస్తీర్ణము గల వీరు కాజిల్‌లోని 2వ అంతస్తులోని ఫ్లాట్ నెం. 204 యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: ఫ్లాట్ నెం. 203, దక్షిణం: ఖాళీ, తూర్పు: ఖాళీ, పడమర: ఫ్లాట్ నెం. 201 మరియు 202 కారిడార్.
ఎన్.బి.: రెండు ఫ్లాట్‌లు, అంటే ఫ్లాట్ నెం. 203 & 204లు కలిపి ఒక యూనిట్‌గా తయారు చేయబడ్డాయి.
1. డాక్యుమెంట్ నెం. 5880/2003 ప్రకారం శ్రీమతి ఆర్. లీలా కుమారి పేరున ఉండి అనుభోగ హక్కులు మరియు అపర్టినెన్సెస్‌తో పాటు కామన్ మరియు ఉమ్మడి హక్కులతో పాటు వెంకటేశ్వర ఎస్టేట్స్, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో గుంటూరు గ్రామంలోని D.o 7/c ఎ. 5.87 సెంట్లు కలిగిన, లక్ష్మీపురం మెయిన్ రోడ్, గుంటూరు సిటీ, గుంటూరు సబ్ జిల్లా, గుంటూరు జిల్లా వద్ద గల ఆర్‌సిసి 1442 చ॥అ॥ల ప్లింత్ ఏరియాతో నాల్గవ అంతస్తులో 4 (ఫ్లాట్/పోర్షన్)గల ఫ్లోర్ ఏరియాతో పాటు మరియు 1328.13 చ॥గ॥లు లేదా 1110.38 చ॥మీ॥లలో 48 చ॥గ॥లు లేదా 40.13 చ॥మీ॥ల విస్తీర్ణము గల అవిభాజ్య, నిర్దిష్టపరచని మరియు విభజించలేని వాటా. సరిహద్దులు: తూర్పు: కామన్ ప్యాసేజ్, దక్షిణం: కె. శివ ప్రసాద్ నుండి కొనుగోలు చేసిన కొనుగోలుదారుకు చెందిన ఆస్తి, పడమర: కామన్ ప్యాసేజ్, ఉత్తరం: శ్రీ జి. శ్రీనివాస రావు నుండి కొనుగోలు చేసిన కొనుగోలుదారుకు చెందిన ఆస్తి.
మొత్తం ఆస్తి సరిహద్దులు: ఉత్తరం: వేదులపురపు సైదయ్య & ఇతరుల యొక్క ఆస్తి, దక్షిణం: మున్సిపల్ కార్పొరేషన్ రోడ్డు, పడమర: ఇతరులకు అమ్మిన జి.వి.చౌదరి స్థలం, ఉత్తరం: మహేశ్వరి టవర్స్ (సరిహద్దులలో 1328.13 చ॥గ॥లు లేదా 1110.38 చ॥మీ॥ స్థలం).

లాట్ నెం. 2. డాక్యుమెంట్ నెం. 5881/2003 ప్రకారం శ్రీమతి ఆర్. లీలా కుమారి పేరున ఉండి అనుభోగ హక్కులు మరియు అపర్టినెన్సెస్‌తో పాటు కామన్ మరియు ఉమ్మడి హక్కులతో పాటు వెంకటేశ్వర ఎస్టేట్స్, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో గుంటూరు గ్రామంలోని D.o 7/c ఎ. 5.87 సెంట్లు కలిగిన, లక్ష్మీపురం మెయిన్ రోడ్, గుంటూరు సిటీ, గుంటూరు సబ్ జిల్లా, గుంటూరు జిల్లా వద్ద గల ఆర్‌సిసి 1970 చ॥అ॥ల ప్లింత్ ఏరియాతో నాల్గవ అంతస్తులో దక్షిణం వైపున ఉన్న 1 గల ఫ్లోర్ ఏరియాతో పాటు మరియు 1328.13 చ॥గ॥లు లేదా 1110.38 చ॥మీ॥లలో 64 చ॥గ॥లు లేదా 53.51 చ॥మీ॥ల విస్తీర్ణము గల అవిభాజ్య, నిర్దిష్టపరచని మరియు విభజించలేని వాటా. తూర్పు: కామన్ ప్యాసేజ్, దక్షిణం: గ్రౌండ్‌లోని ఓపెన్ ఏరియా, పడమర: కామన్ ప్యాసేజ్, ఉత్తరం: శ్రీ జె. రమేష్ కుమార్ నుండి కొనుగోలు చేసిన కొనుగోలుదారుకు చెందిన ఆస్తి.
మొత్తం ఆస్తి సరిహద్దులు: ఉత్తరం: వేదులపురపు సైదయ్య & ఇతరుల యొక్క ఆస్తి, దక్షిణం: మున్సిపల్ కార్పొరేషన్ రోడ్డు, పడమర: ఇతరులకు అమ్మిన జి.వి.చౌదరి స్థలం, ఉత్తరం: మహేశ్వరి టవర్స్ (సరిహద్దులలో 1328.13 చ॥గ॥లు లేదా 1110.38 చ॥మీ॥ స్థలం).

| 10 | 1) శ్రీ పసుమర్తి గోపీకృష్ణ (ప్రాథమిక దరఖాస్తుదారు) తండ్రి పసుమర్తి శ్రీనివాస్ రావు H.No. 54/322, అన్నా సలై, చెన్నై, తమిళనాడు 532508. అలాగే: శ్రీ పసుమర్తి గోపీకృష్ణ క్యాప్‌జెమినీ టెక్నాలజీ సర్వీసెస్ ఇండియా లిమిటెడ్, ప్రెస్టీజ్ సైబర్ టవర్స్, చెన్నై, తమిళనాడు 532508. అలాగే: శ్రీ పసుమర్తి గోపీకృష్ణ ఫ్లాట్ నం.401, 4 అంతస్తు, వెంకటరమణ పురం లేఅవుట్, ZS హౌమ్స్, Sy. నెం.13 పార్ట్, పర్వతపూర్ గ్రామం, మేడిపల్లి మండలం, పీర్జాదిగూడ మునిసిపాలిటీ, హైదరాబాద్, తెలంగాణ-500039. **Loan A/c No: 7001020002540 DN Date : 19.06.2025** | **భూమి యొక్క ఆస్తి షెడ్యూల్:** మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, మేడిపల్లి మండలం, పీర్జాదిగూడ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని పర్వతపూర్ గ్రామంలోని "వెంకట రమణ పురం లేఅవుట్" సర్వే నెం.13 పార్ట్‌లో మీటర్లు, సాలార్‌జంగ్ కంచ ఓపెన్ ప్లాట్ నెం. 126, 264 చదరపు గజాలు మరియు ప్లాట్ నెం. 127 దక్షిణ పార్ట్ 102.66 చదరపు గజాలు. మొత్తం 366.66 చదరపు గజాలు లేదా 306.66 చదరపు మీటర్లు మరియు దీని సరిహద్దులు: ఉత్తరం: ప్లాట్ నెం. 127 ఉత్తరం భాగం: ప్లాట్ నెం.125 తూర్పు: 30' వెడల్పు గల రోడ్డు. పశ్చిమం: ప్లాట్ నెం.117 & 116. **ఫ్లాట్ యొక్క ఆస్తి షెడ్యూల్:** మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, మేడిపల్లి మండలం, పీర్జాదిగూడ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో పర్వతపూర్ గ్రామంలోని "వెంకట రమణ పురం లేఅవుట్" సర్వే నెం. 13 పార్ట్‌లో, సాలార్‌జంగ్ కంచ శ్రీ పసుమర్తి గోపీకృష్ణ రిజిస్టర్డ్. 18.06.2024 తేదీ నాటి సేల్ డీడ్ డాక్ నంబర్ 5623/2024 "ZS హౌమ్స్" యొక్క నాల్గవ అంతస్తులోని రెసిడెన్షియల్ ఫ్లాట్ నెం.401, సాధారణ ప్రాంతం మరియు కార్ పార్కింగ్ ప్రాంతంతో సహా 1170 చదరపు అడుగుల ప్లింత్ ఏరియాతో, మొత్తం 36 చదరపు గజాలు లేదా 30.094 చదరపు మీటర్ల విస్తీర్ణంలో విభజించబడని భూమిని కలిగి ఉంది. మొత్తం 366.66 చదరపు గజాలలో లేదా 306.56 చదరపు మీటర్లు ప్లాట్ నెం. 126 & 127 సదరన్ పార్ట్‌లోని మరియు సరిహద్దులు: ఉత్తరం: ఓపెన్ టు స్కై, దక్షిణం: ఓపెన్ టు స్కై, తూర్పు6'-6" వెడల్పు కారిడార్, మెట్ల & లిఫ్ట్, & ఫ్లాట్ నం. 402. పశ్చిమం: ఓపెన్ టు స్కై. | రూ.66,77,493.97 క్రింద వివరించిన విధంగా 19.06.2025 నాటికి + వడ్డీ + చెల్లింపు జరిగే వరకు చెల్లించాల్సిన అన్ని ఇతర ఛార్జీలు |
| 11 | శ్రీ సుమన్ రాజ్ ఆనంద్ (దరఖాస్తుదారు), శ్రీ రాజగిరిహి రామ్, 814, DVG రోడ్, BTS, B.G. రోడ్, అపోలో ఫార్మసీ, బన్నెర్ఘట్ట, బెంగళూరు, కర్ణాటక- 560076. ఇక్కడ కూడా: శ్రీ సుమన్ రాజ్ ఆనంద్, ALP కన్సల్టింగ్ లిమిటెడ్, ACE172637, ఇండియా బ్రిగేడ్ టెక్ గార్డెన్, బెంగళూరు, కర్ణాటక- 560037. ఇక్కడ కూడా: శ్రీ సుమన్ రాజ్ ఆనంద్, ఫ్లాట్ నెం. B-G02, గ్రౌండ్ ఫ్లోర్, వాసు శ్రీ సన్‌రైజ్ బ్లాక్-B, సై. నెం. 40, 40/1, గుండ్లపోచంపల్లి గ్రామం, మేడ్చల్ మండలం, తెలంగాణ- 500 009., **Loan A/c No: 7001020003380 DN Date : 13.06.2025** | షెడ్యూల్ ఎ: తెలంగాణ రాష్ట్రం, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, గుండ్ల పోచంపల్లి గ్రామం మరియు మునిసిపాలిటీ వద్ద ఉన్న సర్వే నంబర్ 40, 40/1 భాగంలో 10520 చదరపు గజాల విస్తీర్ణంలో ఉన్న భూమి మరియు దీని సరిహద్దులు: ఉత్తరం: శ్రీ విద్యానంద రెడ్డి భూమి, దక్షిణం: 40 అడుగుల రోడ్డు & పొరుగువారి ఆస్తి, తూర్పు: 25 అడుగుల రోడ్డు & పొరుగువారి ఆస్తి, పశ్చిమం: పొరుగువారి భూమి. షెడ్యూల్ బి: మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లాలోని మేడ్చల్ మండలం, గుండ్ల పోచంపల్లి గ్రామం మరియు మునిసిపాలిటీలో శ్రీ సుమన్ రాజ్ ఆనంద్ పేరుపై రిజిస్టర్డ్ వైడ్ సేల్ డీడ్ డాక్ నంబర్ 346/2025 తేదీ 08.01.2025 ప్రకారం వాసు శ్రీ సన్‌రైజ్ బ్లాక్-బి అపార్ట్‌మెంట్‌లోని గ్రౌండ్ ఫ్లోర్‌లోని ఫ్లాట్ నెం. B-G02, 1425 చదరపు అడుగుల (సాధారణ ప్రాంతంతో సహా) విస్తీర్ణంలో, ఒక కార్ పార్కింగ్ ప్రాంతం, సర్వే నెం. 40, 40/1లోని 10520 చదరపు గజాల మొత్తం భూమిలో 58 చదరపు గజాల భూమిలో విభజింపబడని వాటా మరియు సరిహద్దు: ఉత్తరం: ఓపెన్ టు స్కై, దక్షిణం: ఓపెన్ టు స్కై, తూర్పు: ఓపెన్ టు స్కై, పశ్చిమం: కారిడార్. | రూ. 77,43,012.46 క్రింద వివరించిన విధంగా 12.06.2025 నాటికి + వడ్డీ + చెల్లింపు జరిగే వరకు చెల్లించాల్సిన అన్ని ఇతర ఛార్జీలు |
| 12 | 1) శ్రీమతి పరస రాజేశ్వరి (దరఖాస్తుదారు), ఇం.నం. 105/B, వెంగళరావు నగర్, SR నగర్, హైదరాబాద్-500038. ఇక్కడ కూడా: శ్రీమతి పరస రాజేశ్వరి (దరఖాస్తుదారు), సింధు ఎడ్యుకేషనల్ అకాడమీ, హైదరాబాద్-500038. ఇక్కడ కూడా: శ్రీమతి పరస రాజేశ్వరి (దరఖాస్తుదారు) G-1, గ్రౌండ్ ఫ్లోర్, లక్ష్మి నివాస్, 105/B, వెంగళరావు నగర్, SR నగర్, హైదరాబాద్- 500038. 2) శ్రీమతి ఎ.వెంకట ప్రసాద్ (సహ-దరఖాస్తుదారు), H.No. 105/B, వెంగళరావు నగర్, SR నగర్, హైదరాబాద్-500038. ఇక్కడ కూడా: శ్రీమతి పరస రాజేశ్వరి (దరఖాస్తుదారు) G-1, గ్రౌండ్ ఫ్లోర్, లక్ష్మి నివాస్, 105/B, వెంగళరావు నగర్, SR నగర్, హైదరాబాద్-500038. **Loan A/c No: 710500002217 DN Date : 13.06.2025** | హైదరాబాద్‌లోని వెంగళ్ రావు నగర్‌లో మున్సిపల్ నంబర్ 8-3-191/237, 105/B ఉన్న ప్రాంగణంలోని గ్రౌండ్ ఫ్లోర్‌లో 970 చదరపు అడుగుల బిల్ట్-అప్ వైశాల్యం కలిగిన రెసిడెన్షియల్ యూనిట్ ఉన్న 266.67 చదరపు గజాలలో 43 చదరపు గజాల భూమిని విభజించని వాటాతో కలిగి శ్రీ పరస రాజేశ్వరికి చెందిన 08.11.2012 తేదీ నాటి సేల్ డీడ్ డాక్యుమెంట్ నంబర్ 4795/2012 ద్వారా నమోదు చేయబడి యొక్క భాగం మరియు పార్సిల్, మరియు సరిహద్దులు: మొత్తం ప్రాంగణం యొక్క సరిహద్దులు: ఉత్తరం: ఇం. నం.106/B, దక్షిణం: ఇం. నం. 104/B, తూర్పు: కాలనీ రోడ్, పశ్చిమం: హౌసింగ్ బోర్డ్ క్వార్టర్స్. ఫ్లాట్ యొక్క సరిహద్దులు: ఉత్తరం: ఇంటి నం.106/B, మరియు ఓపెన్ టు స్కై, దక్షిణం: ఇంటి నం. 104/B మరియు ఓపెన్ టు స్కై, తూర్పు: కాలనీ రోడ్ మరియు ఓపెన్ టు స్కై, పశ్చిమం: నివాస యూనిట్ నం. G-2 మరియు కారిడార్. | రూ. 12,35,238.59 క్రింద వివరించిన విధంగా 12.06.2025 నాటికి + వడ్డీ + చెల్లింపు జరిగే వరకు చెల్లించాల్సిన అన్ని ఇతర ఛార్జీలు |
| 13 | 1) శ్రీ. జాదవ్ ప్రేమ్ (దరఖాస్తుదారు), S/o జాదవ్ గణేష్, H.No. 6- 6-269, 109, స్వరూపా హౌస్, అరుంజ్యోతి కాలనీ, బన్సిలాల్‌పేట్, సికింద్రాబాద్, తెలంగాణ- 500 003. ఇక్కడ కూడా : శ్రీ జాదవ్ ప్రేమ్, HDFC బ్యాంక్ లిమిటెడ్, శ్రీనగర్ కాలనీ, హైదరాబాద్, తెలంగాణ- 500 073 అలాగే: శ్రీ జాదవ్ ప్రేమ్, ప్లాట్ నెం. 94 SP,బ్లాక్-I, శ్రీ సాయి కాలనీ, రాంపల్లి గ్రామం, నాగారం, కీసర మండలం, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా, తెలంగాణ- 500 084. **Loan A/c No:710500016815 DN Date : 13.06.2025** | మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా, కీసర మండలం, నగరం మునిసిపాలిటీ పరిధిలోని రాంపల్లి గ్రామంలోని "శ్రీ సాయి కాలనీ" వద్ద శ్రీ జాదవ్ ప్రేమ్ పేరుపై రిజిస్టర్డ్ వైడ్ సేల్ డీడ్ డాక్ నంబర్ 2564/2021 తేదీ 03.02.2021 ప్రకారం సర్వే నెం. 417, 418 మరియు 419 లో ప్లాట్ నెం. 94 సౌత్ పార్ట్ (బ్లాక్ -I) లోని నివాస గృహం 120 చదరపు గజాలు లేదా 100.32 చదరపు మీటర్ల విస్తీర్ణంలో 780 చదరపు అడుగుల ఆర్‌సిసి గ్రౌండ్ ఫ్లోర్ విస్తీర్ణం మరియు సరిహద్దు: ఉత్తరం: ప్లాట్ నెం. 94 పార్ట్, దక్షిణం: 30' వైడ్ రోడ్, తూర్పు: 25' వైడ్ రోడ్, పశ్చిమం: ప్లాట్ నెం. 93. | రూ. 33,77,705.79 క్రింద వివరించిన విధంగా 12.06.2025 నాటికి + వడ్డీ + చెల్లింపు జరిగే వరకు చెల్లించాల్సిన అన్ని ఇతర ఛార్జీలు |
| 14 | 1) శ్రీమతి అర్చన జితేష్ మెహతా (దరఖాస్తుదారు), శ్రీ జితేష్ మెహతా, ఇంటి పేరు 5-79/1, ఫ్లాట్ నంబర్ 302, శ్రీ సాయి లక్ష్మీ రెసిడెన్సీ, కర్ణాటక బ్యాంక్ దగ్గర, బుద్ధా నగర్, మేడిపల్లి, ఉప్పల్, తెలంగాణ-500 039. ఇక్కడ కూడా: శ్రీమతి అర్చన జితేష్ మెహతా, ఇంటి పేరు 67-5/A, అర్బన్ బ్యాంక్ రోడ్, హెడ్ పోస్ట్ ఆఫీస్, కర్నూల్, ఆంధ్రప్రదేశ్ 518 001. శ్రీమతి అర్చన జితేష్ మెహతా, కాగ్నిజెంట్, ప్రాసెస్ స్పెషలిస్ట్- 366808, ఫ్లాట్ నంబర్ 129 నుండి 132, I & II అంతస్తు, DLF భవనం గచ్చిబౌలి, హైదరాబాద్, తెలంగాణ-500 032. శ్రీమతి అర్చన జితేష్ మెహతా, ప్లాట్ నంబర్ 250P, మిడిల్ పార్ట్‌లోని ఇం. నం. 157, 163, 164, 165, 166 &167, TPS కృష్ణా నగర్, ఫేజ్-I, గోదుమకుంట గ్రామం & G.P, కీసర మండలం, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా, తెలంగాణ 500 084. **Loan A/c No: 710500014265 DN Date : 13.06.2025** | మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా,కీసర మండలం, "TPS కృష్ణ నగర్ ఫేజ్-I, గోధుమకుంట గ్రామం మరియు గ్రామపంచాయతీ, రెసిడెన్షియల్ ఇండిపెండెంట్ హౌస్ ప్లాట్ నెం. 250 భాగం (మధ్య భాగం), 120 చదరపు గజాలు లేదా 100.32 చదరపు మీటర్లు (360 చదరపు గజాలలో) ప్లింత్ ఏరియా 900 చదరపు గజాలతో సహా. (గ్రౌండ్ ఫ్లోర్‌లో అడుగులు) సర్వే నెం. 157, 163, 164, 165, 166 & 167, శ్రీమతి అర్చన జితేష్ మెహతాకు చెందిన S.R.O కీసర కింద, సేల్ డీడ్ డాక్యుమెంట్ నం. 18425/2019 తేదీ: 28.10.2019 ద్వారా నమోదు చేయబడింది మరియు సరిహద్దు: ఉత్తరం: ప్లాట్ నం. 250 భాగం (ఉత్తరం వైపు), దక్షిణం: ప్లాట్ నం. 250 భాగం (దక్షిణం వైపు), తూర్పు: ప్లాట్ నం. 229, పడమర: రోడ్డు. | రూ. 30,84,442.48 క్రింద వివరించిన విధంగా 12.06.2025 నాటికి + వడ్డీ + చెల్లింపు జరిగే వరకు చెల్లించాల్సిన అన్ని ఇతర ఛార్జీలు |
| 15 | శ్రీమతి లంకా చంద్రకళ (దరఖాస్తుదారు), W/o S.D. వినయ్ చంద్, ఫ్లాట్ నం. 302, 3వ ఫ్లోర్ ఇం.నం. 12-2-417/25 &26, మేఘనా మార్వెల్, శారద నగర్ కాలనీ, గుడిమల్కాపూర్, మెహిదీపట్నం, హైదరాబాద్, తెలంగాణ- 500 028. ఇంకా ఇక్కడ: శ్రీమతి లంకా చంద్రకళ, సరోజినీదేవి కంటి ఆసుపత్రి, స్టాఫ్ నర్సు, మెహిదీపట్నం, హైదరాబాద్, తెలంగాణ- 500 028. **Loan A/c Nos: 710300000013, 710300008035, 710300010488 DN Date : 13.06.2025** | తెలంగాణలోని హైదరాబాద్‌లోని గుడిమల్కాపూర్‌లోని శారద నగర్‌లో ఉన్న శ్రీమతి ఎల్ చంద్రకళకు చెందిన సేల్ డీడ్ డాక్యుమెంట్ ద్వారా నమోదు చేయబడి నం. 1369/2011 తేదీ: 30.03.2011 మేఘన మార్వెల్ యొక్క మూడవ అంతస్తులోని 302 నంబర్ రెండు బెడ్‌రూమ్‌ల ఫ్లాట్ యొక్క భాగం మరియు పార్సిల్, 1150 చదరపు అడుగులు (సాధారణ ప్రాంతాలతో సహా) మరియు కార్ పార్కింగ్ కోసం 100 చదరపు అడుగులు, 900 చదరపు గజాల మొత్తం భూమిలో 45 చదరపు గజాల లేదా 3762 చదరపు మీటర్ల విస్తీర్ణంలో లేదా 752 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఉన్న భూమితో సహా, సర్వే నంబర్లు 92, 93, 95 &104లోని ప్లాట్ నంబర్లు 25 & 26లోని మునిసిపల్ నంబర్లు 12-2-417/25 & 12-2-417/26, మరియు దీని సరిహద్దులు: భూమికి సరిహద్దులు: ఉత్తరం: 40' వెడల్పు రోడ్డు, దక్షిణం: ప్లాట్ నెం. 28, 29 & 27, తూర్పు: ప్లాట్ నెం. 24, పశ్చిమం: పొరుగువారి ఆస్తి, ఫ్లాట్‌కు సరిహద్దులు ఉత్తరం: మెట్లు %డ౨% వైడ్ కారిడార్, దక్షిణం: ఓపెన్ టు స్కై, తూర్పు: ఆకాశానికి తెరవండి, పశ్చిమం: ఓపెన్ టు స్కై | రూ. 35,25,026.14 క్రింద వివరించిన విధంగా 13.06.2025 నాటికి + వడ్డీ + చెల్లింపు జరిగే వరకు చెల్లించాల్సిన అన్ని ఇతర ఛార్జీలు |
| 16 | 1) శ్రీ మొహమ్మద్ ముజాహిద్ (దరఖాస్తుదారు), శ్రీ అబ్దుల్ ఖదీర్, ఇంటి నంబర్ 4-2-137/2, వతన్ బాగ్, జహీరాబాద్- 502 220. అలాగే శ్రీ మొహమ్మద్ ముజాహిద్, న్యూ డైమండ్ టెక్స్‌టైల్స్, టెలి ఎక్స్‌ఛేంజ్ మెయిన్ రోడ్ ఎదురుగా, జహీరాబాద్, తెలంగాణ- 502 220. ఐసో శ్రీ మొహమ్మద్ ముజాహిద్, ఫ్లాట్ నంబర్ 202, 2వ అంతస్తు, ఎంసిహెచ్ నంబర్ 10-2-317/21, స్ప్లెండర్ రెసిడెన్షియల్ బిల్డింగ్ కాంప్లెక్స్, విజయ్ నగర్ కాలనీ, హైదరాబాద్-500 057. 2) శ్రీమతి ఫిర్దోస్ అయేష్, ఇంటి నంబర్. 4-2-137/2, వతన్ బాగ్, జహీరాబాద్-502 220 శ్రీమతి ఫిర్దోస్ అయేష్ వద్ద కూడా, ఫ్లాట్ నెం. 202, 2" అంతస్తు, %వీజ౦% నెం. 10- 2-317/21, స్ప్లెండర్ రెసిడెన్షియల్ బిల్డింగ్ కాంప్లెక్స్, విజయ్ నగర్ కాలనీ, హైదరాబాద్-500 057. **Loan A/c No:710500001619 DN Date : 13.06.2025** | షెడ్యూల్ ఎ: హైదరాబాద్‌లోని విజయనగర్ కాలనీలో, హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న MCH నంబర్ 10-2-317121 ప్రాంగణంలో ఉన్న 1000 చదరపు గజాల విస్తీర్ణంలో 836.10 చదరపు మీటర్లకు సమాన నివాస ఆస్తి యొక్క భాగం మరియు పార్సిల్ మరియు వీటి సరిహద్దులు: భూమికి సరిహద్దులు: ఉత్తరం: 40' వెడల్పు రోడ్డు, దక్షిణం: ప్లాట్ నంబర్ 8, తూర్పు: ప్లాట్ నంబర్ 10, పశ్చిమం: ప్లాట్ నంబర్ 12. షెడ్యూల్ బి: హైదరాబాద్‌లోని విజయనగర్ కాలనీలో ఉన్న MCH నంబర్ 10-2-317121 (ప్రాంగణంలో హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (SPLENDOUR నివాస భవన సముదాయం నిర్మిస్తున్న ఆస్తి) పరిధిలో, శ్రీ మొహమ్మద్ ముజాహిద్, శ్రీ అబ్దిల్ ఖదీర్ పేరుపై 21.06.2012 తేదీ నాటి సేల్ డీడ్ డాక్యుమెంట్ నంబర్ 2371/2012 ద్వారా 2వ అంతస్తులో డిస్టింక్ట్ నంబర్ 202ను కలిగి ఉన్న నివాస యూనిట్, 1091 చదరపు అడుగుల స్తంభ వైశాల్యంతో, RCC పిల్లర్ మరియు రూఫ్ కార్ పార్కింగ్‌తో కూడిన సాధారణ ప్రాంతాలతో పాటు మొత్తం 1000 చదరపు గజాల విస్తీర్ణంలో 46 చదరపు గజాల భూమికి సమానమైన విభజించబడని వాటాతో సహా 836.10 చదరపు మీటర్లకు సమానం మరియు ఫ్లాట్ సరిహద్దులుగా: ఉత్తరం: ఓపెన్ టు స్కై, దక్షిణం: ఓపెన్ టు స్కై, తూర్పు: ఓపెన్ టు స్కై, పశ్చిమం: కారిడార్. | రూ. 17,76,076.15 క్రింద వివరించిన విధంగా 12.06.2025 నాటికి + వడ్డీ + చెల్లింపు జరిగే వరకు చెల్లించాల్సిన అన్ని ఇతర ఛార్జీలు |
| 17 | శ్రీ వాక గోపయ్య (దరఖాస్తుదారు), తండ్రి రత్తాలు, ఫ్లాట్ నం. G2, K N R రెసిడెన్సీ, ప్లాట్ నం. 105, రోడ్ నం. 6, KRCR కాలనీ, బాచుపల్లి, హైదరాబాద్, తెలంగాణ- 500 090. అలాగే ఇక్కడ: శ్రీ వాకా గోపయ్య, పేపర్ బోట్ టెక్నాలజీస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, ప్రాజెక్ట్ మేనేజర్, గచ్చిబౌలి, హైదరాబాద్, తెలంగాణ- 500 032. అలాగే శ్రీ వాకా గోపయ్య, ఫ్లాట్ నం. 501, 5వ అంతస్తు, ప్రైమార్క్ ఎకొనెస్ట్, గుండ్లపోచంపల్లి గ్రామం, మేడ్చల్ మండలం, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, తెలంగాణ- 500 009. **Loan A/c No:7001020003331 DN Date : 13.06.2025** | షెడ్యూల్ ఎ: తెలంగాణ, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, మేడ్చల్ మండలం, గుండ్లపోచంపల్లి గ్రామంలోని సర్వే నంబర్ 509/3 (నోటిఫికేషన్ 509/U, 509/RUU మరియు 509/RU ప్రకారం)లో Ac 5.00 Gnts వ్యవసాయ భూమి మరియు సరిహద్దులు: ఉత్తరం: 40'-0" వెడల్పు రోడ్డు, దక్షిణం: సర్వే నంబర్ 365లో ల్యాండ్, తూర్పు: J.K. అగ్రి జెనెటిక్స్ లిమిటెడ్ యొక్క సర్వే నంబర్ 509/2లోని భూమి, పశ్చిమం: అప్పారెల్ ఎక్స్‌పోర్ట్ పార్క్ యొక్క సర్వే నంబర్ 509/1లోని భూమి షెడ్యూల్ బి: మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, మేడ్చల్ మండలం, గుండ్ల పోచంపల్లి గ్రామంలోని సర్వే నంబర్లు 509/U, 509/RUU మరియు 509/RUలలో శ్రీ వంగ గోపయ్య పేరుపై సేల్ డీడ్ డాక్యుమెంట్ నం. 15042/2024 తేదీ 09.12.2024 ద్వారా "ప్రైమార్క్ ఎకొనెస్ట్" ఏడవ అంతస్తులోని రెసిడెన్షియల్ ఫ్లాట్ నంబర్ 510, 1850 చదరపు అడుగుల (సాధారణ ప్రాంతం మరియు కార్ పార్కింగ్‌తో సహా) బ్లాక్ Bలో 64 చదరపు గజాల భూమిలో విభజించబడని వాటాతో పాటు. మొత్తం 22,186.18 చదరపు గజాల విస్తీర్ణంలో ఓపెన్ ల్యాండ్ మరియు సరిహద్దులు: ఉత్తరం: ఓపెన్ టు స్కై, దక్షిణం: ఓపెన్ టు స్కై, తూర్పు: ఓపెన్ టు స్కై, పశ్చిమం: కారిడార్ | రూ. .95,46,871.43 క్రింద వివరించిన విధంగా 12.06.2025 నాటికి + వడ్డీ + చెల్లింపు జరిగే వరకు చెల్లించాల్సిన అన్ని ఇతర ఛార్జీలు |
| 18 | శ్రీ జల్లంకి నాగరాజు (ప్రాథమిక దరఖాస్తుదారు) S/o. శ్రీ. జె. ఈశ్వరయ్య, హెచ్.నెం. 1-9-252/9/941, ఫ్లాట్ నెం. 1 తూర్పు, పార్సిగుట్ట, రాంనగర్, హైదరాబాద్, తెలంగాణ - 500044. అలాగే ఇక్కడ: శ్రీ జల్లంకి నాగరాజు ఇండియన్ రైల్వేస్ క్లాస్ I, II మరియు III సౌత్ సెంట్రల్ రైల్వే, రైల్‌నిలయం, హైదరాబాద్, తెలంగాణ-500025. అలాగే ఇక్కడ: ప్లాట్ నెం. 79లో శ్రీ జల్లంకి నాగరాజు ఇల్లు, సాహితీ హరిహర ఎన్‌క్లేవ్ గోధుమకుంట గ్రామం, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, గోధుమకుంట కింద, జీపీ కీసర మండలం, తెలంగాణ-501 301. **Loan A/c No: 710500016247 DN Date 17.06.2025** | మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, కీసర మండలం, గోధుమకుంట గ్రామం వద్ద శ్రీ జల్లంకి నాగరాజు పేరుపై 24.12.2020 తేదీ నాటి సేల్ డీడ్ డాక్యుమెంట్ నంబర్ 8032/2020 సర్వే నెం. 96లో రెవెన్యూ సర్వే నెం. 96/అ/1/ఆ, 96/అ/2/ఆ, 96/అ/3/ఆ 96/అ/4/ఆ 96/అ/1 /ఇ, 96/అ/2/ఆ, 96/అ/3/ఆ, & 96/అ/4/ఇ), "సాహితీ హరిహర ఎన్‌క్లేవ్" ప్లాట్‌లోని నివాస గృహం నం. 79, 148.0 చ. గజాలు, లేదా 123.72 చ.మీ., (ప్లింత్ ఏరియా 1190.0చ. అడుగులతో సహా. (గ్రౌండ్ ఫ్లోర్‌లో), మరియు దీని సరిహద్దు: ఉత్తరం: ప్లాట్ నెం.78, దక్షిణం: పొరుగువారి భూమి, తూర్పు: 30' వెడల్పు గల రోడ్డు, పడమర: ప్లాట్ నెం. 80. | రూ. 39,89,375.90 క్రింద వివరించిన విధంగా 17.06.2025 నాటికి + వడ్డీ + చెల్లింపు జరిగే వరకు చెల్లించాల్సిన అన్ని ఇతర ఛార్జీలు |
| 19 | శ్రీమతి ముత్యాల మాధవి అమర్నాథ్ (దరఖాస్తుదారు), ఫ్లాట్ నం. 11-1-270, 5వ అంతస్తు, 501, ప్రీతి అపార్ట్‌మెంట్లు, మైలార్‌గడ్డ, సికింద్రాబాద్, తెలంగాణ-500061. అలాగే ఇక్కడ: శ్రీమతి ముత్యాల మాధవి అమర్నాథ్ త్రిష ఏజెన్సీస్, 2-3-527/2, గ్రౌండ్ ఫ్లోర్, P.v.కాలనీ, సికింద్రాబాద్-500003. అలాగే: శ్రీమతి ముత్యాల మాధవి అమర్నాథ్ ఫ్లాట్ నం. 104, 1వ అంతస్తు, సీతా దేవి ఆర్కేడ్, హెచ్.నెం. 12-10- 295,296,297, సీతాఫల్‌మండి, సికింద్రాబాద్- 500061. **Loan A/c Nos: 710500008620 , 710500015933 DN Date : 17.06.2025** | సికింద్రాబాద్‌లోని సీతాఫల్‌మండి వద్ద ఉన్న శ్రీమతి ఎం.ఎ. మాధవికి చెందిన, సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం. 1457/2017 తేదీ 06.06.2017 ద్వారా "సీతా దేవి ఆర్కేడ్" భవనంలోని 1వ అంతస్తులోని రెసిడెన్షియల్ ఫ్లాట్ నెం. 104 యొక్క భాగం (12-10-295 నుండి 297/104 వరకు అంచనా వేయబడింది) 860 చదరపు అడుగుల నిర్మాణ ప్రాంతం (సాధారణ ప్రాంతాలతో సహా) మరియు విభజించబడని వాటా 20 చదరపు గజాలు 18.39 చదరపు మీటర్లు, మొత్తం 440 చదరపు గజాలలో, మరియు సరిహద్దులు: ప్లాట్ కోసం సరిహద్దులు: ఉత్తరం: పొరుగువారి ఇల్లు, దక్షిణం: రోడ్డు, తూర్పు: పొరుగువారి ఇల్లు, పడమర: రోడ్డు. ఫ్లాట్ సరిహద్దులు ఉత్తరం: ఓపెన్ టు స్కై,, దక్షిణం: ఫ్లాట్ నం. 103, తూర్పు: ఓపెన్ టు స్కై,, పడమర లిఫ్ట్, కారిడార్ & మెట్లు | రూ. 24,84,629.61 క్రింద వివరించిన విధంగా 17.06.2025 నాటికి + వడ్డీ + చెల్లింపు జరిగే వరకు చెల్లించాల్సిన అన్ని ఇతర ఛార్జీలు |
| 20 | 1 ) శ్రీ మోహన్ పోలేపాక (ప్రాథమిక దరఖాస్తుదారు) S/o. శ్రీ పోలేపాక సుదర్శనం ఫ్లాట్ నం. 404, ఎస్.ఆర్.హెచ్. టవర్స్, హెచ్. నం. 12-7-134/427 & 428, ఆంజనేయ నగర్, మూసాపేట్, హైదరాబాద్, తెలంగాణ-500018. అలాగే: శ్రీ మోహన్ పోలేపాక ISS ఇంటిగ్రేటెడ్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్, B- 4, రోడ్ నం. 7, విక్రమ్‌పురి కాలనీ, హెడ్ ఇండియా రిసోర్స్ సెంటర్, సికింద్రాబాద్, హైదరాబాద్- 500009. అలాగే: శ్రీ మోహన్ పోలేపాక ఫ్లాట్ నం. 28, వెదిరి టౌన్‌షిప్, సై. నం. 182 & 189, R N D లాబొరేటరీస్ వెనుక వైపు , అమీన్‌పూర్, పటాన్‌చెరు, హైదరాబాద్, అమీన్‌పూర్, తెలంగాణ- 502032. **Loan A/c Nos: 710500000777 , 710500003607 DN Date : 17.06.2025** | మెదక్ జిల్లా, అమీన్‌పూర్, పటాన్‌చెరు మండలం మరియు MPP, ZPP మెదక్ సంగారెడ్డి వద్ద, జిల్లా రిజిస్ట్రార్ పరిధిలో మెదక్ సంగారెడ్డి మరియు ఉప జిల్లా, సంగారెడ్డి అమీన్‌పూర్ గ్రామంలో ప్లాట్ నంబర్ 28లో, సర్వే నంబర్లు 182 నుండి 189 వరకు, 222 చదరపు గజాలు, QR 185.59 చదరపు మీటర్లు, గ్రౌండ్ ఫ్లోర్‌లో 1240 చదరపు అడుగుల ప్లింత్ వైశాల్యం, మొదటి అంతస్తులో 1292 చదరపు అడుగుల ప్లింత్ వైశాల్యం మరియు రెండవ అంతస్తులో 1292 అడుగుల ప్లింత్ వైశాల్యంతో నిర్మించిన ఇంటి మొత్తం, అంటే మొత్తం ప్లింత్ వైశాల్యం 3824 చదరపు అడుగులు. RCC తో కప్పబడిన పైకప్పు, మరియు సరిహద్దులు: ఉత్తరం: 40'-0" వెడల్పు రోడ్డు, దక్షిణం: ప్లాట్ నం. 16, తూర్పు: ప్లాట్ నం. 27, పశ్చిమం: 40'-0" వెడల్పు రోడ్డు. | రూ. 45,08,912.74 క్రింద వివరించిన విధంగా 17.06.2025 నాటికి + వడ్డీ + చెల్లింపు జరిగే వరకు చెల్లించాల్సిన అన్ని ఇతర ఛార్జీలు |
| 21 | 1) శ్రీ మద్ది మడుగు మణిధర్ (ప్రాథమిక దరఖాస్తుదారు) S/o. మద్ది మడుగు పాల్మన్ H. నం. 127/14, RGK కాలనీ, అహ్మద్‌గూడ, హైదరాబాద్, తెలంగాణ 501301. ఇక్కడ కూడా: శ్రీ మద్ది మడుగు మణిధర్ పేపర్ బోట్ టెక్నాలజీస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, PBT289, 5వ ఫ్లోర్, శాంత శ్రీ రామ్ బిల్డింగ్, గచ్చిబౌలి, హైదరాబాద్, తెలంగాణ- 500032. అలాగే: శ్రీ మద్ది మడుగు మణిధర్ ఫ్లాట్ నం.302, 3వ ఫ్లోర్, ప్లాట్ నం. 126, మరియు ప్లాట్ నెం.127 SP, వెంకట రమణ పురం లేఅవుట్, Z S హౌమ్స్, R R జిల్లా, Sy. నం.13 పార్ట్, పర్వతపూర్ గ్రామం, మేడిపల్లి మండలం, పీర్జాదిగూడ మునిసిపాలిటీ, హైదరాబాద్, తెలంగాణ-500039. **Loan A/c No: 7001020002440 DN Date : 19.06.2025** | **భూమి ఆస్తి షెడ్యూల్:** మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, ఓపెన్ మేడిపల్లి మండలం, పీర్జాదిగూడ మునిసిపల్ కార్పొరేషన్, పర్వతపూర్ గ్రామం, సర్వే నెం. 13 పార్ట్‌లో సాలార్‌జంగ్ కాంచా, 'వెంకట రమణ పురం లేఅవుట్' ప్లాట్ నెం. 126, 264 చదరపు గజాలు మరియు ప్లాట్ నెం. 127 దక్షిణ భాగం, 102.66 చదరపు గజాలు. మొత్తం 366.66 చదరపు గజాలు లేదా 306.56 చదరపు మీటర్లు, మరియు దీని సరిహద్దులు: ఉత్తరం: ప్లాట్ నెం. 127 ఉత్తర భాగం, దక్షిణం: ప్లాట్ నెం. 125, తూర్పు: 30' వెడల్పు గల రోడ్డు. పశ్చిమం: ప్లాట్ నెం. 117 & 116. **ఫ్లాట్ ఆస్తి షెడ్యూల్:** మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, మేడిపల్లి మండలం, పీర్జాదిగూడ మునిసిపల్ కార్పొరేషన్ కింద, సాలార్‌జంగ్ కాంచా 'వెంకట రామనపురం లేఅవుట్', పర్వతపూర్ గ్రామం వద్ద శ్రీ పసుమర్తి గోపీకృష్ణ పేరు మీద రిజిస్టర్డ్. వైడ్ సేల్ డీడ్ డాక్ నం. 5623/2024 తేదీ 18.06.2024 "ZS హౌమ్స్" యొక్క మూడవ అంతస్తులోని రెసిడెన్షియల్ ఫ్లాట్ నెం. 302, సాధారణ ప్రాంతం మరియు కార్ పార్కింగ్ ప్రాంతంతో సహా 1170 చదరపు అడుగుల పునాది ప్రాంతంతో, కలిసి 36.66 చదరపు గజాలు లేదా 30.64 చదరపు మీటర్ల భూమిలో విభజించబడని వాటాతో మొత్తం 366.66 చదరపు గజాలలో లేదా ప్లాట్ నెం. 126 & 127లో 306.56 చదరపు మీటర్లు, సర్వే నెం. 13 పార్ట్‌లో, మరియు సరిహద్దులు: ఉత్తరం: ఓపెన్ టు స్కై, దక్షిణం: ఓపెన్ టు స్కై, తూర్పు: ఓపెన్ టు స్కై, పడమర: 6'-6" వెడల్పు కారిడార్, మెట్లు & లిఫ్ట్ | రూ. 66,45,389.31 క్రింద వివరించిన విధంగా 19.06.2025 నాటికి + వడ్డీ + చెల్లింపు జరిగే వరకు చెల్లించాల్సిన అన్ని ఇతర ఛార్జీలు |

తేది: 10.07.2025
ప్రదేశం: హైదరాబాద్
సం/- అధీకృత అధికారి
ఎల్ఐసి హౌజింగ్ ఫైనాన్స్ లిమిటెడ్


## తక్కువ ఖర్చుతో బ్యాటరీ సైకిల్

### విద్యార్థి సిద్ధూకు పవన్ ప్రశంసలు

### లక్ష రూపాయాల నజరానా అందచేత

అమరావతి,జులై10(సాక్షి): అతి తక్కువ ఖర్చుతో, బ్యాటరీతో నడిచే సైకిల్‌ను రూపొందించిన విజయనగరం జిల్లాకు చెందిన ఇంటర్ విద్యార్థి రాజాపు సిద్ధూని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ప్రత్యేకంగా అభినందించారు. వినూత్న ఆలోచనతో సరికొత్త ఆవిష్కరణకు రూపం ఇచ్చిన సిద్ధూ గురించి సామాజిక మాధ్యమాల ద్వారా తెలుసుకున్న పవన్.. అతణ్ని మంగళగిరిలోని తన క్యాంపు కార్యాలయానికి పిలిపించుకుని మాట్లాడారు. అతని ఆలోచనలు తెలుసుకుని అబ్బురపడ్డారు. సిద్ధూ రూపొందించిన గ్రాసరీ గురూ వాట్సప్ సర్వీస్ బ్రోచర్ చూసి ప్రత్యేకంగా అభినందించారు. అతని ఆలోచనలకు మరింత పదును పెట్టాలని ఆకాంక్షిస్తూ రూ.లక్ష ప్రోత్సాహకం అందించారు.
ఆ సైకిల్‌పై సిద్ధూని కూర్చోబెట్టుకొని నడిపారు. సిద్ధూది విజయనగరం జిల్లాలోని జాడవారి కొత్తవలస గ్రామం.

## ప్రభుత్వ పథకాల అమలు బాధ్యత ప్రభుత్వ ఉద్యోగులదే

– ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి

ఆర్మూర్ సాక్ష్యం న్యూస్ జూలై 10:
ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను పేద ప్రజలకు అందేలా చూసే బాధ్యత ప్రభుత్వ ఉద్యోగుల దేనని ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి ఆదేశించారు.గురువారం మాక్లూర్ మండలం మదన్ పల్లి గ్రామంలో పలు అభివృద్ధి పనులలో భాగంగా బోరు వేల్ పనులు ప్రారంభించారు. అనంతరం వన మహోత్సవ కార్యక్రమంలో చెట్లు నాటి, గ్రామంలో పలు సమస్యలను ఇంచార్జి



కార్యదర్శి సుప్రియ ను అడిగితెలుసుకోవడంజరిగింది.మాక్లూర్ రైతు వేదికలో 71మందికి కళ్యాణ లక్ష్మి షాధిముబరక్ చెక్కులను లబ్ధిదారులకు అందజేయడం జరిగింది. అనంతరం ఎంపిడివో కార్యాలయంలో అధికారులతో సమీక్ష సమావేశంలో పాల్గొని, ఇరిగేషన్ భూములను గుర్తించాలని,కబ్జాయిన భూములపై ఉక్కు పాదం మోపాలని, చెరువుల దగ్గర బఫర్ జోన్ లో నిర్మాణాల కట్టడాలకు అనుమతి ఇవ్వకూడదని, చెరువులకబ్జా కాకుండా చూసే బాధ్యత అధికారులదని, ఇందిరమ్మ లబ్ధిదారులు కొందరు ఎందుకు కట్టుకోవడం లేదని వారికి కట్టుకునేలా ప్రోత్సహించాలని అందించాలని ఆయన ఆదేశించారు. లబ్ధిదారులకు ఇసుక అందుబాటులో ఉండే విధంగా చూడాలని,వర్ష కాలం సీజనల్ వ్యాధులు రాకుండా డ్రైనేజీలు గాని పరిసరాలు గాని పరిశుభ్రత ఉంచే బాధ్యత గ్రామస్థాయి అధికారులు ఎప్పటికప్పుడు పరిశుభ్రత పాటిస్తూ ఉండాలని, వర్షాలకు పురాతన ఇల్లు ఉన్నవారు వాటిని ఖాళీ చేయించాలని ముందస్తు నోటీసులు ఇవ్వాలని అధికారుల కు సూచించారు. అక్రమ మైనింగ్ జరగకుండా నిరంతరం నిఘా వేస్తూ పోలీస్ రెవెన్యూ అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి ఆదేశించారు.

## కమిషనర్ ఏకపక్ష వైఖరికి నిరసనగా బిజెపి మున్సిపల్ ముట్టడి

ఆర్మూర్ సాక్ష్యం న్యూస్ జూలై 10:
ఆర్మూర్ మున్సిపల్ కమిషనర్ ఏకపక్ష వర్కర్ నిరసిస్తూ గురువారం బిజెపి నాయకులు మున్సిపల్ ముట్టడి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి పట్టణ అధ్యక్షుడు మందుల బాలు మాట్లాడుతూ ఆర్మూర్ మున్సిపల్ కమిషనర్ గత కొన్ని రోజులుగా పూర్తిగా కాంగ్రెస్ పార్టీ నాయకుడిగా, మారినందుకు వారికి పుష్పగుచ్ఛం, పట్టు శాలువ తో సత్కరించి నిరసన తెలిపేందుకు మున్సిపల్ ముట్టడి చేశామని అన్నారు.గత కొన్ని రోజులుగా ఆర్మూర్ మున్సిపల్ కమిషనర్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి అన్ అఫీషియల్ గా ప్రోసిడింగ్ ఇస్తూ పూర్తిగా కాంగ్రెస్ నాయకుడిగా వ్యవహరిస్తున్నారని ఎద్దేవా చేశారు. కమిషనర్ కండువలేని నాయకుడిగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ నాయకులకు తొత్తుగా మారినప్పుడు కమిషనర్ పదవి ఎందుకని ఈ సందర్భంగా వారు ప్రశ్నించారు. గ్రేడ్ వన్ స్థాయి ని మరిచి ఒక పార్టీకి కార్యకర్తగా మారినందుకు ఈరోజు భారతీయ జనతా పార్టీ ఆర్మూర్ పట్టణ శాఖ నాయకులు మున్సిపల్ కార్యాలయానికి వెళ్లి మున్సిపల్ కమిషనర్ గారికి పుష్పగుచ్ఛం, పట్టుశాలువతోసత్కరించుదామని వెళితే అక్కడ మున్సిపల్ కమిషనర్ 11 గంటల సమయం అయినా







కార్యాలయంలో లేకపోవడం వలన కమిషనర్ కూర్చునే కుర్చీకి వినతి పత్రం ఇచ్చి నిరసన తెలుపడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ నాయకుడిగా మారాలనుకుంటే వెంటనే పదవికి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీ నాయకుడిగా మారాలని, ఏకపక్ష నిర్ణయాలతో ఆర్మూర్ మున్సిపాలిటీలోని రాజకీయ పార్టీలలో చిచ్చు పెట్టి విద్వేషాలు రెచ్చగొడుతున్నారని ఆరోపించడం జరిగింది. జిల్లా అడిషనల్ కలెక్టర్ కి కూడా ఫిర్యాదు చేసి తగిన చర్యలు తీసుకోవాలని వినతి పత్రం ఇవ్వడం జరుగుతుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు చెప్పినట్టుగా నోటీసులు ఇస్తున్నారని వారి సామాజిక వర్గానికి సంబంధించిన నాయకులు మాత్రమే ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా జోక్యం చేస్తున్నారని పంపించడం జరిగింది. ఇకనైనా ఏకపక్ష నిర్ణయాలు, ఒంటెద్దు పోకడలను ఆపాలని ఈ సందర్భంగా హెచ్చరించారు.కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శులు గుగులోత్ తిరుపతి నాయక్,కందేశ్ ప్రశాంత్, ఉపాధ్యక్షులు దొండి ప్రకాష్, పాన్ శీను, చిన్ రెడ్డి, పసుపుల సాయి, సీనియర్ నాయకులు పులి యుగేందర్, పిట్ల శ్రీధ, మీసాల రాజేశ్వర్, శివ, కార్యదర్శులు ప్రసన్న గౌడ్, పోచంపాడ శీను, కుమార్, నవీన్, బీజేవైఎం నాయకులు ఉదయ్ గౌడ్, భరత్, గోపి, మధు, మనీ, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గురువు మరియు జీవితం విడదీయరానివి: గురుదేవ్ శ్రీ శ్రీ రవిశంకర్

సాక్ష్యం న్యూస్ హైదరాబాద్
ఒక సన్యాసి కథ.హొసన్యాసి ఒక గ్రామం గుండా నడుస్తూ వెళ్తున్నాడు. ఒక ఇంట్లో ఒక తల్లి తన కుమారుడిని అరుస్తోంది ం "రామా! ఇంకెంతకాలం నిద్రపోతావు?హొనిద్ర లే ఇంక! " .హొగతం గురించి, భవిష్యత్తు గురించి ఆలోచిస్తూ ఉన్న అతని మనస్సు ఒక్కసారిగాహొవర్తమాన క్షణానికి మళ్లింది.అదే క్షణంలో అతను ఆత్మజ్ఞానాన్ని పొందాడు. అజ్ఞాన నిద్ర నుండి ఆయన మేల్కొన్నాడు. అప్పటినుంచి ఆయన మళ్ళీ ఎప్పుడూహొఅజ్ఞానం లోకి జార లేదు.

మనసులో మెదులుతున్న ఫిర్యాదులు, విలాపాల నుండి మేల్కొనే సంకేతాలను ప్రకృతిహొమనకు ఎన్నోసర్లుహొఇస్తుంది. జ్ఞానాన్ని మేల్కొల్పడానికి గురు పూర్ణిమహొఒక సందర్భం. మీరు జీవితాన్ని గౌరవించినప్పుడు, కృతజ్ఞత ఉన్నప్పుడు,హొఫిర్యాదులు ఆగిపోతాయి.

గురు తత్త్వాన్ని గౌరవించడం

మీరు ఒక అద్భుతమైన అస్తిత్వం ం బిలియన్లహొకొద్దీ కణాలు నిరంతరం పుట్టి కరిగిపోతూ ఉంటాయి,హొప్రతి ఒక్కదానికి తన స్వంత లయతోహొఉంటుంది . మీరు మీ శరీరంలో ఒక పెద్ద నగరాన్ని నిర్వహిస్తున్నారు ం ఇది తేనెటీగల తోటలా ఉంటుంది, వేలాది తేనెటీగలు ఒక రాణి చుట్టూ తిరుగుతుంటాయి. రాణి అదృశ్యమైతేహొ తోట మొత్తం కూలిపోతుంది.

అదే విధంగా,కేంద్రం లో ఆత్మ ఉంది – స్వీయ, దైవిక లేదా గురు సూత్రం. దైవం, ఆత్మ,హొగురువు మధ్య విభజన లేదు. వారందరూ జీవితపు తేనెటీగల గుంటలోని రాణి తేనెటీగలలాగా ఒకటిగా ఉన్నారు, మనల్ని కలిపి ఉంచుతారు. గురు తత్త్వం అమాయకమైనది, తెలివైనది, గౌరవప్రదమైనది, కానీ పూర్తిగా వినయపూర్వకమైనది, పిల్లవాడిలా.హొ

గురువును గౌరవించడం అంటే జీవితాన్ని గౌరవించడం. అదే గురు పూర్ణిమ సారాంశం.హొఒక టీచర్ మీకు సమాచారం ఇస్తాడు. ఒక గురువు మీలోని ప్రాణశక్తిని మేల్కొల్పుతారు. ఒక గురువు మిమ్మల్ని జ్ఞానంతో నింపడు. ఆయన దానినిహొమీరు అనుభవించేలా చేస్తాడు. జ్ఞానానికి జీవితానికి మధ్య పూర్తి ఏకీకరణ తీసుకొస్తారు.

మీ జీవితంలోని జ్ఞానమే మీ గురువు. మీరు ఎక్కడ తప్పు చేశారో, ఏది సరైనదో జీవితం ఇప్పటికే మీకు చాలా నేర్పింది. మీరు ఎప్పటికప్పుడు ఈ జ్ఞానాన్ని వెలుగులోకి తీసుకురావాలి. ఈ జ్ఞానాన్ని గురించి అవగాహన లేకుండా మీరు మీ జీవితాన్ని గడుపుతుంటే, మీరు గురు తత్త్వాన్ని గౌరవించడం లేదుహొఅని అనుకోవచ్చు.

గురు పూర్ణిమ అనేది అన్వేషకుడికి నూతన సంవత్సరం.హొమీరు జీవితంలో ఎంత ఎదిగారు, మీరు ఎంత స్థిరంగా ఉన్నారో వార్షిక రిపోర్ట్ కార్డును పరిశీలించాల్సిన సమయం



ఇది.హొమనం మళ్ళీ మళ్ళీ జ్ఞానం వైపు తిరిగి రావాలిబీహొమన మేధస్సు జ్ఞానంలో తడిసిపోవాలి. అదే నిజమైన సత్సంగం. సత్సంగం అంటే సత్యం యొక్క సహవాసం. మీలోని సత్యాన్ని మీరు పలకరించడమే సత్సంగం.

మీ ప్రతిభను గౌరవించండి.హొ

ఈ గురుపౌర్ణమికి మీరు తీసుకోవాల్సిన రెండవ అంశం ం మీరు పొందిన వరాలను ఉపయోగించాలి. మీరు బాగా మాట్లాడగలిగితే లేదా మంచి మేధస్సు ఉంటే, దానిని ఇతరుల ప్రయోజనానికి ఉపయోగించండి. మీరు ఎన్నో ఆశీర్వాదాలను పొందారు. అవి వినియోగించండి ం మీకు ఇంకా ఎక్కువ లభిస్తాయి.హొఇచ్చేవాడు అవిశ్రాంతంగా మీకు పుష్కలంగా ఇస్తున్నాడు,హొమీ నుండి ఎటువంటి గుర్తింపును కూడా కోరుకోవడం లేదు.

మాటల నుండి మౌనానికి ప్రయాణించండి.

మూడు స్థాయిల అవగాహన ఉన్నాయి ం మొదటిది మాటల స్థాయిలో, రెండవది భావాల స్థాయిలో,హొమూడవది నిశ్శబ్ద స్థాయిలో ఉంటుంది. సందేశం నిశ్శబ్దం ద్వారా అందించబడుతుంది. మీరు మార్గంలో ఎదుగుతున్న కొద్దీ, మీరు ఆలోచనా మనస్సు నుండి కృతజ్ఞతా భావనకు వెళతారు, కృతజ్ఞత ఆనందకరమైన నిశ్శబ్దానికి దారి తీస్తుంది.

గురువు ఒక సాక్షి భావం!

గురువును ఒక రూపం లేదా వ్యక్తిత్వంగా మాత్రమే చూడవద్దు. ఆ రూపానికి మించిన దివ్యతను చూడండి.హొనిస్సందేహంగా, గురువు ఓదార్పునిస్తాడు, కానీ గురువు అన్ని రకాల తెలివితేటలు, మనస్సులు, ఆలోచనలకు కూడా సాక్షి. మంచి, చెడు,హొసరియైనది, ఇది తప్పు అని కలుగచేసుకోరు.హొ

మంచి అనుభవాలు ఆనందాన్ని ఇచ్చాయి, చెడు అనుభవాలు లోతు ఇచ్చాయి. ఈ రెండింటినీ చూసే తత్త్వమే గురు తత్త్వం ం అది తటస్థంగా ఉంటూ, అన్ని గుణాలను అంగీకరిస్తుంది.

జీవితంలో తప్పించుకునే మార్గం లేదు. జ్ఞానం అంటే జీవితం నుండి తప్పించుకోవడం అని అనుకోకండి. జ్ఞానం అంటే దానిలో ఉండటం, ప్రతిదానికీ సాక్షిగా ఉండటం, తెలుతూ ఉండటం. మీరు చేయాల్సిందల్లా, మీరు మార్గంలోకి వచ్చిన తర్వాత, మీకు ఉత్తమమైనది మాత్రమే జరుగుతుందనిహొనమ్మకం ఉంచుకోవడం.

## చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలో నాలాపై యదేచ్ఛగా అక్రమ నిర్మాణాలు

### వెంటనే అధికారులు చర్యలు తీసుకొని అక్రమ నిర్మాణాలను తొలగించాలంటూ స్థానిక బిజెపి నాయకుల డిమాండ్

### ఇది ఇలాగే కొనసాగితే భవిష్యత్తులో చౌటుప్పల్ పట్టణం ముంపుకు గురికాక తప్పదు అంటున్న స్థానికులు

### 100 ఫీట్ల వెడల్పుతో ఓపెన్ నాలాను నిర్మిస్తే నే ఇది సాధ్యపడుతుందంటున్న ప్రజలు

చౌటుప్పల్ జూలై 10 (సాక్ష్యం):
చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని 13వ వార్డు వలిగొండ వెళ్లే మార్గంలో బఫర్ జోన్లో ఉన్న నాళాల్లో కబ్జాదారులు కబ్జా చేసి అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారు రోడ్డుకు ఎడమవైపున ఒక కబ్జా కోరు రాత్రికి రాత్రి నిర్మాణం చేపడుతుండడం విశేషం. కుడివైపున ఏకంగా షెడ్డు నిర్మాణం చేస్తున్న మరో కబ్జాకోరు.కోట్ల విలువ చేసే భూమి కావడంతో కొంతమంది పెద్దమనుషుల అండదండలతో కబ్జా చేస్తూ నిర్మాణాలు చేపడుతున్నారని స్థానికులు గుసగుసలాడుకుంటున్నారు. గతంలో ఇదే నాలాపై కల్వర్టు పై భాగాన కబ్జాదారులు యదేచ్ఛగా నాలాను పూడ్చి వేస్తూ మట్టిని పోస్తే స్థానికులు అధికారులకు ఫిర్యాదు చేయడంతో,అప్పటి చౌటుప్పల్ తహసిల్దార్, ఇప్పటి ఆర్డీవో హరికృష్ణ, ఇరిగేషన్ డిపార్ట్మెంట్ ఈఈ మనోహర్, ఏఈ రాఘవేంద్ర, డిఈ రాజా వర్ధన్ రెడ్డి, ఆర్ఐ సుధాకర్ సందర్శించి వెంటనే అట్టి మట్టిని తొలగించాలని మున్సిపల్ అధికారులకు ఆదేశాలు ఇవ్వడంతో మున్సిపాలిటీ సిబ్బందితో పూడ్చిన మట్టిని తీసివేశారు. ఈ సందర్భంగా అప్పుడు అధికారులు నాలాను పూర్తిగా పరిశీలించి 45 ఫీట్ల వెడల్పుతో అర కిలోమీటర్ పొడవుగా వెంటనే నాలా పనులు మొదలు పెట్టేలా చూస్తామని అధికారులు చెప్పారని స్థానికులు అంటున్నారు.



నాలాను పూడ్చివేసి కబ్జాకు గురి చేస్తే తప్పకుండా తగిన చర్యలు తీసుకుంటామని కూడా అధికారులు ఆరోజు మీడియా ముఖంగా తెలియజేశారు. కానీ అప్పటి నుంచి ఇప్పటివరకు అధికారులు నాలా విషయంలో పనులు మొదలు పెట్టకపోవడంతో, మరలా కబ్జాదారులు అట్టి నాలాపై అక్రమంగా నిర్మాణాలు చేస్తుండడం విశేషం. వెంటనే ఈ నాలాను రక్షించకపోతే భవిష్యత్తులో చౌటుప్పల్ పట్టణం ముంపుకు గురవుతుందేమోనని స్థానిక బిజెపి నాయకులు నాలాపై నిర్మాణాలను తొలగించాలని మున్సిపల్ అధికారులకు, రెవెన్యూ అధికారులకు, ఇరిగేషన్ అధికారులకు వినతి పత్రాలు అందజేస్తు డిమాండ్ చేస్తున్నారు. కచ్చితంగా అట్టి అక్రమ నిర్మాణాలను తొలగించేంతవరకు తమ పోరాటం మరింత ఉధృతం చేస్తామని భాజపా నాయకులు చెబుతున్నారు. ఏది ఏమైనప్పటికీ 100 ఫీట్ల వెడల్పుతో ఓపెన్ నాలాను నిర్మించి చౌటుప్పల్ పట్టణం ముంపుకు గురికాకుండా అక్రమంగా నాలాపై నిర్మాణాలు చేస్తున్న వారిపై చర్యలు తీసుకొని, అట్ట నిర్మాణాలను తొలగించాలని అధికారులకు స్థానికులు కూడా విన్నవించుకుంటున్నారు. ఎందుకంటే గతంలో చౌటుప్పల్ ఊర చెరువు నిండడంతో ఈ కల్వర్టు చాలా చిన్నగా ఉండడంతో చౌటుప్పల్ పట్టణం ముంపుకు గురైతే ఆరు నెలలకు పైగా నీటిలోనే ముంపు ప్రాంతంలో ఉన్న ప్రజలు జీవనం కొనసాగించడం జరిగింది. ప్రజలు నానా అవస్థలు పడడమే కాకుండా అనారోగ్యాల బారిన కూడా పడ్డారు. ప్రకృతి విపత్తులతో అప్పటిలాగా ఏదో ఒక రోజు అధికంగా చౌటుప్పల్ లో వర్షపాతం నమోదవుతే చౌటుప్పల్ ముంపుకు గురవడం ఖాయమని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇలా అడ్డగోలుగా ఎవరికి వారు కబ్జాలు చేసి నాలాపై నిర్మాణాలు చేపడితే ఆ దుస్థితి రాకమానదని



అర్థమవుతుంది. ఇప్పటికైనా అధికారులు అక్రమ నిర్మాణాలు చేస్తున్న వారిపై తగిన చర్యలు తీసుకొని, వెంటనే నాలాను 100 ఫీట్ల వెడల్పుతో ఓపెన్ నాలాగా నిర్మించి, ముంపు ప్రాంతంలో ఉన్న చౌటుప్పల్ ప్రజలను కాపాడాలని స్థానిక ఎమ్మెల్యేను, అధికారులను స్థానికులు కోరుతున్నారు.

## ఖబర్దార్ కేటీఆర్ .. మెదక్ ప్రజల మనోభావాలు దెబ్బతిస్తే సహించం

మెదక్ జిల్లా ప్రతినిధి
( సాక్ష్యం న్యూస్ )10జులై
ఖబర్ధార్ కేటీఆర్.. నోరు అదుపులో



పెట్టుకొని మాట్లాడు.. మెదక్ ప్రజల ఆత్మగౌరవాన్ని దెబ్బతిసేలా వ్యాఖ్యలు చేసిన కేటీఆర్ తన వ్యాఖ్యలను వెంటనే ఉపసంహరించుకోవాలని కాంగ్రెస్ నేతలు మాజీ మున్సిపల్ చైర్మన్ తొడుపునూరి చంద్రపాల్, ప్రభాకర్ రెడ్డి, రాజిరెడ్డి లు డిమాండ్ చేశారు. ఇటీవల తెలంగాణ భవన్ లో మెదక్ ప్రజలు గాడిదలన్న కేటీఆర్ వ్యాఖ్యలను ఖండిస్తూ గురువారం కాంగ్రెస్ నేతలు జిల్లా ఎస్పి కేవి. శ్రీనివాస్ రావ్ ను కలిసి కేటీఆర్ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధికారం పోయినా బిఆర్ఎస్ నేతలకు అహంకారం తగ్గలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే త్యాగాల పార్టీ అని, దేశానికి స్వాతంత్యం తెచ్చింది.. తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ అని వారు గుర్తు చేశారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో చేసిన వేధింపులకు నేటికీ కాంగ్రెస్ శ్రేణులు పోలీస్ స్టేషన్లు, కోర్టుల చుట్టూ తిరుగుతున్నారని ఆరోపించారు. మాజీ మంత్రి కేటీఆర్ మెదక్ జిల్లా ప్రజలను గాడిదలతో పోల్చడం సరికాదన్నారు. తెలంగాణ లో మాట్లాడలేని భాషను క్రియేట్ చేసిందే కెసిఆర్ అని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రజా పాలన వైపు సీఎం కృషి చేస్తుంటే ఓర్వలేక బిఆర్ఎస్ శ్రేణులు మతి భ్రమించి మాట్లాడుతున్నారని ఏద్దేవా చేశారు.
ధనిక రాష్ట్రం %స్త్రు% ఉన్న తెలంగాణను అప్పుల కుప్పగా మార్చింది బిఆర్ఎస్ సర్కార్ కదా అని వారు ప్రశ్నించారు. మెదక్ ఎమ్మెల్యే మైనం పల్లి ఫ్యామిలీ అంటేనే సేవ చేసే ఫ్యామిలీ అని వారిని విమర్శిస్తే సహించేదిలేదని వారు హెచ్చరించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీకి తగిన బుద్ధి చెపుతామని వారు తెలిపారు. మెదక్ నియోజకవర్గం లో అవినీతి కి పాల్పడి వందల ఎకరాల భూములు, వందల కోట్లు ఎవరు సంపాదించారో మెదక్ ప్రజలకు తెలుసన్నారు.వెనుక పడేసిన మెదక్ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో తీసుకేళ్లేందుకు ఎమ్మెల్యే మైనం పల్లి రోహిత్ రావ్ కృషిచేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ సీనియర్ నేతలు శ్రీనివాస్ చౌదరి, బొజ్జ పవన్, లక్కర్ శ్రీనివాస్ ఆంజనేయులు గౌడ్, ముత్యం గౌడ్, గంగాధర్, బెంద రమేష్ మాజీ ఎంపిటిసి రాస్పల్లి, గోదాల జ్యోతి కృష్ణ మాజీ కౌన్సిలర్, పడిగే స్వరూప మెదక్ జిల్లా మహిళా కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ, రాగి అశోక్, లల్లూ, లక్ష్మీనారాయణ, దుర్గ ప్రసాద్, మహేందర్ రెడ్డి, శంకర్, లింగం, శ్రీకాంత్, బొద్దుల క్రిష్ణ, రమేష్ గౌడ్, బానీ తదితరులు ఉన్నారు.

### వేణుగోపాల స్వామి వారి
## వ్యవసాయ భూములు కౌలు బహిరంగ వేలం



**కోదాడ జులై 10 (సాక్ష్యం)** మండల పరిధిలోని తొగర్రాయి గ్రామంలో శ్రీ వేణుగోపాలస్వామి వారి దేవాలయంలో దేవాలయానికి సంబంధించిన వ్యవసాయ భూములు కౌలు బహిరంగ వేలము కార్యక్రమం కార్యనిర్వహణ అధికారి తుమ్మల వెంకట చలపతి, సహాయ కమిషనర్ కోదాటి భాస్కర్ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయ భూములు సుమారు 20 ఎకరాలు కు బహిరంగవేలం నిర్వహించగా3.30 ఎకరాలను జడ వెంకటేశ్వర్లు 80 వేల రూపాయలకు, 5 ఎకరాలు పులి సులోచన రావు 1 లక్ష 88 వేల రూపాయలు, పదకుండు ఎకరాల 38 కుంటలు చిర్ర లింగయ్య 3లక్షల 35వేల రూపాయలకు కౌలు బహిరంగ వేలం పాట దక్కించుకున్నారు. కౌలుకు వేలం పాడిన వారు గడువులోపు నగదు చెల్లించాలన్నారు లేని ఎడల వేలం రద్దు చేసి తిరిగి వేలం నిర్వహించనున్నట్లు అధికారులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ అమరనేని వెంకటేశ్వరరావు, ఆలయ పూజారి నందుల లక్ష్మీనరసింహ శాస్త్రి, గ్రామ పెద్దలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

### కుటుంబ భరోసా పథకాన్ని
## ఫోటోగ్రాఫర్లు సద్వినియోగం చేసుకోవాలి



**కోదాడ జులై 10 (సాక్ష్యం)** ప్రతి ఫోటోగ్రాఫర్ కుటుంబ భరోసా పథకంలో చేరి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి జిల్లా అధ్యక్షులు కూకుంట్ల లాలు అన్నారు. కుటుంబ భరోసా సభ్యులుగా ఉండి ప్రమాదానికి గురై గాయాలైన కోదాడ మండల ఫోటోగ్రాఫర్ లు శ్యామల సైదులు, పులి సైదులు, రాజేష్ లకు గురువారం కుటుంబ భరోసా ద్వారా ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. గౌరవ సలహాదారులు బొమ్మల వెంకన్న, కుటుంబ భరోసా ఇంచార్జ్ గొట్టం రవి, కోదాడ మండల అధ్యక్షులు పిల్లుట్ల వెంకన్న, ప్రధాన కార్యదర్శి మరికంటి లక్ష్మణ్, జిల్లా కార్యదర్శి చేపూరి లక్ష్మణ్ బాబు స్టూడియో సురేష్, హుజూర్ నగర్ మండల అధ్యక్షులు హరి వర్మ స్టూడియో వీరబాబు, హమద్, నాగరాజు, సైదాచారి, విష్ణు, నరసింహారావు, వీరన్న, సైదా, రమేష్ , నాగరాజు, నరేష్, ఫోటోగ్రాఫర్లు పాల్గొనడం జరిగింది.

### శ్రీ హనుమాన్ దేవాలయానికి ఐదు లక్షల విరాళం
## అందజేసిన మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

**మల్కాజ్గిరి జూలై 10 (సాక్ష్యం న్యూస్)** మల్కాజ్గిరి నియోజకవర్గం పరిధిలోని పోలీస్ స్టేషన్ సమీపంలో నూతనంగా నిర్మించిన శ్రీ హనుమాన్ దేవాలయం లో ప్రత్యేక పూజా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ఆలయ నిర్మాణ అభివృద్ధికి తనవంతు ఆర్థిక సహాయంగా 5 లక్షల రూపాయలను ఆలయ కమిటీ సభ్యులకు అందజేసిన మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి. కార్యక్రమంలో ఆలయ కార్య నిర్వహణ అధికారి కడలి వెంకన్న ఆలయ కమిటీ సభ్యులు చింతల మల్లేష్, వీరేశం యాదవ్, మండలి రాధాకృష్ణ, విజయ్ బాలచందర్, మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్, బద్దం పరుశురాం రెడ్డి, జేఏసీ వెంకన్న, మురుగేష్, చిన్న యాదవ్, భాగ్యానంద్, హేమంత్ పటేల్, శ్రీనివాస్ గౌడ్, సురేష్, ఉపేందర్, బాలకృష్ణ, ఫరీద్ , శేఖర్ గౌడ్, సర్వేశ్ యాదవ్, మల్లేష్ యాదవ్, శివ గౌడ్, వంశీ, రాజశేఖర్ రెడ్డి, సాయి గౌడ్, సుమన్ గౌడ్, కోటేష్ , జనార్ధన్ , మురళి నాయుడు వేణు విజయ్,నవీన్,అరుణ్ , వాసు, సందీప్, కమల, ఆలయ కమిటీల సభ్యులు, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

### అల్వాల్ డివిజన్లోని బండ బస్తీలో
## పర్యటించిన కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి

**అల్వాల్ సర్కిల్ జులై 10 (సాక్ష్యం న్యూస్)** మల్కాజిగిరి నియోజకవర్గం పరిధిలోని అల్వాల్ డివిజన్ లోని బండ బస్తీ నివాసుల ఆహ్వానం మేరకు కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి, వాటర్ వర్క్స్ అధికారులు కృష్ణమాచారి, శేఖర్లతో కలిసి కాలనీలో పర్యటించారు. ఈ సందర్భంగా బస్తీ వాసులు పలు సమస్యలను కార్పొరేటర్ దృష్టికి తీసుకువచ్చారు. బస్తీలో జరుగుతున్న డ్రైనేజ్ పనులను పరిశీలించిన కార్పొరేటర్. డ్రైనేజ్ పనులను తొందరగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్కు సూచించారు. మురుగు కాల్వల లో వ్యర్థాలతో నీటి ప్రతిష్టంభన కు సంబంధించిన సమస్యలను కార్పొరేటర్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ ప్రాంతాన్ని హెచ్ ఎం డబ్ల్యు ఎస్ మేనేజర్ చారి, శేఖర్ లతో కలిసి పరిశీలించారు అడ్డంకిగా ఉన్న వ్యర్థాలను తొలగించి అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు యాదగిరి గౌడ్, లింగారెడ్డి, అరవింద్ కుమార్, అరుణ్ కుమార్, సయ్యద్ సాజిద్, బస్తివాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గురుపూర్ణిమ
### - పలువురు గురువులకు పాద సేవ



**ఆర్మూర్ సాక్ష్యం న్యూస్ జూలై 10:** వ్యాస మహర్షి జన్మదినాన్ని పురస్కరించుకొని గురుపూర్ణిమ కార్యక్రమాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ఆర్మూర్ పట్టణంలోని హౌసింగ్ బోర్డ్ కాలనీలో గల శ్రీ సత్య సాయి సేవా సమితి వారు ఉదయం నుండి పలు కార్యక్రమాలు చేపట్టారు. ఉదయం నగర సంకీర్తన తర్వాత శ్రీ సత్యసాయి వ్రతము,స్వామి వారి పాదుకపూజ అనంతరం భజన,హారతి తో పూజా కార్యక్రమాన్ని నిర్వహించి తర్వాత అన్నప్రసాదాన్ని వితరణ చేయడం జరిగినది సుమారు20 మంది నారాయణ లకు కూడా అన్నప్రసాదాన్ని ప్యాక్ చేసి ఇచ్చి రావడం జరిగినది. తదనంతరము మొక్కలు నాటే కార్యక్రమాన్ని కూడా చేయడం జరిగింది. అమీనాపూర్ సాయి మందిరంలో వేల్పూర్ మండలం అమీనాపూర్ గ్రామంలో గల సాయిబాబా మందిరంలో మహా అన్నదాన కార్యక్రమాన్ని, మహా యాగ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం పలువురు గురువులకు పాద సేవ చేయడం జరిగింది.

### నారాయణఖేడ్ నియోజకవర్గ
## కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం



**నారాయణఖేడ్ జులై 10( సాక్ష్యం న్యూస్ )** నారాయణఖే నియోజకవర్గంలోని ప్రతి మండలం యొక్క మరియు ప్రతి గ్రామాల యొక్క ముఖ్య కార్యకర్తల సమావేశం జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ శేట్కర్ మరియు నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డిలి ఆధ్వర్యంలో తేదీ:12-7-2025 శనివారం నాడు ఉదయం 10 గంటలకు సాయిబాబా ఫంక్షన్ హాల్ నారాయణాఖేడ్ నందు నిర్వహించడం జరుగుతుంది కావున ఇట్టి కార్యక్రమానికి నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు మరియు కార్యకర్తలు బీసీ,ఎస్సీ, ఎస్టీ మైనారిటీ, మహిళా నాయకులు మరియు యూత్ కాంగ్రెస్ యన్ ఎస్ యు ఐ నాయకులు ప్రజా ప్రతినిధులు మాజీ సర్పంచు లు, మాజీ ఎంపీటీసీలు, మాజీ జెడ్పిటిసిలు, మాజీ ఎంపీపీలు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అందరూ ఇట్టి కార్యక్రమానికి విచ్చేసి విజయవంతం చేయగలరని విజ్ఞప్తి

### స్వర్ణోత్సవాల మహాత్మా గాంధీ విజ్ఞాన
## సదస్సుకు ఎమ్మెల్యేకు ఆహ్వాన పత్రిక



**సాక్ష్యం 10 యాదాద్రి భువనగిరి** ఈరోజు భువనగిరి ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో భువనగిరి శాసనసభ్యులకు కుంభం అనిల్ కుమార్ రెడ్డి కి ఆదివారం రోజున గాంధీభవన్లో జరిగే కార్యక్రమానికి రావాలని గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ రాష్ట్ర ఆర్గనైజింగ్ ప్రెసిడెంట్ మెరుగు మధు జిల్లా కార్యదర్శి పాలకూర్ల వెంకటేశం గౌడ్, కాసుల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## తమ్మరలో ఘనంగా గురుపౌర్ణమి వేడుకలు





**కోదాడ జులై 10 (సాక్ష్యం )** పట్టణ పరిధిలోని తమ్మర గ్రామ పరిధిలో నీ సాయి మందిరంలో గురు పౌర్ణమి వేడుకలు గురువారం శ్రీ సత్య సాయి సేవ సమితి నిర్వాహకులు గురువారం ఘనంగా నిర్వహించారు. తెల్లవారుజాము నుండే స్వామివారికి పంచామృత అభిషేకాలు,అర్చనలు, హారతి నివేదన, తీరొక్క పూలతో అలంకరణ, హారతి నివేదన, పల్లకి సేవ, వంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు కనుల పండువగ నిర్వహించారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం ఆలయ కమిటీ వారు భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు, చుట్టుపక్కల గ్రామాల భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు..

### గూడూరు గురు పీఠంలో
## గురు పౌర్ణమి సందర్భంగా ప్రత్యేక పూజలు

ముఖ్య అతిథులుగాఎమ్మెల్యే సునీత లక్ష్మరెడ్డి
భక్తులకు అన్నదానం నిర్వహించిన రమణ గౌడ్ దంపతులు





**సాక్ష్యం న్యూస్ ,శివంపేట.** గురు పౌర్ణమి సందర్భంగా మండల పరిధిలోని గూడూరు గురు పీఠంలో గురువారం బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాజా రమణా గౌడ్ ఆధ్వర్యంలో దత్తాత్రేయ స్వామి, సాయిబాబా ఆలయాల్లో ప్రముఖ వేద పండితులు వామన్ శర్మ సమక్షంలో ఎమ్మెల్యే సునీత రెడ్డి ప్రత్యేక పూజలు, హెూమం, సాయిబాబా కీర్తనలతో పాటు మధ్యాహ్న హారతి లో పాల్గొన్నారు. అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాజా రమణా గౌడ్, నాయకులు పబ్బ రమేష్ గుప్తా, మాజీ మెదక్ జిల్లా గ్రంధాల సంస్థ చైర్మన్ చంద్ర గౌడ్, మాజీ జడ్పీ కో ఆప్షన్ మెంబర్ మన్సూర్ , గూడూరు మాజీ సర్పంచ్ స్వరాజ్యలక్ష్మి శ్రీనివాస్ గౌడ్, నర్సాపూర్ మాజీ మున్సిపల్ చైర్మన్ అశోక్ గౌడ్ రాజ్యం బిక్షపతి , కొడకంచి శ్రీనివాస్ గౌడ్ , జిన్నారం శ్రీనివాస్ గౌడ్, రాజ్యం బిక్షపతి యాదవ్, శివ్వంపేట మాజీ సర్పంచ్ శ్రీనివాస్, వెంకటేశ్వర్లు రాజశేఖర్ గౌడ్, నాగేశ్వర్ రావు, , కొత్తపేట యాద గౌడ్, లక్ష్మీ నరసయ్య, భాస్కర్ , పైనం సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## బొజ్యనాయక్ తండాను ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలి
### - జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద





**నర్సంపేట జులై 10 (సాక్ష్యం న్యూస్ ) :** నర్సంపేట మండలంలోని భోజ్యనాయక్ తండ ను ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. గురువారం నర్సంపేట మండలంలోని బోజ్య నాయక్ తండాలో గతంలో కొన్ని కారణాలవల్ల మూసివేయబడిన ప్రభుత్వ మండల పరిషత్ పాఠశాలను కలెక్టర్ పునః ప్రారంభించారు. భోజ్య నాయక్ తండాలో పాఠశాల పునః ప్రారంభానికి కృషి చేసిన బొజ్య నాయక్ తండా వారియర్స్ యువకులు, తండావాసులకు పాఠశాలలో స్వచ్ఛందంగా తరగతులు నిర్వహిస్తున్న యువకులలకు కలెక్టర్ అభినందించారు . ఈ సందర్భంగా కలెక్టర్ సత్య శారద మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి గ్రామంలో ప్రభుత్వ పాఠశాల ఉండాలని ఉద్దేశంతో పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తున్నదని, నూతన భవనం నిర్మాణం కోసం చర్యలు తీసుంటామని కలెక్టర్ అన్నారు. గంగాదేవి పల్లి, మరియాపురం గ్రామాలతో పోటీపడి బొజ్జ నాయక్ తండాను ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలని, అందుకు కావలసిన ప్రణాళికలు రచించినచో ప్రభుత్వం పరంగా సహకారం అందిస్తామన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ విద్యార్థులతో ముచ్చటించి వారికి గణిత శాస్త్రం, ఆంగ్లంలో పలు ప్రశ్నలు వేసి జవాబు రాబట్టారు. విద్యార్థులు ఇష్టపూర్వకంగా చదివి భావి భారత పౌరులుగా కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి జ్ఞానేశ్వర్, ఎంఈఓ సారయ్య, తహసిల్దార్ రవిచంద్ర రెడ్డి, ఎంపీడీవో శ్రీనివాసరావు, మార్కెట్ కమిటీ చైర్మన్ పాల్వాయి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## యుద్ధం ఎవరికోసం ' రాష్ట్ర సదస్సును జయప్రదం చేయండి
### - ఓంకార్ భవన్లో పోస్టర్ ఆవిష్కరించిన నాయకులు



**వరంగల్ ,జులై10 (సాక్ష్యం న్యూస్ ) :** తెలంగాణ రాష్ట్ర ప్రజాస్వామిక వేదిక ఆధ్వర్యంలో యుద్ధం ఎవరి కోసం అను అంశంపై ఈనెల 13న జరిగే రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ గ్రేటర్ కార్యదర్శి రాచర్ల బాలరాజు, సిపిఐ ఎంఎల్ జిల్లా నాయకులు మోడేం మల్లేశం, న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు నున్న అప్పారావు, సిపిఐ ఎంఎల్ లిబరేషన్ జిల్లా కార్యదర్శి అక్కెనపల్లి యాదగిరి, ఇనాం సంస్థ జాతీయ కార్యదర్శి మహమ్మద్ అబ్దుల్ అలీ జుబేర్, తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఓదెల రాజయ్య లు పిలుపునిచ్చారు. వరంగల్ నగరంలోని ఓంకార్ భవన్ లో ఆయా పార్టీల బాధ్యులు సమావేశమై రాష్ట్ర సదస్సు పోస్టర్ ను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ సదస్సు నగరంలోని ఎల్బీనగర్ లో ఉన్న అబ్నూస్ ఫంక్షన్ హాల్ లోమధ్యాహ్నం 12 గంటలకు జరుగుతుందని తెలిపారు. ఈ సదస్సుకు కాకతీయ యూనివర్సిటీ రిటైర్డ్ ప్రొఫెసర్ డాక్టర్ వినాయక రెడ్డి అధ్యక్షత వహిస్తారని వక్తలుగా టిపిస్డిఎఫ్ రాష్ట్ర కన్వీనర్ జస్టిస్ చంద్రకుమార్ సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి టి శ్రీనివాసరావు ఇనాం సంస్థ జాతీయ అధ్యక్షులు కృష్ణ ప్రసాద్ సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ రాష్ట్ర అధికార ప్రతినిధి జే చలపతిరావు ఎం సి పి ఐ యు రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి సిపిఐ ఎంఎల్ రాష్ట్ర నాయకులు గుర్రం విజయ్ కుమార్ ఆర్ఎస్పి రాష్ట్ర కార్యదర్శి జానకి రాములు సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ రాష్ట్ర నాయకులు ఆరెల్లి కృష్ణ సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి రమేష్ రాజా భారత్ బచావో రాష్ట్ర నాయకులు వెంగల్ రెడ్డి తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కన్వీనర్ సోమిడి శ్రీనివాస్ టి ఎస్ డి ఎఫ్ రాష్ట్ర నాయకులు నైనాల గోవర్ధన్ లు ప్రసంగిస్తారని తెలిపారు. ప్రపంచ శాంతి కోసం జరుగుతున్న ఈ సదస్సును వివిధ వర్గాల ప్రజలు జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంసిపిఐ(యు) రాష్ట్ర నాయకులు గోనె కుమారస్వామి సిపిఐ ఎంఎల్ నాయకులు భైరబోయిన ఐలయ్య హరిబాబు ఖాజా అస్లాం గంటా శంకర్ సుమన్ వీరన్న రాజేందర్ సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## గురు పౌర్ణమిపర్వదిన సందర్భంగా బగలాముఖీ అమ్మవారికి ప్రత్యేక పూజలు
### భక్తులకు అన్నదానం నిర్వహించిన మొగుడంపల్లి ఉమారాణి భాస్కర్ పుణ్య దంపతులు

**సాక్ష్యం న్యూస్ ,శివంపేట.** దేశంలోనే అత్యంత శక్తిపీఠాలలోనే ఒకటైన శివ్వంపేట శ్రీబగలాముఖీ శక్తిపీఠంలో గురు పౌర్ణమి పర్వదినం సందర్భంగా అమ్మవారి ఉపాసకులు శాస్త్రుల వెంకటేశ్వర శర్మ ఆధ్వర్యంలో బగలాముఖీ అమ్మవారికి మహాపూజలు నిర్వహించడం జరిగినది. బగలాముఖీ అమ్మవారిని పీతవర్ణ పుష్పాలు, పీతవర్ణ వస్త్రాలతో విశేషంగా అలంకరించి, అమ్మవారికి విశేషమైన పసుపుతో హరిద్రార్చన నిర్వహించి, రుద్రాయామల, శ్రీసూక్త, దేవి సూక్త, బగలా అష్టోత్తర నామర్చనలతో అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకం, మంత్రపుష్పం కార్యక్రమాలను అత్యంత వైభవంగా నిర్వహించి, నానా విధఫలాలతో నైవేద్యం సమర్పించడం జరిగినది. అనంతరం బగలాముఖీ శక్తిపీఠం ప్రాంగణంలో అమ్మవారికి మహామంత్ర హావనము అత్యంత వైభవంగా నిర్వహించడం జరిగింది. గురు పౌర్ణమి పర్వదినం సందర్భంగా ఉమ్మడి మెదక్ జిల్లాలో నుండి కాకుండా వివిధ జిల్లాల నుండి వచ్చిన అమ్మవారి భక్తులతో శ్రీబగలాముఖీ శక్తిపీఠం కిటకిటలాడింది. ఈ కార్యక్రమంలో బగలాముఖి శక్తిపీఠం స్థలదాత పబ్బ రమేష్ గుప్తా, స్థానిక మాజీ సర్పంచ్ పత్రల శ్రీనివాస్ గౌడ్, తాజా మాజీ ఉప సర్పంచ్ రాజిపేట వెంకటేశ్వర్, బాసంపల్లి పోచ గౌడ్, వంజరి కొండల్, కొడకంచి రవి గౌడ్, రమేష్ గుప్తా, తదితరులు పాల్గొన్నారు.





## యువ నేతాజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం



**వరంగల్ జులై10 (సాక్ష్యం న్యూస్ ) :** యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ వారి ఆధ్వర్యంలో వరంగల్ జిల్లాకు చెందిన మంతూర్తి శ్రీనివాస్ - స్వప్న దంపతుల కుమార్తె " మంతూర్తి సాన్విక " పుట్టినరోజు సందర్భంగా మంతూర్తి శ్రీనివాస్ - స్వప్న దంపతుల సహకారంతో ములుగు రోడ్డు, హనుమకొండ లోని స్వయంకృషి మహిళా సొసైటీ వృద్ధాశ్రమంలోని వృద్ధులకు 413వ రోజు ఆశీర్వాద భోజనం అన్నదాన (అన్న ప్రసాదం) కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మంతూర్తి శ్రీనివాస్ - స్వప్న, మంతూర్తి సాన్విక, మంతూర్తి రియాన్షి, యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ అధ్యక్షులు కొత్తకొండ అరుణ్ కుమార్, వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు (స్వీమ్మర్ రాజు), కానిస్టేబుల్ బొట్టు కమలాకర్, కోలా రాజేష్, ప్రభుత్వ ఉపాధ్యాయుడు గజ్జెల సుమన్, అలువల పృథ్వీ, ఉప్పరపల్లి రాజ్ కుమార్, మునిగాల రాంప్రసాద్, ఊరటి రవికుమార్, సృజన, జ్యోతి, భావన, బిటుకూరి యాకయ్య, పాలకుర్తి విష్ణు, ఎస్.కె ముస్తఫా, లీగల్ అడ్వైజర్ రాచకట్ల కృష్ణ (హైకోర్ట్ అడ్వకేట్), యాద రవి కుమార్, చెలిమల్ల అశోక్ కుమార్, తూనం రాము, సి.ఐ.ఎస్.ఎఫ్ కానిస్టేబుల్ వైనాల రమేష్, మండల భూపాల్, మోడెం రాజశేఖర్ గౌడ్, నాగవెల్లి కార్తిక్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## జిల్లా మహిళా సమాఖ్య భవన నిర్మాణం త్వరగా పూర్తి చేయాలి

### - జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్



**నారాయణపేట జిల్లా ప్రతినిధి (సాక్ష్యం న్యూస్) జులై10:** నవంబర్ నెల వరకు జిల్లా మహిళా సమాఖ్య భవన నిర్మాణ పనులను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆదేశించారు. గురువారం సాయంత్రం జిల్లా కేంద్రానికి సమీపంలోని సింగారం మలుపు దారి వద్ద( నూతన కలెక్టరేట్ బంగ్లా వెనక) రూ.5 కోట్ల వ్యయంతో కొనసాగుతున్న జిల్లా మహిళా సమాఖ్య భవన నిర్మాణ పనులను కలెక్టర్ పరిశీలించారు.నిర్మాణ పనులు గడువులోపు పూర్తి కావాలంటే ఇంకా వేగంగా చేపట్టాలన్నారు.పిల్లర్ల దశలోనే పనులు ఉంటే ఎలాగని గుత్తేదారుని ప్రశ్నించారు. నిర్మాణ పనులను వారానికోసారి పర్యవేక్షించాలని డి ఆర్ డి ఓ మొగులప్ప, పంచాయతీరాజ్ ఈ ఈ హిర్యా నాయక్ కు ఆమె సూచించారు.అధికారులు దగ్గరుండి గుత్తేదారు పనులు త్వరిత గతిన చేసేలా చూడాలన్నారు. మహిళా సమాఖ్య భవన పనులతో పాటు వృత్తి నైపుణ్య అభివృద్ధి కేంద్రం పక్కన కొనసాగుతున్న హ్యాండ్లూమ్ భవన నిర్మాణ పనులను నెల రోజుల్లో పూర్తి చేయాలని కలెక్టర్ గుత్తేదారున్ని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో పీఆర్ డీఈ విలోక్, ఏ ఈ లు పాల్గొన్నారు.

## చైన్ సిస్టం వ్యాపారాల జోలికి వెళ్ళవద్దు

### - జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్

### - మల్టీ లెవెల్ మార్కెటింగ్ స్కీములతో ప్రజలు అప్రమత్తంగా వుండాలి



**నారాయణపేట జిల్లా ప్రతినిధి (సాక్ష్యం న్యూస్) జులై10:** ప్రజల సొమ్ము దోచుకోనేందుకు సైబర్ నేరగాళ్ళు రోజు,రోజుకి కొత్త కొత్త పోకడలతో ప్రజల బలహీనతలను పెట్టుబడిగాచేసుకోనేందుకు సైబర్ నేరగాళ్లు కొత్త పంథాలను ప్రయోగిస్తున్నారు. మోసపూరిత వాగ్దానాలు, ప్రకటనలతో మోసాలకు పాల్పడుతున్న మల్టీ లెవెల్ మార్కెటింగ్ స్కీముల పట్ల ప్రజలు అప్రమత్తంగా వుండాలని జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ ప్రజలకు ఒక ప్రకటనలో తెలిపారు.గొలుసుకట్టు వ్యాపారాలు చేస్తూ ప్రజలను మోసం చేసే మల్టిలెవెల్ వ్యాపారాలు పెరుగుతున్నాయి, మీ క్రింద ఎక్కువ మంది ఏజెంట్లను చేర్పించి తక్కువ కాలంలో ఎక్కువ లాభాలు పొందండి అనే వాటిని నమ్మవద్దు అని ఎస్పీ అన్నారు. ఇలాంటి మల్టీలెవల్ వ్యాపారం చేస్తూ ప్రజల నుండి డబ్బులు సేకరించి ఆర్థికంగా మోసం చేస్తూ చైన్ సిస్టం మార్కెటింగ్ వ్యాపారాల ద్వారా ఆర్థికపరమైన మోసాలు జరుగుతున్నాయని ప్రజలు గుర్తించాలని కోరారు.ఎక్కువమంది ఏజెంట్లను చేర్పిస్తే రివార్డులు, పాయింట్లు లభిస్తాయని కేటుగాళ్లు ఆశ చూపుతారు.ఇలాంటి వారి మాయమాటలు నమ్మి అత్యాశకు పోతే భారీగా ఆర్థిక నష్టం జరుగుతుంది అన్నారు.సైబర్ మోసగాళ్ళు కొత్త పద్ధతుల్లో మోసాలకు పాల్పడుతున్నారు.సైబర్ మోసాల పట్ల ప్రజల్లో అవగాహన పెరగడంతో సైబర్ మోసగాళ్లు మల్టీలెవెల్ మార్కెటింగ్ పై దృష్టి సారించి గొలుసుకట్టు వ్యాపారాల పేరుతో వాట్సప్, టెలిగ్రామ్, ఫేస్బుక్ లాంటి సోషల్ మీడియా వేదికల ద్వారా ప్రకటనలు చేసి అమాయకులను ఆకర్షించి మోసగించి ఆర్థిక నష్టాన్ని కలగజేస్తారు.మల్టీ లెవెల్ మార్కెటింగ్ ను చాలామంది విదేశాల్లో ఉండి ఒక రాకెట్ లా నడుపుతారు భారీ లాభాలు తోపాటు లగ్జరీ కార్లు, ఫారిన్ టూర్ల పేరిట తమ ముఠాలతో అమాయకులకు వలపన్నుతారని ఎలాంటి మాయ మాటలు నమ్మరాదు అని ఎస్పీ తెలిపారు.అతి తక్కువ కాలంలో అధిక లాభాలు వస్తాయని ఎవరైనా చెప్తే అది మోసమని గ్రహించాలి, లేదంటే ప్రజల్ని మాయలోకి దింపి డబ్బులు కొల్లగొడతారు, అత్యాశకు పోతే మోసపోవడం ఖాయం. గొలుసుకట్టు మార్కెటింగ్ లో ముందుగా చేరిన వారికి లాభాలు వస్తాయి ఆ తర్వాత చేరిన వారంతా తీవ్రంగా నష్టపోవాల్సిందే. ఇలాంటి నెట్వర్క్ లో ఎవరు చేరొద్దు ఆయా సంస్థల నిర్వాహకులు, కంపెనీలు పెట్టే సభలు, సమావేశాలకు ఎవరు వెళ్ళవద్దు. సోషల్ మీడియాలో వచ్చే అబద్ధపు ప్రకటన పట్ల అందరూ అప్రమత్తంగా ఉండాలి, అనుమానాస్పద ప్రకటనలు, వెబ్ లింకులు, ఏపీకె ఫైల్స్ లాంటివి డౌన్లోడ్ చేయవద్దు. మోసపూరిత ప్రకటనలపై, ఆర్థిక మోసాలపై వెంటనే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కు ఫిర్యాదు చేయండి అని ఎస్పీ తెలిపారు.

## జిహెచ్యం నాగేంద్రమ్మకు ఘనంగా సన్మానం



**దేవరకద్ర జూలై 10 (సాక్ష్యం న్యూస్)** గురు పౌర్ణమిని పురస్కరించుకొని పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన దేవరకద్రలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల జి హెచ్ యం కె.నాగేంద్రమ్మ ను పి ఆర్ టి యు టి ఎస్ ఆధ్వర్యంలో గురువారంఘనంగా సత్కరించారు. 2024-25 విద్యా సంవత్సరానికి సంబంధించి పదవ తరగతికి చెందిన హన్సిక, అఖిల, వైష్ణవి లు మండల స్థాయిలో ప్రతిభను చాటిన నేపథ్యంలో పి ఆర్ టి యు టి ఎస్ ఆధ్వర్యంలో దేవరకద్ర లోని బాలికల ఉన్నత పాఠశాల లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆ పాఠశాల జి హెచ్ యం నాగేంద్రమ్మ సేవలను కొనియాడుతూ శాలువతో సత్కరించి జ్ఞాపికను బహుకరించారు. ఈ సందర్భంగా జి హెచ్ యం నాగేంద్రమ్మ మాట్లాడుతూ మంచి మార్కులు సాధించి పాఠశాలకు పేరు ప్రతిష్ఠలు తెచ్చిన విద్యార్థులను అభినందించారు.ఈ విద్యా సంవత్సరం పదవ తరగతిలో మరింత మెరుగైన ఫలితాలు సాధించి జిల్లా స్థాయిలో ప్రతిభను చాటుతామని అన్నారు. విద్యాభివృద్ధికి నిరంతరం శ్రమిస్తున్న ఉపాధ్యాయులను ఈ సందర్భంగా ఆమె అభినందించారు. ఈ కార్యక్రమంలో పి ఆర్ టి యు టి ఎస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు లయన్ అశ్విని చంద్రశేఖర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు అబ్దుల్ ఖాదర్, మండల శాఖ అధ్యక్షులు రఘువర్ధన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ యాదవ్, వివిధ పాఠశాలల హెచ్ యం లు, ఉపాధ్యాయులు ఖాజా మైనోద్దీన్, టి.నాగేశ్వర్ రెడ్డి, శ్రీధర్, రవీ%శీ%ద్రప్ప తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గురుపూర్ణిమ వేడుకలు

### - గాదె రాంబాబు ఉష



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జులై 10 (సాక్ష్యం న్యూస్)** మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలంలోనిచిల్లం చర్ల గ్రామంలో వ్యాస మహర్షి జన్మదినాన్ని పురస్కరించుకొని గురుపూర్ణిమ కార్యక్రమాన్ని గాదె రాంబాబు ఉష ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఉదయం నుండి పలు కార్యక్రమాలు చేపట్టారు. ఉదయం నగర సంకీర్తన తర్వాత శ్రీ సత్యసాయి వ్రతము,స్వామి వారి పాదుకపూజ అనంతరం భజన,హారతి తో పూజా కార్యక్రమాన్ని నిర్వహించి తర్వాత అన్నప్రసాదాన్ని వితరణచేయడం జరిగినది. సుమారు50 అన్నప్రసాదాన్ని ప్యాకెట్లను ఇవ్వడం జరిగినది. అనంతరం సాయిబాబా మందిరంలో మహా అన్నదాన కార్యక్రమాన్ని, మహా యాగ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మునుగలేటి ప్రసాద్ శర్మ, సాయి, తాళ్ల జయపాల్ రెడ్డి, గాదే ఉషలత, గాదే సాయి , లోహితాక్ష రెడ్డి, అనంతుల వినోద, అనంతుల శోభ, సుగుణమ్మ, ఉమా, మారేపల్లి జ్యోతి, వంగా రజిత, యాకమ్మ, భక్తులు పాల్గొన్నారు.

## పెండింగ్ కేసులను పరిష్కరించడానికి సహకరించండి





**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జులై 10 సాక్ష్యం న్యూస్** జిల్లా ప్రధాన న్యాయమూర్తి మహమ్మద్ అబ్దుల్ రఫీ మహబూబాబాద్ జిల్లా కోర్టు ప్రాంగణంలో రెవిన్యూ, పోలీసు అధికారులతో గురువారం పెండింగ్ కేసులను త్వరగా పరిష్కరించాలనే ప్రధాన ఏజెండాగా సమన్వయ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశాన్ని ఉద్దేశించి జిల్లా ప్రధాన న్యాయమూర్తి మహమ్మద్ అబ్దుల్ రఫీ మాట్లాడుతూ క్రిమినల్ కేసులను త్వరగా పరిష్కరించాలంటే జైల్లో ఉన్న ఖైదీలను కోర్టులో సకాలంలో హాజరు పరచాలని, పెండింగ్ వారెంట్లు త్వరగా క్లియర్ చేయాలని, సాక్షులను సరైన సమయంలో హాజరు పరచాలని, విచారణ అధికారులు తమ తమ విచారణలను త్వరగా ముగించి కోర్టుకు సహకరించాలని తెలియజేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లెనిన్ వాత్సల్ టొప్పో, సీనియర్ సివిల్ జడ్జి శాలిని, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ స్వాతి మురారి, అదనపు జూనియర్ సివిల్ జడ్జి అరవపల్లి కృష్ణ తేజ్, తొర్రూర్ జూనియర్ సివిల్ జడ్జి దీరజ్ కుమార్, డిప్యూటీ సూపర్డెంట్ ఆఫ్ పోలీస్ తిరుపతిరావు, జిల్లా కోర్టు పరిపాలనాధికారి క్రాంతి కుమార్, సర్కిల్ ఇన్స్పెక్టర్లు, సబ్ ఇన్స్పెక్టర్ల్, ఎక్సైజ్ ఉన్నతాధికారులు కృష్ణకిషోర్,డిప్యూటీ సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ తొర్రూరు పాల్గొన్నారు..

# ఆయిల్ పామ్ సాగుతో అధిక ఆదాయం

### ఆయిల్ పామ్ మెగా ప్లాంటేషన్ మేళాలి



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జులై 10 (సాక్ష్యం న్యూస్)** మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా 200 (రెండు) వందల ఎకరాలలో అన్ని మండలాలలో ఆయిల్ పామ్ మొక్కలు నాటే ఆయిల్ పామ్ మెగా ప్లాంటేషన్ మేళాను నిర్వహించడం అయినది. ఆయిల్ పామ్ సాగు లాభాలు ఈ కింది విధంగా తెలియజేస్తూ ఆయిల్ పామ్ మెగా ప్లాంటేషన్ మేళాను పండగ వాతావరణంలో నిర్వహించనైనది.

**ఆయిల్ పామ్ సాగు ఎందుకు:**

ఆయిల్ పామ్ వలన ఎకరానికి నూనె రూపంలో రెండు వేల (2000) కిలోలు దిగుబడి వస్తుంది. సంప్రదాయ నూనె గింజల పంటల ద్వారా ఎకరానికి 250 కిలోల నూనె రూపంలో దిగుబడి వస్తుంది. ప్రతి మనిషి రోజుకి ఆహారంలో వంట నూనెను 25 గ్రాములు ఉపయోగిస్తారు. అలా సాలీనా ఒక మనిషికి10 నుండి 12 కేజీల వంటనూనె అవసరం. దేశీయంగా ఉత్పత్తి డిమాండుకు తగ్గట్టు లేదు కనుక, విదేశాల నుంచి వంట నూనెను ప్రభుత్వం లక్ష కోట్ల రూపాయల విదేశీ మారక ద్రవ్యాన్ని ఖర్చు చేసి ప్రతి ఏటా దిగుమతి చేసుకుంటుంది. కనుక వంట నూనెల ఉత్పత్తి పెంచే క్రమంలో ఆయిల్ పామ్ సాగును ప్రభుత్వం చేపట్టి పలు రాయితీలను ఎకరానికి మొక్కలపై, బిందు సేద్యంపై, అంతర పంటల సాగుపై, యాజమాన్యానికి రూ. 50,000/- రూపాయలు రాయితీ ప్రోత్సాహాలు అందిస్తుంది. వరి మొదలైన పంటల వలన ఇబ్బందులుఆయిల్ పామ్ పంట వలన లాభాలు అకాల వర్షాలు, గాలులు, వడగళ్ళు వలన వరి పంటలకు నష్టం జరిగే అవకాశం ఉంది. మార్కెట్లో వరి ఉత్పత్తులు ఎక్కువగా ఉన్నవి. వరి, పత్తి, మిరప పంటల సాగుకు విత్తిన దగ్గర నుండి కూలీల ఖర్చు ఎక్కువ. అలాగే బస్తాల బస్తాలు రసాయన ఎరువులు, కలుపు మందులు మరియు పురుగు మందులు ఎక్కువగా వాడతారు. ప్రభుత్వానికి లక్ష కోట్ల రూపాయల విదేశీ మారక ద్రవ్యం ఖర్చు తగ్గును. ఆయిల్ పామ్ పంటకు అకాల వర్షాలు, గాలులు, వడగళు వలన ఎలాంటి నష్టం జరగదు. ఈ పంటకు చీడపీడల బెడద చాలతక్కువ. కోతులు, కుక్కలు మరియు దొంగల బెడద లేదు. రవాణా, మార్కెట్, ప్రాసెసింగ్ సౌకర్యాలు మరియు గిట్టుబాటు ధర కలిగిన పంట. ఆయిల్ పామ్ తోటలను 5 ఎకరాలకు భార్య, భర్తలు కలిసి చూసుకోవచ్చు. కూలీలు అవసరం లేదు. పురుగు మందులు, ఎరువులు వాడకం చాలా తక్కువ. తద్వారా మేలైన వాతావరణం, కాలుష్య రహిత మంచి గాలి, నీరు, భూసారం, సేంద్రియ పదార్థం మొదలైనవి పెరుగును. శాసన సభ్యులు ఇల్లందుకోరం కనకయ్య , లెనిన్ వత్సల్ టొప్పో, ఐ.ఏ.ఎస్.అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) గారు మహబూబాబాద్ జిల్లా వారి తో పాటు జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ శాఖ అధికారి జినుగు మరియన్న, జిల్లా వ్యవసాయ అధికారి ఇంచార్జ్ ఎ. శ్రీనివాస్, సహాయ వ్యవసాయ సంచాలకులు వి. విజయ్ చందర్, జిల్లా ఆయిల్ ఫెడ్ ఇంచార్జ్ సి. హెచ్. రాములు, అన్ని మండలాల గౌరవ ప్రజా ప్రతినిధులు, గౌరవ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల అధ్యక్షులు, గౌరవ మార్కెట్ కమిటీ చైర్మన్లు, డైరెక్టర్లు తో పాటు అన్ని మండలాల వ్యవసాయ అధికారులు, ఉద్యాన అధికారులు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, తహసీల్దారులు, ఐకేపీ సహాయ ప్రాజెక్టు మేనేజర్లు, గ్రామీణ ఉపాధి హామీ ఏ పి ఓ ఎస్ పంచాయతీ కార్యదర్శులు, వ్యవసాయ విస్తరణ అధికారులు, ఆయిల్ ఫెడ్ ఫీల్డ్ అధికారులు, బిందు సేద్య ప్రతినిధులు మరియు అభ్యుదయ ఆయిల్ పామ్ రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ మత్స్య కృషి వలూలా దినోత్సవ శుభాకాంక్షలు




**మహబూబాబాద్, జిల్లా ప్రతినిధి జులై.10 (సాక్ష్యం న్యూస్)** కలెక్టరేట్ లోని జిల్లా మత్స్య శాఖ కార్యాలయంలో జరిగిన జాతీయ మత్స్య కృషి వలులా దినోత్సవం సందర్భంగా జిల్లా మత్స్య శాఖ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా మత్స్య శాఖ అధికారి వీరన్న జిల్లాలోని 18 మండలాల మత్స్య పారిశ్రామిక సహకార సంఘాల అధ్యక్షులు ఉపాధ్యక్షులు కార్యదర్శులు మరియు మహిళా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం సోదరీమణులకు జాతీయ మత్స్య రైతు దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. మహబూబాబాద్ జిల్లాలో గత కొన్ని సంవత్సరాలుగా చెరువులు నిండుకుండలా ఉండి చెరువులలో చేపల అభివృద్ధి రోజురోజుకు పెరుగుతూ ఈరోజు మత్స్యకారులు ఆర్థిక బాటలో నడవడం ప్రారంభమైనదని, 202 మత్స్య పరిశ్రమకు సహకార సంఘాలు ఉన్నప్పటికీ వాటి విస్తీర్ణం బట్టి చెరువులలో చేపల పెంపకం సజావుగా సాగుతూ వస్తున్నదని మత్స్యకారులు చెరువులలో చేపలు వదలడమే కాదు వాటిని పెంపకంలో కూడా మెలుకువలు తెలుసుకొని మత్స్య సంపద జిల్లాలో పెంచవలసిందిగా జిల్లా మత్స్యశాఖ అధికారి భానొత్ వీరన్న కోరారు. జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘాల చీఫ్ ప్రమోటర్ కొత్తూరు రమేష్ ముదిరాజ్ మాట్లాడుతూ గత సంవత్సరం అకాల వర్షంతో జిల్లాలోని 43 చెరువులు కుంటలు తెగిపోయి తీవ్రమైన బాధలో ఉన్నటువంటి సొసైటీలకు తెలంగాణ ప్రభుత్వము ఆర్థిక సాయం చేసి ఆదుకోవాలని వారు కోరారు జిల్లాలో అకాల వర్షం కురవడం వలన మత్స్యకారుల యొక్క పనిముట్లు అన్నీ కూడా వరదలు కొట్టుకుపోయి ఈరోజు ఆర్థిక ఇబ్బందులతో కొట్టుమిట్టాడుతున్నటువంటి పరిస్థితి ఏర్పడింది వెంటనే రాష్ట్ర ప్రభుత్వం మత్స్యకారులకు ఆర్థిక సాయం ప్రకటించాలని వారు కోరారు మత్స్యకారుల కొరకు రాష్ట్ర ప్రభుత్వం గత ప్రభుత్వం ప్రకటించిన విధంగా పథకాలను ప్రవేశపెట్టి వారికి సాయపడే విధంగా రాష్ట్ర ప్రభుత్వము మత్స్యకారుల కొరకు వాహనాలు చేపల వంటకాల కొరకు క్యాంటీన్లు ఫిష్ ట్రావెల్స్ నూతన చెరువుల పునరుద్ధరణ తదితర పథకాలు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే తెలంగాణలో ప్రవేశపెట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు గొడుగు శ్రీనివాస్ ముదిరాజ్ మహబూబాబాద్ జిల్లా కేంద్రం లోని మత్స్య మార్కెటింగ్ సొసైటీ అధ్యక్షులు పెద్ది సైదులు ముదిరాజ్, అసిస్టెంట్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ , గంగపుత్ర సంఘం జిల్లా అధ్యక్షులు మైస నాగయ్య, మహబూబాబాద్ కేంద్రం లోని మత్స్య పారిశ్రమకు సహకార సంఘ ప్రధాన కార్యదర్శి పిల్లి దశరథం, లింగాల పిచ్చయ్య ముదిరాజ్, రాజోలు సొసైటీ అధ్యక్షులు బసనబోయిన వెంకన్న ముదిరాజ్, చిన్నబోయిన ఆంజనేయులు ముదిరాజ్ ఉప్పరగూడెం సొసైటీ అధ్యక్షులు చేన్నబోయిన ఉపేందర్ ముదిరాజ్ పిల్లి వెంకటస్వామి మత్స్య శాఖ అధికారులు యాకుబ్ , విష్ణు, సురేష్, వేణు , రాజు, తదితరులు మత్స్యకారులు పాల్గొన్నారు.



# సిరీస్ పట్టేసింది

## చరిత్ర సృష్టించిన భారత మహిళల జట్టు
## ఇంగ్లాండ్‌పై టీమ్ఇండియా గ్రాండ్ విక్టరీ

భారత మహిళల జట్టు చరిత్ర సృష్టించింది. ఇంగ్లాండ్‌తో టీ20 సిరీస్‌లో మరో మ్యాచ్ మిగిలుండగానే 3- 1 తేడాతో నెగ్గింది. ఐదు టీ20ల సిరీస్‌లో భాగంగా నాలుగో మ్యాచ్‌లో ఇంగ్లాండ్‌పై 6 వికెట్ల తేడాతో గెలుపొందింది. ఇంగ్లాండ్ నిర్దేశించిన 127 పరుగుల లక్ష్యాన్ని 17 ఓవర్లలోనే నాలుగు వికెట్లు కోల్పోయి ఛేదించింది. స్మృతి మంధాన (32 పరుగులు), షఫాలీ వర్మ (31 పరుగులు), రోడ్రిగ్స్ (24 పరుగులులి), హర్మన్‌ప్రీత్ కౌర్ (26 పరుగులు) రాణించారు.అంతకుముందు బ్యాటింగ్ చేసిన ఇంగ్లాండ్ నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 126 పరుగులు చేసింది. భారత బౌలర్ల దెబ్బకు ఇంగ్లాండ్ విలవిల్లాడింది. సోఫియా డంక్లీ (22 పరుగులు) టాప్ స్కోరర్. భారత బౌలర్లలో రాధా యాదవ్ 2, శ్రీ చరణి 2, అమన్‌జోత్ కౌర్, దీప్తి శర్మ ఒక్కో వికెట్ తీశారు. కాగా, ఇరుజట్ల మధ్య ఐదో మ్యాచ్ జూలై 12న జరగనుంది. ఈ మ్యాచ్‌కు ఎడ్జ్‌బాస్టన్ వేదిక కానుంది. మొదటి రెండు టీ20ల్లో నెగ్గిన టీమ్ఇండియా మూడో మ్యాచ్‌లో త్రుటిలో విజయాన్ని చేజార్చుకుంది. మూడో మ్యాచ్‌లో భారత్ 5 పరుగుల స్వల్ప తేడాతో ఓడింది. ఇక నాలుగో టీ20లో టీమ్ఇండియా కమ్‌బ్యాక్ ఇచ్చింది. ఈ మ్యాచ్‌లో అద్భుత ప్రదర్శన చేసి ఇంకో మ్యాచ్ మిగిలి ఉండగానే సిరీస్ పట్టేసింది. అయితే ఇంగ్లాండ్‌పై సిరీస్ నెగ్గడం భారత మహిళల జట్టుకు ఇదే తొలిసారి. ఇరుదేశాల మధ్య ఇప్పటి వరకు ఆరు ద్వైపాక్షిక సిరీస్‌లు జరిగాయి. ఇందులో అన్ని సిరీస్‌లు ఇంగ్లాండే గెలిచింది. 2006లో డర్బీలో ఇంగ్లాండ్‌తో జరిగిన ఏకైక టీ20లో మాత్రం భారత్ గెలుపొందింది.

# చరిత్ర సృష్టించిన హర్మన్‌ప్రీత్ కౌర్..

మాంచెస్టర్‌లో జులై 9న జరిగిన నాల్గవ టీ20%×% మ్యాచ్‌లో భారత మహిళల జట్టు ఇంగ్లాండ్‌పై ఆరు వికెట్ల తేడాతో విజయం సాధించి, ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో 3–1 ఆధిక్యంలో నిలిచింది. ఈ మ్యాచ్ కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్‌కు జీవితంలో మర్చిపోలేని విధంగా మారింది. ఆమె గతంలో మిథాలీ రాజ్ పేరిట ఉన్న ఒక ఆల్–టైమ్ మ్యాచ్‌ల రికార్డును సమం చేసింది. హర్మన్‌ప్రీత్ కౌర్ ఇప్పుడు భారత్ తరపున 333 అంతర్జాతీయ మ్యాచ్‌లు ఆడింది. ఇది మిథాలీ రాజ్‌తో సమానంగా భారత మహిళా క్రికెటర్‌కు అత్యధిక మ్యాచ్‌లు. మరో ఒక్క మ్యాచ్ ఆడితే, ఆమె భారత మహిళల క్రికెట్ చరిత్రలో అత్యధిక మ్యాచ్‌లు ఆడిన క్రీడాకారిణిగా నిలవనుంది. 36 ఏళ్ల హర్మన్‌ప్రీత్ 2009 మార్చి 7న అంతర్జాతీయ క్రికెట్‌లో అరంగేట్రం చేసింది.హర్మన్‌ప్రీత్ కౌర్ భారత క్రికెట్‌లో



ఆల్‌రౌండర్‌గా కొనసాగుతోంది. బ్యాట్, బంతి రెండింటితోనూ ఆమె అదరగొడుతుంది. ఇప్పటివరకు ఆడిన 6 టెస్టు మ్యాచ్‌లలో 200 పరుగులు చేసింది. ఇందులో ఆమె అత్యధిక స్కోరు 69. బౌలింగ్‌లో 12 వికెట్లు తీసింది. వన్డేల విషయానికి వస్తే, 146 మ్యాచ్‌లలో 3943 పరుగులు సాధించింది. ఇందులో 6 సెంచరీలు, 19 అర్ధ సెంచరీలు ఉన్నాయి. ఆమె అత్యుత్తమ వ్యక్తిగత స్కోరు 171 నాటౌట్. వన్డేల్లో 31 వికెట్లు పడగొట్టింది.ఇక టీ20 ఫార్మాట్‌లో, 181 మ్యాచ్‌లలో 3639 పరుగులు చేసింది. ఇందులో ఒక సెంచరీ, 14 అర్ధ సెంచరీలు ఉన్నాయి. టీ20లలో 32 వికెట్లు కూడా తీసింది.టాస్ గెలిచిన ఇంగ్లాండ్ మొదట బ్యాటింగ్ ఎంచుకొని 126 పరుగులు చేసింది. దీనికి బదులుగా భారత జట్టు 17 ఓవర్లలో కేవలం నాలుగు వికెట్లు మాత్రమే కోల్పోయి లక్ష్యాన్ని సునాయాసంగా ఛేదించింది. హర్మన్‌ప్రీత్ 26 పరుగులు చేసి భారత్ సిరీస్ గెలవడంతో సాయపడింది.నాల్గవ టీ20%×% లో మొదట బ్యాటింగ్ చేసిన ఇంగ్లాండ్ 20 ఓవర్లలో 7 వికెట్లకు 126 పరుగులు చేసింది. ఓపెనర్ సోఫీ డంక్లీ 19 బంతుల్లో 22 పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలిచింది. బౌలింగ్‌లో భారత్ తరపున రాధా యాదవ్ అద్భుత ప్రదర్శన చేసింది. తన 4 ఓవర్ల స్పెల్‌లో కేవలం 15 పరుగులు ఇచ్చి 2 వికెట్లు తీసింది. శ్రేయంక పాటిల్ కూడా రెండు కీలక వికెట్లను పడగొట్టింది.127 పరుగుల లక్ష్యాన్ని ఛేదించిన భారత్, స్మృతి మంధాన(32), షెఫాలీ వర్మ(31)లతో మంచి ఆరంభాన్ని పొందింది. కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ 25 బంతుల్లో 26 పరుగులు చేసింది. జెమీమా రోడ్రిగ్స్ 24 పరుగులతో నాటౌట్‌గా నిలిచి, ఆరు వికెట్లు మిగిలి ఉండగానే, మూడు ఓవర్లు మిగిలి ఉండగానే విజయాన్ని ఖాయం చేసింది. ఈ విజయంతో భారత్ ఇప్పుడు సిరీస్‌లో 3–1 ఆధిక్యంలో ఉంది. జూలై 12న బర్మింగ్‌హామ్‌లోని ఎడ్జ్‌బాస్టన్‌లో జరిగే చివరి టీ20%×% ఒక లాంఛనప్రాయంగా మారింది. దీని తర్వాత, రెండు జట్లు మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌పై దృష్టి సారిస్తాయి.

# ఇంగ్లాండ్‌ను తొలి సెషన్‌లోనే దెబ్బకొట్టాడు

## లార్డ్స్ టెస్టులో టీమ్ఇండియా హవా
## ఇంగ్లాండ్ నడ్డి విరిచిన నితీశ్ కుమార్ రెడ్డి

లార్డ్స్ టెస్టులో టీమ్ఇండియా యువ ఆల్‌రౌండర్ నితీశ్ కుమార్ రెడ్డి జట్టుకు తొలి సెషన్‌లోనే బ్రేక్ ఇచ్చాడు. టాస్ నెగ్గి బ్యాటింగ్ ఎంచుకున్న ఇంగ్లాండ్‌ను తొలి సెషన్‌లోనే దెబ్బకొట్టాడు. ఓపెనర్లు జాక్



క్రాలీ (18 పరుగులు), బెన్ డకెట్ (23 పరుగులు) ను పెవిలియన్ చేర్చి టీమ్ఇండియా డగౌట్‌లో జోష్ నింపాడు. దీంతో 50 పరుగులలోపే ఇంగ్లాండ్ రెండు వికెట్లు కోల్పోయింది.డ్రింక్స్ బ్రేక్ వరకు 14వ ఓవర్‌లలో ఇంగ్లాండ్ స్కోర్ 39–0. ఇక డ్రింక్స్ బ్రేక్ అనంతరం కెప్టెన్ గిల్, నితీశ్‌కు బంతినిచ్చాడు. అయితే రెండో బంతికే డకెట్ ఫోర్ బాదాడు. ఆ తర్వాత బంతికే డకెట్‌ను అద్భుత బంతితో నితీశ్ బోల్తా కొట్టించాడు. నితీశ్ వేసిన షార్ట్ బాల్‌ను ఆడేందుకు డకెట్ ప్రయత్నించాడు. అది బ్యాట్‌కు ఎడ్జ్ అయ్యి కీపర్ రిషబ్ పంత్ చేతిలో పడింది. దీంతో ఇంగ్లాండ్ 43 పరుగుల వద్ద తొలి వికెట్ కోల్పోయింది. ఇలా జట్టుకు నితీశ్ తొలి బ్రేక్ ఇచ్చాడు.ఇక డకెట్ ఔట్ అవ్వడంతో ఒలీ పోప్ క్రీజులో వచ్చాడు. ఎదుర్కొన్న రెండో బంతిని సింగిల్‌గా మాలిచాడు. ఆఖరి బంతికి జాక్ క్రాలీ క్రీజులో ఉన్నాడు. ఈసారి కూడా సింపుల్‌గా స్లో డెలివరీ వేశాడు నితీశ్. ఈ బంతి కూడా క్రాలీ బ్యాట్‌ను తాకి వికెట్ల వెనుక కీపర్ చేతుల్లో పడింది. అంతే క్రాలీ 43 బంతులాడిన క్రాలీ 18 పరుగుల వ్యక్తిగత స్కోర్‌తో పెవిలియన్ చేరాల్సి వచ్చింది. దీంతో ఇంగ్లాండ్ డగౌట్ నిశబ్దంగా మారిపోయింది. అలా నాలుగు బంతుల వ్యవధిలో ఇంగ్లాండ్ ఓపెనర్లు ఇద్దరినీ కోల్పోయింది. ప్రస్తుతం 22 ఓవర్లకు ఇంగ్లాండ్ 73–2 స్కోర్‌తో ఉంది. క్రీజులో జో రూట్ (19), ఒలీ పోప్ (7) ఉన్నారు. కాగా నితీష్ పెర్ఫార్మెన్స్‌కు ఫిదా అయిన కెప్టెన్ గిల్ మామా అంటూ మరింత ఉత్సాహపరిచాడు. స్టంప్స్ మైక్‌లో రికార్డు అయిన ఆడియో ఇప్పుడు వైరల్ అవుతోంది. టీమిండియా మరోసారి టాస్ గెలవడంలో విఫలమైంది, ఇంగ్లాండ్‌తో జరుగుతున్న టెస్ట్ సిరీస్‌లో ఇది వరుసగా మూడో టాస్ ఓటమి. లార్డ్స్‌లో జరిగిన మూడవ టెస్ట్‌లో, ఇంగ్లాండ్ కెప్టెన్ బెన్ స్టోక్స్ ముందుగా బ్యాటింగ్ ఎంచుకున్నాడు. తొలి బౌలింగ్ స్పెల్‌ను జస్ప్రిత్ బుమ్రా, ఆకాశ్ దీప్ ప్రారంభించారు. పది ఓవర్ల తర్వాత కూడా వికెట్ రాకపోవడంతో బౌలింగ్ స్పెల్ మార్చారు. నితీష్ రెడ్డిని బౌలింగ్‌కు దించాడు కెప్టెన్ గిల్. కెప్టెన్ తనపై ఉంచి నమ్మకాన్ని నితీష్ ప్రూవ్ చేసుకున్నాడు. మూడో బంతికే డకెట్‌ను అవుట్ చేశాడు. రెండో బంతికి ఫోర్ కట్టిన ఇంగ్లీష్ ఓపెనర్‌ను తర్వాత బంతికే బోల్తా కొట్టించాడు. లెగ్ సైడ్ వేసిన షార్ట్ బంతి రావడంతో దాన్ని కూడా బౌండరిగా మార్చాలని చూశాడు. కానీ అతని ఎత్తు పారలేదు. బంతి డకెట్ గ్లౌవ్‌కు తగిలి పంత్ చేతికి చిక్కింది. అంతే 23 పరుగులు చేసిన డకెట్ పెవిలియన్ బాటపట్టాల్సి వచ్చింది. అదే ఓవర్‌లో ఆఖరి బంతికి నితీష్ రెడ్డి మరో మ్యాజిక్ చేశాడు. ఈసారి మరో ఓపెనర్ క్రాలేని అవుట్ చేశాడు. 4 బంతుల వ్యవధిలోనే ఇద్దరు ఓపెనర్లను అవుట్ చేశాడు. బంతిని లూప్ చేయడంతో క్రాలే టెంప్ట్ అయ్యాడు. దీంతో బంతి గ్లోవ్‌ను తాకుతూ స్టంప్స్ వెనుక ఉన్న పంత్ చేతిలో పడింది. దీంతో క్రాలే 18 పరుగులు చేసి అవుట్ అయ్యాడు. తొలి ఓవర్‌లోని వికెట్లు తీయడంతో టీమిండియా కెప్టెన్ సహా సహచర ఆటగాళ్లంతా నితీష్ రెడ్డిని మరింతగా ప్రోత్సహించారు. తెలుగులో మాట్లాడుతూ శభాష్ అంటూ కితాబు ఇచ్చారు. ఓ అద్భుతమైన బంతిని చూసి బాగుందిరా మామా అంటూ పొగడటం స్టంప్‌మైక్‌లో రికార్డు అయింది. ఈ వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో బాగుందిరా మామా అనే హ్యాష్ ట్యాగ్‌తో ట్రెండ్ అవుతోంది. అంతే కాదు వాట్ రా రెడ్డి అనే మాట కూడా బాగా ట్రెండ్ అవుతుంది. సాధారణంగా వివిధ రాష్ట్రాలకు చెందిన ప్లేయర్లు ఒకే టీంలో ఉండటంతో వారి వారి భాషల్లో ఉండే ట్రెండీ వర్డ్స్ తరచూ మాట్లాడుతుంటారు క్రికెటర్లు. దీనికి తోడు ఐపీఎల్ రాక కూడా వారిని మరింత లోకలైజ్ చేసింది.

ఆయా ఫ్రాంఛైజీల కోసం ప్రమోషన్స్ కూడా ఆయా భాషల్లో చేస్తున్నారు. అందుకే ఇలాంటి ట్రెండీ వర్డ్స్‌ను క్రికెటర్లు ఈ మధ్య కాలంలో తరచూ వాడుతున్నారు. ఇప్పుడు నేషనల్ టీమ్‌కు ఆడినప్పుడు కూడా సదరు ఆటగాడిని ప్రోత్సహించేందుకు వారి భాషలోనే చెబుతున్నారు. ఇక్కడ గిల్ చేసింది కూడా అదే. మొన్నటి ఐపీఎల్ వరకు దేశ విదేశ క్రికెటర్లంతా కూడా తగ్గేదేలే అన్న డైలాగ్‌ను, ఆ బాడీ లాంగ్వేజ్‌ను బాగా వాడేశారు. ఐపీఎల్‌లో భారీ స్కోర్ చేసినా మంచి వికెట్లు తీసినా ఈ సిగ్నేచర్ స్టైల్‌లో క్రికెట్ అభిమానులను ఉత్సాహపరిచేవాళ్లు. పుష్ప పాన్ ఇండియా మూవీగా విడుదలైన తర్వాతా ఈ డైలాగ్ బాగా ఫేమస్ అయిపోయింది. విదేశీ క్రికెటర్లు సైతం ఈ డైలాగ్‌తో రీల్స్ చేశారు. గ్రౌండ్‌లో కూడా తగ్గేదేలే అని గడ్డం సవరించి అభిమానుల్లో జోష్ నింపారు.

## భారత షాట్‌పుట్ క్రీడాకారిణి జాస్మిన్ కౌర్‌పై సస్పెన్షన్

భారత ప్రముఖ షాట్‌పుట్ క్రీడాకారిణి జాస్మిన్ కౌర్ డోపింగ్ పరీక్షలో విఫలం కావడంతో జాతీయ డోపింగ్ నిరోధక సంస్థ ఆమెను తాత్కాలికంగా సస్పెండ్ చేసింది. నాడ్ విడుదల చేసిన సస్పెండ్ చేయబడిన క్రీడాకారుల జాబితాలో జాస్మిన్ కౌర్ పేరు కూడా ఉంది. 22 ఏళ్ల జాస్మిన్ కౌర్.. ఈ ఏడాది డెహ్రాడూన్‌లో జరిగిన క్రీడల్లో 15.97 మీటర్ల వ్యక్తిగత అత్యుత్తమ త్రోతో బంగారు పతకం సాధించింది. పంజాబ్‌కు చెందిన ఈ క్రీడాకారిణి గత ఏడాది జరిగిన విశ్వవిద్యాలయాల మధ్య పోటీలలో 14.75 మీటర్లు



త్రో చేసి రెండో స్థానంలో నిలిచింది. ఆమెకు దగ్గు మందులలో సాధారణంగా కనిపించే టెర్బుటాలినే అనే ఉత్ప్రేరకం డోపింగ్ పరీక్షలో కనుగొనబడింది. ఇదిలా ఉండగా.. 20 ఏళ్ల లోపు ప్రపంచ ఛాంపియన్ షిప్‌లో రజత పతకం సాధించిన రెజ్లర్ నితికపై 4 సంవత్సరాల నిషేధం విధించబడింది. ఈ నిషేధం గత ఏడాది మే 28 నుంచి అమల్లోకి వచ్చింది. పారిస్ ఒలింపిక్స్‌కు అర్హత సాధించడంతో పాటు ఆసియా ఛాంపియన్ షిప్‌లో రజత పతకం సాధించిన జూనియర్ ప్రపంచ ఛాంపియన్ రెజ్లర్ రితిక హుడాకు కొన్ని రోజుల క్రితం విధించిన నిషేధాన్ని అనుసరించి, ఇప్పుడు మరో ఇద్దరికి నిషేధం విధించబడింది.రితిక హుడాకు జులై 7న తాత్కాలిక నిషేధం విధించబడింది. ఢిల్లీలో జరిగిన ఎంపిక పోటీల సందర్భంగా నాడా సేకరించిన మూత్ర నమూనాలో డోపింగ్‌కు పాల్పడినట్లు కనుగొనబడటంతో ఈ చర్య తీసుకున్నారు. ఈ వరుస సంఘటనలు భారత క్రీడా ప్రపంచంలో పెద్ద సంచలనం సృష్టించాయి. డోపింగ్ వాడకం పట్ల క్రీడాకారులు అప్రమత్తంగా ఉండాలని అధికారులు తేల్చి చెప్పారు.

# జగన్మోహన్ రావు ఎన్నికే పెద్ద మోసం

## వెలుగులోకి సంచనల విషయాలు

ఉచిత టిక్కెట్ల కోసం ఐపీఎల్ టీం సన్ రైజర్స్ పై బెదిరింపులకు దిగిన హెచ్ సీఏ అధ్యక్షుడు జగన్మోహన్ రావును సీఐడీ అరెస్టు చేసింది. ఇప్పుడు అసలు ఆయన హెచ్‌సీఏ అధ్యక్షుడిగా ఆయన ఎన్నికే చెల్లదన్న ఆరోపణలు వస్తున్నాయి. హెచ్సీఏ అధ్యక్ష ఎన్నికల్లో జగన్మోహన్రావు నకిలీ పత్రాలు సమర్పించినగా సీఐడీ అధికారులకు ఫిర్యాదు అందింది. శ్రీ చక్ర క్రికెట్ క్లబ్ పేరుతో నకిలీ పత్రాలు సృష్టించిన జగన్మోహన్రావు ఎన్నికల్లో పోటీ చేశారు. గౌలీపురా క్రికెట్ క్లబ్ ప్రెసిడెంట్ సి కృష్ణ యాదవ్ సంతకం ఫోర్జరీ చేశారు. కృష్ణ యాదవ్ సంతకాన్ని ఫోర్జరీ చేసిన శ్రీ చక్ర క్రికెట్ క్లబ్ ప్రెసిడెంట్ కవిత... ఫోర్జరీ పత్రాలను జగన్మోహన్ రావుకు అందించారు. నకిలీ పత్రాలుతోనే %ఎజూూ% అధ్యక్షుడిగా ఎన్నికైన జగన్మోహన్ రావు ఎన్నికయినట్లుగా ఆరోపణలు ఉన్నాయి. ఇప్పటికే %ఎజూూ% నిధులు దుర్వినియోగం చేశారని జగన్ మోహన్ రావు పై అభియోగాలు ఉన్నాయి. నిధులు దుర్వినియోగంపై సిఐడి కి ఫిర్యాదు చేసిన టి సి ఏ అధ్యక్షుడు గురువారెడ్డి దర్యాప్తు చేయాలని కోరారు. ధరమ్ గురవా రెడ్డి ఫిర్యాదు ఆధారంగా, సీఐడీ 2025 జూన్ 9న భారతీయ శిక్షాస్మృతి



(%ఖూజ%) సెక్షన్‌లు 465 (ఫోర్జరీ), 468 (మోసం కోసం ఫోర్జరీ), 471 (నకిలీ పత్రాలను ఒరిజినల్‌గా ఉపయోగించడం), 403 (ఆస్తి దుర్వినియోగం), 409 (పబ్లిక్ సర్వెంట్ చేత నేరపూరిత విశ్వాస విచ్ఛిన్నం), 420 (మోసం), 34 (సాధారణ ఉద్దేశంతో చేసిన చర్యలు) కింద కేసు నమోదు చేసింది. జగన్మోహన్ రావు, హెచ్‌సీఏ కోశాధికారి సి.జె. శ్రీనివాసరావు, సీఈఓ సునీల్ కంటేలతో కలిసి సుమారు 2.32 కోట్ల రూపాయలను నిధులను అక్రమంగా ఉపయోగించినట్లు సీఐడీ దర్యాప్తులో తేలింది. జులై 9, 2025న జగన్మోహన్ రావు, శ్రీనివాసరావు, సునీల్ కంటే, రాజేంద్ర యాదవ్, కవితను సీఐడీ అదుపులోకి తీసుకుంది. జగన్మోహన్రావుకు కోశాధికారి శ్రీనివాసరావు సీఈవో సునీల్ సహకరించినట్లు ఆధారాలు లభించాయి. జగన్మోహన్రావు ,శ్రీనివాసరావు, సునీత్, రాజేంద్ర యాదవ్, కవిత అరెస్ట్ చేశారు. ఐపీఎల్ 2025 సీజన్‌లో, సన్‌రైజర్స్ హైదరాబాద్ (%ూ=ఎ%) ఫ్రాంచైజీ హెచ్‌సీఏ అధికారులపై బెదిరింపులు, బ్లాక్‌మెయిలింగ్, అదనపు ఉచిత టికెట్ల డిమాండ్ ఆరోపణలు చేసింది. రాజీవ్ గాంధీ అంతర్జాతీయ స్టేడియంలో మార్చి 27న లక్నో సూపర్ జెయింట్స్‌తో జరిగిన మ్యాచ్‌కు ముందు, జగన్మోహన్ రావు కార్పొరేట్ బాక్స్ (%ఫ్%3)ను తాళం వేసి, 20 అదనపు ఉచిత టికెట్లను డిమాండ్ చేసినట్లు %ూ=ఎ% ఆరోపించింది. %ూ=ఎ% ఈ బెదిరింపులపై బీసీసీఐ , ఐపీఎల్ గవర్నింగ్ కౌన్సిల్‌కు ఫిర్యాదు చేసింది, హెచ్‌సీఏ బ్లాక్‌మెయిలింగ్ విధానాలను అరికట్టాలని కోరింది. తెలంగాణ విజిలెన్స్ కమిషన్ నివేదిక కూడా %ూ=ఎ% ఆరోపణలను ధృవీకరించింది, దీని ఆధారంగా సీఐడీ చర్యలు తీసుకుంది.

రావు బీఆర్ఎస్ పెద్దలకు అత్యంత సన్నిహితులు. 2010లో అక్షర ఎడ్యుకేషనల్ సొసైటీని స్థాపించాడు. హ్యాండ్‌బాల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియాలో అధ్యక్షుడిగా, జనరల్ సెక్రటరీగా, తెలంగాణ హ్యాండ్‌బాల్ అసోసియేషన్ అధ్యక్షుడిగా పనిచేశారు. హెచ్‌సీఏ చాలా కాలంగా వివాదాల్లో మునిగి తేలుతోంది. అజహరుద్దీన్ అధ్యక్షుడిగా ఉన్నప్పుడు కూడా నిధుల దుర్వినియోగం ఆరోపణలు వచ్చాయి.

## సారాతో సందడి చేసిన శుభమన్

భారత మాజీ క్రికెటర్ యువరాజ్ సింగ్ తన యువీక్యాన్ ఫౌండేషన్ కోసం జులై 8, 2025న లండన్‌లో ఒక ఛారిటీ డిన్నర్‌ను ఏర్పాటు చేశాడు. ఈ విందులో క్రికెట్ ప్రపంచంలోని అనేక మంది ప్రముఖులు పాల్గొన్నారు. క్యాన్సర్ పట్ల అవగాహన కల్పించడానికి, చికిత్స కోసం నిధులు సేకరించడానికి ఈ డిన్నర్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ విందుకు భారత టెస్ట్ జట్టు కెప్టెన్ శుభ్‌మన్ గిల్ తన టీమ్ మొత్తంతో కలిసి వచ్చాడు. ఈ నేపథ్యంలో శుభమన్ గిల్ ఒక ఫోటో సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతోంది. ఈ ఫోటోలో సచిన్ టెండూల్కర్ కుమార్తె సారా టెండూల్కర్ గిల్‌తో కలిసి కనిపించడం మళ్ళీ చర్చకు దారితీసింది.క్యాన్సర్ మహమ్మారిని జయించిన తర్వాత యువరాజ్ సింగ్ 2011లో యువీక్యాన్ ఫౌండేషన్‌ను స్థాపించాడు. ఈ ఫౌండేషన్ క్యాన్సర్ గురించి అవగాహన కల్పించడానికి, ముందుగానే గుర్తించడాన్ని ప్రోత్సహించడానికి, రోగులకు ఆర్థిక సహాయం అందించేందుకు పనిచేస్తుంది. దానిలో భాగంగానే లండన్‌లో జరిగిన ఈ ఛారిటీ డిన్నర్ లక్ష్యం ఫౌండేషన్ కోసం నిధులను సేకరించడం. ఇప్పుడు ఈ కార్యక్రమంలో శుభ్‌మన్ గిల్, సారా టెండూల్కర్ కనిపించిన ఫోటో సోషల్ మీడియాలో వైరల్ అయింది.వైరల్ అవుతున్న ఫోటోలో శుభ్‌మన్ నవ్వుతూ కనిపించాడు. సచిన్ టెండూల్కర్ కుమార్తె సారా టెండూల్కర్ అతని ముందు కూర్చుని ఉంది. అయితే, ఈ ఫోటో గిల్ తన జట్టుతో విందుకు వచ్చినప్పుడు, సారా అప్పటికే అక్కడ ఉన్నప్పుడు తీసినది అని చెబుతున్నారు. సారా టెండూల్కర్ ఈ ప్రోగ్రాం ఫోటోను తన సోషల్ మీడియా అకౌంట్లో షేర్ చేసింది. అందులో ఆమె తన ఫ్రెండ్స్‌తో కనిపించింది.శుభ్‌మన్ గిల్ పేరు మాస్టర్ బ్లాస్టర్ సచిన్ టెండూల్కర్ కుమార్తె సారా టెండూల్కర్‌తో చాలాసార్లు వినిపించింది. ఒకానొక సమయంలో వీరిద్దరి మధ్య ప్రేమ సంబంధం ఉన్నట్లు వదంతులు ప్రచారంలోకి వచ్చాయి. దీనికి బలం చేకూర్చేలా ఇద్దరూ గతంలో సోషల్ మీడియాలో ఒకరినొకరు ఫాలో అయ్యేవారు. అలాగే, పరస్పరం పోస్ట్‌లకు లైక్ చేయడం, కామెంట్ చేయడం కూడా జరిగేది. కానీ ఆ తర్వాత ఒకరినొకరు అన్‌ఫాలో చేసుకోవడం ద్వారా వదంతులకు తెర దించారు. అయితే, శుభ్‌మన్, సారా ఈ వదంతుల గురించి ఇప్పటివరకు బహిరంగంగా నోరు విప్పలేదు.



## కుల్దీప్ యాదవ్‌కు మళ్లీ నిరాశే

టీమిండియా స్టార్ స్పిన్నర్ కుల్దీప్ యాదవ్‌కు మళ్లీ నిరాశే ఎదురైంది. ఐదు టెస్టుల అండర్సన్–సచిన్ ట్రోఫీలో భాగంగా లార్డ్స్ వేదికగా జరుగుతున్న మూడో టెస్ట్‌లోనూ కుల్దీప్ యాదవ్‌కు చోటు దక్కలేదు. ఈ మ్యాచ్‌లో టీమిండియా ఒకే ఒక్క మార్పుతో బరిలోకి దిగింది. జస్‌ప్రీత్ బుమ్రా కోసం తొలి రెండు టెస్ట్‌ల్లో విఫలమైన ప్రసిధ్ కృష్ణపై టీమిండియా మేనేజ్‌మెంట్ వేటు వేసింది. వాస్తవానికి ఈ మ్యాచ్‌కు కుల్దీప్ యాదవ్ తీసుకుంటారని ప్రచారం జరిగింది.అతని వేరియేషన్, వికెట్ టేకింగ్ సామర్థ్యం జట్టుకు ఉపయోగపడుతుందని అంతా భావించారు. అంతేకాకుండా తొలి రెండు టెస్ట్‌ల్లో స్పిన్నర్లు దారుణంగా విఫలమయ్యారు. దాంతోనే కుల్దీప్ యాదవ్‌ను తుది జట్టులోకి తీసుకోవాలని మాజీ క్రికెటర్లు సూచించారు. కానీ టీమిండియా మేనేజ్‌మెంట్ మాత్రం కుల్దీప్ యాదవ్‌ను పట్టించుకోలేదు. బ్యాటింగ్ డెప్త్ కోసమే వాషింగ్టన్ సుందర్‌ను జట్టులో కొనసాగించింది. అయితే కుల్దీప్ యాదవ్‌ను తుది జట్టులోకి తీసుకోకపోవడాన్ని నెటిజన్లు, మాజీ క్రికెటర్లు తప్పుబడుతున్నారు.టాస్ సందర్భంగా శుభ్‌మన్ గిల్ కూడా కుల్దీప్ యాదవ్ గురించి ఏం చెప్పలేదు. ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన ఇంగ్లండ్ బ్యాటింగ్ ఎంచుకుంది. వరుసగా మూడు మ్యాచ్‌ల్లో శుభ్‌మన్ గిల్ టాస్ ఓడిపోయాడు.

# టికెట్ కొట్టు – ఐఫోన్ పట్టు' కాన్సెప్ట్ సక్సెస్

## లాటరీలో ఐఫోన్ గెలుచుకున్న ప్రవీణ్ మాట నిలబెట్టుకున్న వర్జిన్ బాయ్స్ నిర్మాత 'వర్జిన్ బాయ్స్' జులై 11న గ్రాండ్ రిలీజ్

'టికెట్ కొట్టు – ఐఫోన్ పట్టు,' మనీ రైన్ కాన్సెప్ట్‌తో ప్రేక్షకుల్లోకి చొచ్చుకుని పోయింది. అభిమానులు, ప్రేక్షకుల నుంచి స్పందన అద్భుతంగా ఉంది. దీంతో సినిమాకు మరింత హైప్ పెరిగింది. ఎక్కడ చూసిన వర్జిన్ బాయ్స్ గురించి చర్చ నడుస్తోంది. ఇది మా టీమ్ అందరిలో నూతన ఉత్సాహాన్ని పెంచింది'' అని నిర్మాత రాజా దారపునేని అన్నారు. దయానంద్ రచనా దర్శకత్వంలో రాజ్ గురు బ్యానర్ పై రాజా దారపునేని నిర్మించిన చిత్రం వర్జిన్ బాయ్స్. బిగ్‌బాస్ ఫేం మిత్ర శర్మ, గీతానంద్ జంటగా నటిస్తుండగా శ్రీహాన్, కౌశల్, రోనీత్, జెనీఫర్, అన్షుల, సుజిత్ కుమార్, బబ్లూ, అభిలాష్ కీలక పాత్రలు పోషించారు. ఈ నెల 11న గ్రాండ్‌గా సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నారు. ఈ సందర్భంగా నిర్మాత మాట్లాడుతూ "మేం పెట్టిన స్కీమ్ టికెట్ కొట్టు – ఐఫోన్ పట్టు,' మనీ రైన్ కాన్సెప్ట్స్ జనాల్లోకి బాగా వెళ్లింది. సోషల్ మీడియాలో విపరీతమైన క్రేజ్ వచ్చింది. సినిమాను జనాల్లోకి తీసుకెళ్లాలని, థియేటర్లకు ప్రేక్షకులను ఎక్కువ శాతం వచ్చేలా చేయాలని మేమీ కాన్సెప్ట్ తీసుకొచ్చాం. అలాగే



దర్శకుడు కూడా మంచి కథను సెలెక్ట్ చేసుకున్నారు. కథ ఏదైతే చెప్పారో అదే నేటి యువతకు కనెక్ట్ అయ్యేలా తెరకెక్కించారు. ఏషియన్ సునీల్ నారంగ్ గారు టీజర్, ట్రైలర్ చూసిన వెంటనే భారీ స్థాయిలో విడుదల చేయడానికి సిద్ధమయ్యారు. సినిమాను మేము ఎంతగా నమ్మామో ఆయన కూడా అలాగే నమ్మారు. ఆ నమ్మకం ఎక్కడా వమ్ము కాదు. ఆయనకు కృతజ్ఞతలు. అలాగే సినిమా కోసం ఆర్టిస్టులు ప్రతి ఒక్కరూ ఎంతగానో కృషి చేశారు. ప్రమోషన్స్ కూడా వినూత్నంగా చేస్తున్నారు. మిత్ర శర్మ ప్రమోషన్ కోసం కూడా బాగా కష్టపడుతున్నారు. గతంలో ఆమె ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా కూడా పలువురికి ఆమె సాయం అందించారు. ప్రతి క్షణం అందుబాటులో ఉండి బెటర్ అవుట్‌పుట్ కోసం కృషి చేసిన టీమ్ అందరికీ కృతజ్ఞతలు. నిర్మాణ పరంగా ఎక్కడా కాంప్రమైజ్ కాలేదు. యూత్‌తో పాటు కుటుంబ ప్రేక్షకుల్ని కూడా సినిమా చక్కగా ఆకట్టుకుంటుంది.

### తొలి ఫోన్ గెలుచుకున్న ప్రవీణ్

గురువారం మాదాపూర్ ప్రాంతంలో ఓ షాప్ ఓపెనింగ్ లో పాల్గొన్న మిత్ర శర్మ, వర్జిన్ బాయ్స్ టీం అడ్వాన్స్ టికెట్ తీసుకున్న వారిని వివరాలతో లాటరీ తీయగా చందా నగర్ కు చెందిన ప్రవీణ్ ఐఫోన్ గెలుచుకున్నారు. ఇది మొదటి ఫోన్ మాత్రమే. ఇంకా దాదాపు పది లాటరీస్ ఉన్నాయని టీం తెలిపారు.

### థియేటర్లకు ఎక్కువ శాతం రావాలనే కాంక్షతో..

అలాగే టికెట్ కొట్టు – ఐఫోన్ పట్టు,' మనీ రైన్ కాన్సెప్ట్స్ గురించి కొందరు సోషల్ మీడియాలో కామెంట్స్ చేస్తున్నారు. కొందరు అయితే పాజిటివ్ స్పందిస్తూ ఆ కాన్సెప్ట్ గురించి అడుగుతున్నారు. జనాలను థియేటర్లకు రప్పించాలనే ఈ ప్రయత్నం. ఇప్పటికే ఆన్‌లైన్ బుకింగ్‌కు మంచి బజ్ వచ్చింది. సోషల్ మీడియా ద్వారా మమ్మల్ని కాంటాక్ట్ అవుతున్నారు. అలాగే మాకు ఎన్నో ఫోన్ కాల్స్ వస్తున్నాయి. అలాగే కొంతమంది థియేటర్లలో మనీ రైన్ పడితే తొక్కిసలాట జరుగుతుంది కదా, ప్రేక్షకులకు ఇబ్బంది అయితే ఎలా అని ప్రశ్నిస్తున్నారు. మనీ రైన్ కాన్సెప్ట్ విషయంలో ఎక్కడా ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు చేస్తున్నాం. మనుషుల విలువ, డబ్బులు విలువ తెలిసినవాళ్లం. అన్ని చాలా జాగ్రత్తగా ప్రొపర్ వేలో ప్లాన్ చేశాం. మనీ రైన్ ఎక్కడా ఏ ఇబ్బంది కలగకుండా చూసుకుంటాం.

అందరికీ మనీ ఎలా ఇస్తాం అనేది థియేటర్‌లో చూస్తారు. నెగటివ్ కామెంట్ చేసేవారికి ఇది విన్నపం. ఇప్పటికే విడుదలైన టీజర్, ట్రైలర్ చక్కని స్పందన లభించింది. సినిమా అంతకు మించి ఆకట్టుకుంటుంది. ఓటీటీ నుంచి కూడా మంచి ఆఫర్లు వస్తున్నాయి'' అని అన్నారు.

# తరుణ్ సుధీర్ నిర్మాణంలో రూపొందుతున్న 'ఏలుమలై' టైటిల్ టీజర్‌ను రిలీజ్ చేసిన కరుణాడ చక్రవర్తి శివరాజ్ కుమార్

రాన్న, ప్రియాంక ఆచార్, జగపతి బాబు ప్రధాన పాత్రల్లో తరుణ్ కిషోర్ సుధీర్ నిర్మాణంలో పునీత్ రంగస్వామి తెరకెక్కించిన చిత్రం 'ఏలుమలై'. నరసింహా నాయక్ (రాజు గౌడ) సమర్పణలో తరుణ్ సుధీర్ క్రియేటివ్స్, డీఈ ఆర్ట్ స్టూడియోస్ బ్యానర్లపై యథార్థ సంఘటనల ఆధారంగా ఈ చిత్రాన్ని నిర్మించారు. ఈ మూవీ టైటిల్ టీజర్‌ను గురువారం నాడు రిలీజ్ చేశారు. ఈ మేరకు బెంగళూరులోని ఓరియన్ మాల్‌లో గ్రాండ్ ఈవెంట్‌ను నిర్వహించారు. ఈ టీజర్‌ను కరుణాడ చక్రవర్తి శివరాజ్ కుమార్ ఆవిష్కరించారు. డేరింగ్ అండ్ డాషింగ్ పూరి జగన్నాథ్ ఈ టీజర్ ను సోషల్ మీడియా ద్వారా విడుదల చేశారు. ప్రముఖ దర్శకుడు, నటుడు జోగి ప్రేమ్ కూడా ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

'చూడన్నా.. నిన్ను చూస్తుంటే వేరే ఊరి నుంచి వచ్చినట్టు అనిపిస్తోంది.. అసలు నిన్ను అతను ఎక్కడ కలిశాడన్నా' అంటూ వాయిస్ ఓవర్‌తో స్టార్ట్ చేసిన టైటిల్ టీజర్‌ను చూస్తుంటే లవ్, ఫ్యామిలీ, యాక్షన్, థ్రిల్లర్ జానర్లను కలిపి అద్భుతంగా తీసినట్టు అనిపిస్తుంది. 'నిజమైన ప్రేమ అంటే ఏంటో తెలుసుకుంది హరీష్ వల్లే' అంటూ హీరోయిన్ చెప్పిన డైలాగ్.. చివర్లో 'చిన్ని' అంటూ హీరో పిలిచిన పిలుపు.. 'హరీష్ ఎక్కడున్నాడు సర్' అంటూ ఎండ్ చేసిన టైటిల్ టీజర్ అందరినీ ఆకట్టుకునేలా ఉంది.

'ఏలుమలై' సినిమాలో రక్షిత సోదరుడు రాన్న ప్రధాన పాత్రలో నటించారు. మహానటి ఫేమ్ ప్రియాంక ఆచార్ రాన్న సరసన నటించారు. ఈ టైటిల్



టీజర్ అందర్నీ ఆకట్టుకుంటోంది. విజువల్స్, ఆర్ఆర్ ఈ సినిమాకు ప్రధాన బలం కానున్నాయి. ఇక రాన్న స్క్రీన్ ప్రజెన్స్, యాక్షన్ సీక్వెన్స్ అన్నీ కూడా ఆడియెన్స్‌ను ఫిదా చేసేలా ఉన్నాయి. ప్రియాంక సహజ నటనపై అందరూ ప్రశంసలు కురిపిస్తున్నారు. టైటిల్ టీజర్ లాంచ్ సందర్భంగా శివన్న మాట్లాడుతూ .. 'టీజర్ అద్భుతంగా ఉంది. మంచి వ్యక్తులకు మంచి జరుగుతుందని టైటిల్ టీజర్ రుజువు చేస్తుంది. రాన్నా చాలా గొప్పగా నటించాడనిపిస్తోంది. ప్రియాంక అస్సలు కొత్త అమ్మాయిలా అనిపించలేదు. కొత్తవారు, న్యూ టాలెంట్ వచ్చి కొత్త చిత్రాల్ని తీయాలి. ఇలాంటి కొత్త వారిని ఆడియెన్స్ ఆదరించి, విజయాన్ని చేకూర్చాలి' అని అన్నారు.

జోగి ప్రేమ్ మాట్లాడుతూ .. ''జోగి' షూటింగ్ సమయంలో శివన్నతో కలిసి పని చేశాను. ఆయన చాలా మంచి వారు. ఆయన చేతుల మీద టీజర్ రిలీజ్ అవ్వడం ఆనందంగా ఉంది. టీంకి గొప్ప విజయం దక్కాలని కోరుకుంటున్నాను' అని అన్నారు.

నిర్మాత తరుణ్ సుధీర్ మాట్లాడుతూ .. 'శివన్న మా టీజర్‌ను విడుదల చేయడం ఆనందంగా ఉంది. ఏలుమలై పట్టణం, మాలే మహదీశ్వర ఆలయం గురించి శివన్న, జోగి గొప్ప చిత్రాల్ని తీశారు. ఈ రోజు టైటిల్ టీజర్‌ను రిలీజ్ చేయడం మాకు గర్వంగా ఉంది. ఆడియో హక్కులను ఆనంద్ ఆడియో మంచి ధరకు సొంతం చేసుకుంది. నిజానికి టైటిల్ ప్రకటించకముందే సినిమా అమ్ముడైంది' అని అన్నారు.

దర్శకుడు పునీత్ రంగస్వామి మాట్లాడుతూ .. 'ఇది ప్రేమకథ మాత్రమే కాదు.. ఇందులో ఓ గొప్ప సంఘర్షణ ఉంటుంది. యథార్థ ఘటనల ఆధారంగా తీసిన ఈ చిత్రం అందరినీ మెప్పిస్తుంది. మా టీజర్‌ను రిలీజ్ చేసిన శివన్నకు థాంక్స్' అని అన్నారు. 'చౌక', 'కాటేర' చిత్రాలకు దర్శకత్వం వహించిన తరుణ్ కిషోర్ సుధీర్ నిర్మించిన ఈ చిత్రానికి అట్లాంట నాగేంద్ర సహ నిర్మాతగా వ్యవహరించారు.

కర్ణాటక–తమిళనాడు సరిహద్దులోని చామరాజనగర్, సేలం మరియు ఈరోడ్ వంటి వివిధ ప్రదేశాలలో ఈ మూవీని చిత్రీకరించారు. ఈ చిత్రం తమిళం, తెలుగు, కన్నడ భాషలలో ఏకకాలంలో విడుదల కానుంది.

# నేచురల్ స్టార్ నాని, శ్రీకాంత్ ఓదెల, సుధాకర్ చెరుకూరి, SLV సినిమాస్ 'ది పారడైజ్'- ఆర్‌ఎఫ్సీలో భారీ యాక్షన్ సీక్వెన్స్ షూటింగ్

నేచురల్ స్టార్ నాని ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్ 'ది పారడైజ్'. శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో SLV సినిమాస్ బ్యానర్ పై సుధాకర్ చెరుకూరి ఈ మోస్ట్ ఎవైటెడ్ మూవీని భారీగా నిర్మిస్తున్నారు. దసరా బ్లాక్ బస్టర్ తర్వాత నాని, దర్శకుడు శ్రీకాంత్ ఓదెల ఈ చిత్రం కోసం మరోసారి చేతులు కలిపారు.

ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ ఆర్‌ఎఫ్సీలో జరుగుతోంది. స్పెషల్ గా వేసిన మ్యాసీవ్ సెట్ లో ఫైట్ మాస్టర్ రియల్ సతీష్ సూపర్విజన్‌లో భారీ యాక్షన్ ఎపిసోడ్‌ను చిత్రీకరిస్తున్నారు. ఈ హై–ఇన్‌టెన్సిటీ యాక్షన్ సీక్వెన్స్ కోసం రియల్ సతీష్ మాస్టర్‌తో పాటు ఫారిన్ స్టంట్ మాస్టర్స్ కూడా వర్క్ చేస్తున్నారు. ఈ యాక్షన్ సీక్వెన్స్ సినిమాలో హైలెట్ గా ఉండనుంది. 'ది పారడైజ్' గ్లోబల్ లెవెల్‌కు వెళ్లబోతోంది. ఈ సినిమా తెలుగు, హిందీ, తమిళం, కన్నడ, మలయాళం, బెంగాలీ, ఇంగ్లీష్, స్పానిష్ 8 భాషలలో విడుదల కానుంది. టైటిల్ పోస్టర్, గ్లింప్స్‌తో సినిమాపై అంచనాలు పెరిగాయి. ముఖ్యంగా గ్లింప్స్‌లో ఉన్న పవర్‌ఫుల్ డైలాగ్, విజువల్స్, రాక్‌స్టార్ అనిరుధ్ రవిచంద్రన్ బ్యాగ్రౌండ్ స్కోర్, నాని స్ట్రాంగ్ ఎంట్రీ... ఇవన్నీ సినిమా పై హ్యూజ్ బజ్ క్రియేట్ చేశాయి. మార్చి 26, 2026న 'ది పారడైజ్' ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది.



# హీరో కిరణ్ అబ్బవరం " K-ర్యాంప్" మూవీ కేరళ షెడ్యూల్ కంప్లీట్ , ఈ దీపావళికి గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతున్న సినిమా

యంగ్ టాలెంటెడ్ హీరో కిరణ్ అబ్బవరం నటిస్తున్న కొత్త సినిమా " K-ర్యాంప్". కిరణ్ అబ్బవరం హీరోగా నటిస్తున్న 11వ చిత్రమిది. ఈ



సినిమాను ప్రముఖ నిర్మాణ సంస్థ హాస్య మూవీస్, రుద్రాంశ్ సెల్యులాయిడ్ బ్యానర్‌ల మీద సక్సెస్ ఫుల్ ప్రొడ్యూసర్ రాజేష్ దండ, శివ బొమ్మకు సంయుక్తంగా నిర్మిస్తున్నారు. యుక్తి తరేజా హీరోయిన్‌గా నటిస్తోంది. " K-ర్యాంప్" సినిమాకు జైన్స్ నాని దర్శకత్వం వహిస్తున్నారు.

జెట్ స్పీడ్ తో షూటింగ్ జరుపుకుంటున్న " K-ర్యాంప్" సినిమా తాజాగా కేరళ షెడ్యూల్ కంప్లీట్ చేసుకుంది. ఇక్కడి బ్యూటిఫుల్ లొకేషన్స్ లో చిత్రీకరించిన సీన్స్ మూవీలో ఐ ఫీస్ట్ గా ఉండబోతున్నాయి. ఇటీవల ఈ సినిమా నుంచి రిలీజ్ చేసిన హీరో కిరణ్ అబ్బవరం ఫస్ట్ లుక్ పోస్టర్ కు హ్యూజ్ రెస్పాన్స్ వచ్చింది. ప్రస్తుతం చిత్రీకరణ తుది దశకు చేరుకున్న "K-ర్యాంప్" మూవీ దీపావళికి గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది.

# ధనుష్, విఘ్నేష్ రాజా, డాక్టర్ ఇషారి కె. గణేష్, వెల్స్ ఫిల్మ్ ఇంటర్నేషనల్ #D54 ఈ రోజు పూజా కార్యక్రమాలతో రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం

నేషనల్ అవార్డ్ విన్నింగ్ యాక్టర్ ధనుష్ తన లేటెస్ట్ బ్లాక్‌బస్టర్ 'కుబేర' తర్వాత తెలుగు సినిమాలో బలమైన మార్కెట్‌ను సుస్థిరం చేసుకున్నాడు. ఇదే జోరులో ధనుష్ 54వ చిత్రం



ఈరోజు అధికారికంగా అనౌన్స్ చేశారు. విమర్శకుల ప్రశంసలు పొందిన థ్రిల్లర్ పోర్ తోజిల్ ఫేం విఘ్నేష్ రాజా #D54 చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. వెల్స్ ఫిల్మ్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో థింక్ స్టూడియోస్ సహకారంతో డాక్టర్ ఇషారి కె. గణేష్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.

ఈ చిత్రం పూజా కార్యక్రమాలతో ఈరోజు ప్రారంభమైంది. రెగ్యులర్ షూటింగ్ కూడా ఈరోజు ప్రారంభమైంది. అనౌన్స్ మెంట్ పోస్టర్‌లో ధనుష్ పవర్ ఫుల్ లుక్‌లో, అగ్ని దగ్గర నిలబడటం సినిమా సీరియస్ టోన్ ని సూచిస్తుంది. విలక్షణమైన కథాంశంతో కూడిన ఇంటెన్స్ యాక్షన్ డ్రామాగా రూపొందనున్న ఈ చిత్రం అందరినీ ఆకట్టుకునేలా వుంటుంది.

ప్రేమలు చిత్రంలో అందరినీ ఆకట్టుకున్న మమిత బైజు, ధనుష్ సరసన కథానాయికగా నటిస్తోంది. కెఎస్ రవికుమార్, జయరామ్, కరుణాస్, సూరజ్ వెంజరమూడు, పృథ్వీ పాండియరాజన్ వంటి ప్రముఖ నటులు కీలక పాత్రలు పోషిస్తున్నారు.ఈ చిత్రానికి డీవోపీ తేని ఈశ్వర్, సంగీత దర్శకుడు జివి ప్రకాష్ కుమార్, ఎడిటింగ్ శ్రీజిత్ సారంగ్, ప్రొడక్షన్ డిజైన్ మాయాపాండి.ఈ స్క్రిప్ట్‌ను దర్శకుడు విఘ్నేష్ రాజా, ఆల్ఫ్రెడ్ ప్రకాష్ కలిసి రాశారు. ఈ సినిమాను మల్టిపుల్ లోకేషన్స్ లో భారీ స్థాయిలో నిర్మిస్తున్నార. క్యాలిటీ కంటెంట్‌ను అందించాలనే వెల్స్ నిబద్ధతతో D54 ప్రేక్షకులకు ఒక కంప్లీట్ థియేటర్ ఎక్స్ పీరియన్స్ అందించబోతోంది.

# హోంబాలే ఫిల్మ్స్ ప్రజెంట్స్, క్లీమ్ ప్రొడక్షన్స్ మహావతార్ నరసింహ ట్రైలర్ రిలీజ్

హోంబాలే ఫిల్మ్స్ సమర్పణలో క్లీమ్ ప్రొడక్షన్స్ మహావతార్ నరసింహ



విజువల్ వండర్, శక్తివంతమైన కథనంతో ఒక ప్రత్యేకమైన సినిమాటిక్ ఎక్స్ పీరియన్స్ ఇవ్వబోతోంది. ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న మహావతార్ నరసింహ ట్రైలర్ రిలీజ్ అయ్యింది. ట్రైలర్ అత్యద్భుతంగా వుంది.

హిరణ్యకశిపుడు బ్రహ్మ దేవుడి వరం కోసం ఘోర తపస్సు చేసే సీక్వెన్స్ తో మొదలైన ట్రైలర్ ఆద్యంతం కట్టిపడేసింది. విష్ణువుపై భక్తితో ప్రహ్లాదుడు, తన నాస్తిక తండ్రి హిరణ్యకశిపుడి నుండి వ్యతిరేకతను ఎదుర్కొంటాడు. ప్రహ్లాదుడిని రక్షించడానికి దిగివచ్చిన విష్ణువు అవతారమైన మహావతార్ నరసింహుడి రాకతో ట్రైలర్ గూస్ బంప్స్ తెప్పించింది.

ఎపిక్ విజువల్స్, అద్భుతమైన నేపథ్య సంగీతంతో ఈ ట్రైలర్ విజువల్ వండర్ లా వుంది. సినిమా నెక్స్ట్ లెవల్ కి చేరుకుంది. భారతీయ చరిత్ర నుండి ఈ ఐకానిక్ కథను ఇంత అద్భుతంగా చూపడం ఇంతకు చూడలేదు.

నిర్మాత శిల్పా ధావన్ మాట్లాడుతూ.. శ్రీ నరసింహ, శ్రీ వరాహుల ఇతిహాస కథను ఆవిష్కరించడానికి సిద్ధంగా ఉన్నాము! ప్రతి ఫ్రేమ్, ప్రతి క్షణం, ప్రతి హార్ట్ బీట్ ఈ గొప్ప కథకు ప్రాణం పోసింది. నర్సింహ గర్జన వస్తోంది" అన్నారు

దర్శకుడు అశ్విన్ కుమార్ మాట్లాడుతూ.. మహావతార్ సినిమాటిక్ యూనివర్స్ మొట్టమొదటి యానిమేటెడ్ ఫీచర్ ట్రైలర్‌ను ఆయన కృపతో ఆవిష్కరించారు. డివైన్ జర్నీ ప్రారంభమైయింది. క్లీమ్ ప్రొడక్షన్స్ విజన్, ప్రేక్షకుల కోసం న్యూ ఏజ్ మీడియా, స్క్రీన్‌తో భారత్ సంస్కృతి, వారసత్వాన్ని కాపాడుకోవాలనే కల సజీవంగా ఉంది'అన్నారు

హోంబలే ఫిల్మ్స్, క్లీమ్ ప్రొడక్షన్స్ ఈ ప్రతిష్టాత్మక యానిమేటెడ్ ఫ్రాంచైజీ కోసం లైనప్‌ను అధికారికంగా అనౌన్స్ చేశారు. ఇది ఒక దశాబ్ద కాలం పాటు కొనసాగుతుంది. విష్ణువు దశ అవతారాలను తెరపైకి ఆవిష్కరిస్తుంది. మహావతార్ నరసింహ (2025), మహావతార్ పరశురామ్ (2027), మహావతార్ రఘునందన్ (2029), మహావతార్ ధావకధేష్ (2031), మహావతార్ గోకులానంద (2033), మహావతార్ కల్కి పార్ట్ 1 (2035), మహావతార్ కల్కి పార్ట్ 2 (2037) రాబోతున్నాయి.

మహావతార్ నర్సింహకు అశ్విన్ కుమార్ దర్శకత్వం వహించారు. క్లీమ్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై హోంబలే ఫిల్మ్స్ సమర్పించిన శిల్పా ధావన్, కుశాల్ దేశాయ్ చైతన్య దేశాయ్ నిర్మించారు, ఈ డైనమిక్ భాగస్వామ్యం సినిమాటిక్ అద్భుతాన్ని అందించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఈ చిత్రం 3Dలో ఐదు భారతీయ భాషలలో 2025 జూలై 25న విడుదలవుతోంది.

# ఆగస్టు 1న థియేటర్స్‌లో విడుదల కానున్న రియలిస్టిక్ లవ్‌స్టోరీ 'ఉసురే'

యదార్థ సంఘటనలతో, సమాజంలో జరిగిన వాస్తవ కథను తెరపై ఆసక్తికరంగా చూపిస్తే ఆ చిత్రాలు తప్పకుండా ప్రేక్షకాదరణ పొందుతాయి. ఇప్పుడు ఈ కోవలోనే యదార్థ సంఘటనలతో రూపొందిన ఓ వైవిధ్యమైన గ్రామీణ ప్రేమకథగా 'ఉసురే' ఆగస్టు 1న థియేటర్స్‌లో ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. టీజయ్ అరుణాసలం, జననీ కునశీలన్ హీరో, హీరోయిన్స్‌గా రూపొందుతోన్న ఈ చిత్రానికి నవీన్ డి.గోపాల్ దర్శకుడు. శ్రీకృష్ణ ప్రొడక్షన్స్ సమర్పణలో బకియా లక్ష్మీ టాకీస్ పతాకంపై మౌళి ఎం రాధాకృష్ణ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. నిర్మాణానంతర పనులు తుదిదశకు చేరుకున్న ఈ చిత్రాన్ని ఆగస్టు 1న విడుదల చేస్తున్నారు మేకర్స్. సీనియర్ హీరోయిన్ రాశి ఈ చిత్రంలో ముఖ్యపాత్రలో నటిస్తున్నారు. దర్శకుడు చిత్ర విశేషాలను తెలియజేస్తూ " ఇదొక వైవిధ్యమైన ప్రేమకథ. ఎంతో రియలిస్టిక్ అప్రోచ్‌తో ఈ ప్రేమకథ అందరి హృదయాలకు హత్తుకుంటుంది. సమాజంలో జరిగిన యథార్థ సంఘటనల ఆధారంగా ఈ సినిమాను తెరకెక్కించాం. రొమాన్స్, కామెడి, డ్రామా గా రూపొందుతున్న ఈ చిత్రంలో ప్రతి అంశం ఎంతో ఆస్తకికరంగా, ఉత్కంఠగా ఉంటుంది.కొత్తదనం కోరుకునే తెలుగు ప్రేక్షకులకు ఈ చిత్రం తప్పకుండా నచ్చుతుంది'



Editor, Printed, Published and Owned by Sudheer Kumar, Printed at Ratna Graphics , # 2-3-703/7, Thirumala Nagar Colony, Opposite : Police Line , Amberpet, Hyderabad-500013, Published At H.NO. 6-3-553/G2, ClassicCourt Anexa, opp: NKM Grand, Erramanzil Colony, Somajiguda, Hyderabad-500038, T.S. E-Mail: info.southinditimes@gmail.com. ,Contact :9000657700. RNI NO. APTEL/2012/46756